
ఆంధ్ర సచిత్ర
వార పత్రిక
29-3-6
40పైసల
ఉగాది ప్రత్యేక సంచిక




ఆహ్లాదకరమైన పరిమళము మరియు తాజావంతమైన అద్భుత అనుభవాన్ని పొందుతారు

ఆ చల్లదనం రోజంతా వుంటుంది. ఎక్కువ సేపు నిలిచే పరిమళము త్రోవపొడుగునా ఉత్సాహాన్ని చేకూరుస్తుంది పట్టువలె మృదువైన శాటిన్ వలె నున్నగ కుటిక్యురా టాల్కం పౌడరు చల్లుకొనిన ప్రతిసారి పూర్తిగా మీదే.

కొద్ది ఔషధములు కలుపబడిన కుటిక్యురా మీ చర్మానికి అవసరమైన మృదు సంరక్షణను కలిగిస్తుంది. చెమట పొక్కులు, వాసనవలచే చెమట మరియు చర్మపు చికాకుల వల్ల కలిగే హానినుండి రక్షణను కలిగిస్తుంది క్రమబద్ధంగా వాడేటట్లయితే కుటిక్యురా మీ ముఖవర్చస్సుకు సౌందర్యాన్ని చేకూరుస్తుంది

పసిపాపకు కూడా సుఖాన్ని చేకూరుస్తుంది...
పసిపాప మృదువైన చర్మము మీద సున్నితంగా పనిచేసి పాప చర్మాన్ని మెత్తగాను, ఉపశమనకరముగాను ఉంచుతుంది

నేడే ఒక కుటిక్యురా డబ్బాను కొనండి.




కుటుంబానికంతటికూ బహుళ ప్రయోజనకరమైన టాల్కం పౌడరు


తప్పక చూడండి!
విజయ & సురేష్ కంబైన్స్
పాపకోసం
విజయ కంబైన్స్ రిలీజ్
VIJAYA

మా రంగుల చిత్రము

మా అనుభవపూర్వకమైన నిజమైన ఈవి తమాషాను ప్రవేశపెట్టియున్నాము నిజమైనవానిని కనిపెట్టవలెనన్న మా రంగుల చిత్రమును చూడండి ఈ చిత్రము ఇండియాలో అన్ని స్థలములలోను ప్రవేశపెట్టినవ్వాము. హైదరాబాద్ — అజంతాలో ?-3-68 నుండి 21-3-68 వరకు తిలక్‌లో 22-3-68 నుండి 4-4-68 వరకు ప్రవేశపెట బడినది మేము ప్రవేశపెట్టిన ... చూడండి. ఆ స్నేహితుని చిత్రము ... క్రింద ప్రచురించియున్నాము.



వాడుటకు పూర్వము 20 దినముల అనంతరము 40 దినముల అనంతరము 70 దినముల అనంతరము

K. భీమరాజు
మద్రాసు.

నా స్నేహితుల ఆలోచనపూర్వకముగా మీ "జీవన్‌టోను"ను 7డబ్బాలు (70 దినములకు) వాడినపిమ్మట నా బరువు 110 పౌనులనుండి 165 పౌనులవరకు హెచ్చినది దానికి మిగుల కృతజ్ఞుణ్ణి. మీరు చెప్పినట్లు వాడుటకు ముందును వాడిన తరువాతను తీసిన చిత్రములను పంపియున్నాను.

జీవన్‌టోనులో మాంసపుక్రొవ్వు చేరియుండుటవలననే మంచి పుష్టియు, బరువును, యిచ్చుచున్నదని చెప్పబడుచున్నది. అది చాల పొరపాటు. దీనిలో మాంసపుక్రొవ్వు చేరి వుండదు. మంచి విలువగల మూలికలు మాత్రము చేర్చబడినది. "జీవన్‌టోన్" వాడుటవలన తటాలున ఎక్కువ పుష్టియు, బరువును ఏర్పడుచున్నది. కాని అది ఆరోగ్యకరమైనదికాదని కొంతమంది చెప్పుచున్నారు.

జీవన్‌టోన్ వలన లాభములు

ఎంత మంచి ఆహారము భుజించినప్పటికిని శరీరము పుష్టిగా లేకున్నను, పెరుగుదల లేనప్పటికిని, అజీర్ణము, అలసట, శక్తిలేకుండుట, యౌవనము మారి ముసలివారుగా కనబడుట, శరీరము చెడుట, స్పృహ తప్పుట, మొదలగు వానికి "జీవన్ టోనును" వాడి మంచి ఫలమును పొందవచ్చును. జీవన్‌టోనును కొన్ని దినములు వాడుచు వచ్చిన అతి త్వరలో లావు, బరువు మంచి పుష్టియు కలుగుట నిశ్చయము. (కొంతమంది చెప్పినట్లుగా ఇది అన్నిరకముల వ్యాధులకు ఉపయోగపడదు.) అవసరమైన బరువును, లావును లభించినపిమ్మట వెంటనే వాడుటను నిలుపవలెను. ఎక్కువ లావును, బరువును వున్నవారు దీనిని వాడకుండుట మంచిది. అనేక మందులు ఉపయోగించియు ప్రయోజనము లేనివారు ఒకసారి జీవన్‌టోనును ఉపయోగించండి. ... ... 454 గ్రాముల వెల రూ. 10/-

పురుషులు మాత్రము వాడవలసిన మాత్రలు:— దీనిని వాడిన 10 రోజులకే ఫలమును యిచ్చును. ఎక్కువ శక్తిగల మాత్ర 60 ఏండ్లు వయస్సుగలవారికి కూడ ఈ మాత్రల మూలముగా లాభము కలుగుచున్నది.... కోర్సు వెల రూ 15/- ఈ మాత్రలను జీవన్‌టోనును ఒకేసారి వాడిన మంచి ఫలమును యిచ్చును

"స్కిన్‌లిమ్స్" "స్కిన్‌లిమ్స్" ఉపయోగించి, మొటిమలు, తెగిన గాయము, అమ్మవారి మచ్చలు, తేమలు, చెమటకాయలు... మొదలగువానిని పోగొట్టి అందమైన ముఖమును పొందండి. 1 సీసా వెల రూ. 12/-

జ్యోతి హాస్పిటల్. రిజిస్టర్డు నెం. 218726—పోస్టు బాక్సు నెం 1413 - ఫోన్ 440206 32. వెంకటనారాయణరోడ్డు, టి. నగరు, మద్రాసు-17.

మీ అభిమాన నటుడు తన అభిమాన



సినీ నటుడు ధర్మేంద్ర తన మర్ఫీ మోడెల్ 816 తో యింట్లో విశ్రాంతి తీసుకుంటాడు.
తన రంగంలో అత్యుత్తమంగా పనిచేసే మోడెల్ 816 కేవలం అత్యధిక
శ్రవణానందం కోసం డిజైన్ చెయ్యబడింది.

ఈ మోడెల్‌ను మీకు అతి సమీపంలోని మర్ఫీ డీలరు వద్ద యీ రోజే చూడండి....
ఎన్నుకోవడానికి మీకు ఎన్నో మర్ఫీ ట్రాన్సిస్టర్లున్నాయి కూడా!



మోడెల్ బి 0816   మోడెల్ బి 0579   మోడెల్ బి 0509



మర్ఫీ ట్రాన్సిస్టర్

Murphy sets the standard

పాఠకులందరికీ మా ఉగాది శుభా కాంక్షలు —సం

తెలుగు ఒత్తులు

ఆర్యా,

ఆంధ్రసచిత్ర వారపత్రిక 26–1–68 సంచిలో ఉత్తరాలలో 'ఒక సూచన' అనే శీర్షిక క్రింద శ్రీ 'రా' గారు చేసిన సూచనలు చదివాను. ప్రస్తుతం తెలుగు ముద్రణలో మోనో టైపు పద్ధతి, లైనో టైపు పద్ధతి వచ్చాయి కనుక వారి సూచనలు నాకు చాల మంచివనిపించాయి. కాని జనంలో ఇవి అలవాటు కావడానికి కొంతకాలం పడుతుంది. కారణ మేమంటే, జనం కొన్నిటికి అలవాటు పడుతారు, అవి తప్పయినా, ఒప్పయినా. కొంత కాలానికి

టెరిలిన్ వస్త్రములు



టెరిలిన్ పాంటు మరియు షర్టు వస్త్రములు (1.25 & 2.25 మీ.) రెండున్ను క్లియరెన్సు ధర రు. 28.50 లకే అమ్మబడును. V·P·P ఛార్జీలు రు.2.50అదనం

ARVIND AGENCIES (APW-40). P. O. Box 1408, Delhi-6


SPECIAL TREATMENT
Licenced under M. & T. P. Act — Rule (83)

నిర్విన్నాభవము:- దాంపత్యం ఆపి నుంచి బలం పుష్టి కల్గించి, శీఘ్ర స్ఖలనం పోవుటకు పాలతో సేవించే TONIC PILLS. 1 సీసా రూ. 22/- పైకం పంపాలి.

డా. రత్నం సన్స్, (Estd 1904) అజంపుర రైల్వే వంతెన వద్ద, New Malakpet, హైదరాబాద్— 36- ఆం. ప్ర.

వాయిదాలచెల్లింపుపై ట్రాన్సిస్టర్

రు. 320/- విలువగల ప్రపంచ ప్రఖ్యాతిగల 'ఎస్కార్ట్' 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్



ట్రాన్సిస్టర్ నెలకు రు 10/- వంతున వాయిదాలపై చెల్లించి పొందండి.ఇండియాలోని ప్రతి పట్టణపుపల్లెలకు పంపెదము. వ్రాయండి.

JAPAN AGENCIES, (AP-10) Post Box 1194, Delhi-6.

ఉత్తరాలు

ఎవరైనా వచ్చి, అవి తప్పు అని చెప్పినా, వారు వినరు, మొదట ఉపేక్షిస్తారు, తర్వాత ప్రతిఘటిస్తారు పిదప ఒప్పుకొంటారు. ఇదీ జనతా పద్ధతి. ఉదాహరణకు 'సవ్యం' అనే పదం ప్రయోగం తీసుకుందాం. సవ్యం అంటే సంస్కృతంలో ఎడమ. అపసవ్య మంటే కుడి. 'వామం శరీరే సవ్యం స్యాత్ అపసవ్యం తు దక్షిణం' అని అమరకారుడున్నాడు. సవ్యసాచి అంటే, ఎడమ చేత్తోనూ బాణాలు వదిలేవాడు కదా! మరి నేడు వ్యవహారంలో సవ్యమంటే మంచికీ, అపసవ్యమంటేవక్తానికి అసంబద్ధానికివాడుతున్నాం.

అలాగే మన ఒత్తుల పద్ధతి కూడా. మన దేశంలోని లిపులలో ఎన్నో కారణాల వల్ల నిలుపు కత్తు, గుండ్రకత్తు, చౌక కత్తు, తలకట్లు, ఒత్తులు మొదలయినవి ఏర్పడ్డాయి; లేఖన సాధనాలు బట్టి, లేఖన వేగాన్ని బట్టి. ఒత్తు అంటే నొక్కడం, ఊది పలకడం. దీనికి సంస్కృతంలో ద్విత్వం అని సంకేతం. ఈ ఒత్తులు తెలుపడానికి అపూర్వం అక్షరం కింద మరొక అక్షరం పెట్టడమో, లేక అక్షరం పక్కన మరొక అక్షరం పెట్టడమో వుండేది, నేటికీ వుంది. దేవనాగరి లిపిలోనూ తమిళంలోను నేటికీ పక్కన పక్కన పెడుతున్నారు. పూర్వం అశోక శాసనాలలో ద్విత్వాక్షర పదం వచ్చినప్పుడు అక్షరం కింద అక్షరం చెక్కారు. వ్యం అన్నప్పుడు వ కింద య అంటిపెట్టుకొని చెక్కారు. ఈ అక్షరాలలో రెండవది, కిందది ప్రధానం. దానికే గుణింతాలు ఇవ్వాలి. కాని, పైన కనిపించే అక్షరానికే ఇవ్వడం ప్రారంభించారు. ఈ పద్ధతి శాస్త్రీయం కాదని కొంతకాలానికి గ్రహించారు కాబోలు ప్రధానాక్షరమైన పక్క అక్షరానికీ, కింద అక్షరానికీ గుణింతాలు చెక్కసాగారు. నిజానికి ఇదే శాస్త్రీయమైన పద్ధతి. కాని, శిల్పులు అంతా ఈ పద్ధతి పాటించక, అస్తవ్యస్తంగా చెక్కేవారు. నన్నయ కాలం వరకు కూడా ఈ గుణింతాల విషయంలో ఒక వ్యవస్థ అంటూ ఏర్పడలేదు. అప్పటికి తలకట్టు పద్ధతి స్థిరపడింది. ఒత్తుగా పెట్టిన కిందివరుస అక్షరాలకు గుణింతాలు

(7వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 29–3–'68

కీలకనామ సం॥ చైత్రమాసం॥ శుద్ధ పాడ్యమి

సంపుటము : 60 సంచిక : 29

స్థాపితము : 1908

ముఖ్య సంపాదకుడు : శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము 7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రరచన : శ్రీ కె శేషగిరిరావు.

కథలు :

నాయమేది-అన్యాయమేది	— 24
గంగి	— 34
నిరీక్షణ	— 48

సీరియల్ నవలలు:

మూడుముళ్లూ	— 16
చీకటి కడుపున కాంతి	— 40

శీర్షికలు, వ్యాసాలు, సినిమా:

ఉత్తరాలు — 4, ఊమెన్‌కార్టూన్ — 5, న్యూఢిల్లీలేఖ — 6, దండలోని దారం — 7, ఆవేశాలూ–అపరాధలూ — 8, ఎలా ఉమాషా (కార్టూన్) — 10, ఒకవారం విపరీతం—12, మళ్లీ వచ్చిది వసంతం - 13, స్టాలిన్ కొడుకు హత్య కథ — 14, లక్‌కుమార్ —21, ఏడుపు బాబా! -- డాక్టర్ కబుర్లు —23, బాలసాహితి — 31, 1967 సంవత్సరం బాంట్ ఫోతాలు - 32, మహీధరోక్తులు — 45, కీలక సంవత్సరం ఫలితాలు — 46, రంగుల రాట్నం — 47 ప్రశ్నావళి — 52, అనహజపు (కార్టూన్లు) — 53, వారఫలం — 54, వంటలు — 55, లేఖావాశి - 56, కుమారి కాంచన వ్యాసం—57, చిత్రసమీక్ష — 59, సినిమా — 60, సినిమాడైరీ, మీకు తెలుసా? — 61, ఆటలు — 64,


విషపుకోరలు లాగబడిన సర్పం
బాబోయ్... నీ చూపులు భయపెడుతున్నాయి
చైనాలో శిక్షణ పొందిన పాక్ రక్షణాశిబ్బంది
దీనినెవరైనా 'గొడుగు' అంటారా?
నీబిడ్డకి పాలివ్వవలసిన అవసరం నాకు లేదు
రాష్ట్రాలు
కేంద్రం

సామ్రాజ్యవాదం వాసనలు

స్వరాజ్యం వచ్చినప్పటికీ బ్రిటిషు రోజుల్లో ఉండే అలవాట్లు కొన్ని పోలేదు. బడ్జెటు సంగతి తీసుకుంటే, బ్రిటిషు రోజుల్లోలాగే, ముందు చర్చ. తర్వాత గ్రాంటులకోసం కోరికలు. ఇన్—ఛార్జి—అయిన మంత్రిగారు ఒక ప్రతిపాదన చేస్తారు; ఒక నియమితమయిన మొత్తం ధనం ఇప్పించమని సభని అడుగుతారు. అప్పటికి జన బాహుళ్యం గమనికలో ఉన్న కొన్ని ముఖ్య విషయాల సంగతి సభ్యులకి గుర్తు చెయ్యటం జరుగుతుంది. మళ్లీ మరొక చర్చ, మంత్రిగారు టూకీగా జరిగినదాని సారాంశం చెప్పటం, వోటింగు తర్వాత.

ప్రభుత్వం కర్చుని అదుపులో పెట్టటం పార్లమెంటు బాధ్యతలలో ఒకటి. ఈ బాధ్యత అంతగా నెరవేరుతున్నట్లు లేదు.

బడ్జెటు ప్రతిపాదనలు ఎన్నో రకాలుగా ఉన్నాయి ఒక్కొక్కరు ఒక్కొక్క మాట అన్నారు. మొత్తంమీద అందరికీనచ్చింది. తపాలారేట్ల హెచ్చింపు, చాకెట్లమీద సుంకం విమర్శకి గురి అయ్యాయి. (ఈ మిఠాయిలమీద ఏడాది మొత్తంమీద 240 లక్షల రూపాయలు రావచ్చు.)

పన్ను అంటే?

ఇంకొక వయిపు చూస్తే 290 కోట్ల రూపాయల 'లోటు' (డిఫిసిట్) కనిపిస్తోంది. ఇదీ ఒక రకమయిన పన్ను. పన్ను అంటే ఏమిటి? ప్రజా బాహుళ్యం ఆస్తిని కొంత దేశం నిధికి మార్చే సాధనాన్ని పన్ను అంటారు. నేరుగా వేసే పన్నులు అందరికీ తెలిసినవే. మిఠాయి మీద పన్ను కొనేవారే కడతారు. 'లోటు విధానం' వల్ల ఈ భారం అందరిమీదా పడుతుంది. క్రమంగా ఈ విధానం ద్వారా నాసిక్ ముద్రణాలయానికి మంచి పని కల్పించి రూపాయి విలువని బాగా తగ్గించేశారు. మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో ఉండే విలువలో పావువంతు ఉంది రూపాయి విలువ నేడు.

ధర్మకర్తలు

శాసనసభలు ప్రజల ధనానికి ధర్మకర్తలు. కాని, కొన్ని వర్గాలని సంతోష పెట్టటానికి కొన్ని రకాల ప్రతిపాదనలు కొందరు సభ్యులు పెట్టటంతో దుబారా కర్చు అధికం అవుతూ ఉంది. పొదుపు అనే మాటకి అర్థం మారిపోయింది.

1877 లో బ్రిటిషు ట్రెషరీకి ఎఫ్. ఎ స్టాన్లీని ఆర్థిక కార్యదర్శిగా నియమించారు. అప్పుడు శ్రీ గ్లాడ్‌స్టన్ ఇలా అన్నారు - 'స్టాన్లీ చురుకయినవాడే కాని డర్బీ ప్రభువుల వారసుడు. వత్తుల కాడి నుంచి అవసరమయ్యే పొదుపు చూపించగలడా? ట్రెషరీ కార్యదర్శిలో కావలసినది ఇదే కదా?'

టాటా - బిర్లాల ప్రణాళికలలో డబ్బుని సృష్టించారు. ప్రభుత్వం కర్చు తగ్గించే సూచనలు ఏమయినా ఉన్నాయా, అని చూడాలి. రూపాయి మారకం విలువ తగ్గింపుకి ఇది అత్యవసరం—

పొదుపుకి ప్రయత్నాలు

ఎన్నో ఉద్యోగాలని నింపకుండా పొదుపు చేస్తున్నామంటారు. కాని, కొత్త ఉద్యోగాల వల్ల అయ్యే కర్చు గురించి చెప్పరు —ఉదాహరణకి కొత్త ఉపమంత్రులు వారి పరివారాలూ. ఇక ఇండియామీద దండెత్తే విదేశ ప్రముఖులూ, మాజీ ప్రధాన మంత్రుల స్మృతి చిహ్నాలూ వీటి సంగతి సరేసరి. కార్యదర్శి వర్గంలో అధికారాల సంఖ్య పెరిగే విధానాన్ని పట్టే ఉద్యోగుల సంఖ్య ఎలా పెరుగుతుందో తెలుసుకోవచ్చు.

ప్రభుత్వ రంగం పరిశ్రమలలో 2000 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టారు. దానిమీద రాబడి ఎలా ఉందో అందరికీ తెలుసుకాని బెంగుళూరులో శాసన సభ సమావేశాలు పెడ్తానని ఒక మంత్రిగారు ఇటీవలే అన్నారు.

కర్చులు

కేంద్ర ప్రభుత్వంలో హిందీకోసం కోటి రూపాయలపయిన కర్చు అయ్యేట్లుంది. సూపర్ బజార్ల కర్చు అదనం. ప్రభుత్వ రంగంలో హోటళ్లు పెడుతున్నారు. బ్రిటిషు ప్రభుత్వమే పొదుపు చేస్తోందన్న సంగతి పట్టించుకోవటంలేదు ఎవరూ. భాషా సమస్యతోనే అయిపోతోంది చర్చ కాలం.

బ్రిటన్‌లో ఆర్థిక సుస్థిరత్వం కోసం సామ్రాజ్యాన్ని కరిగించేస్తున్నారు. భారత దేశంలో ఒక మిథ్యా—ఆసియా—నాయకత్వం కోసం దేశం ఆర్థిక పరిస్థితిని నాశనం చేశారు.

బ్రిటన్ సూయజ్ తూర్పు పక్క అవతల కర్చు తగ్గించుకుంటూ ఉంటే, మనదేశం ఇండోనేసియా మాజీ ప్రభుత్వానికి 20 కోట్లు అప్పు ఇచ్చింది.

చిన్న ఉద్యోగాలు తగ్గిస్తే ఎంత మిగులుతుంది, అని అడగవచ్చు. చిన్న చిన్న మొత్తాలే చివరికి పెద్ద వవుతాయి.

మన ఆర్థిక మంత్రివర్గం శాఖవారు ఆదాయం ఎలా ఉన్నా కర్చు మాత్రం నిర్ధారణ చేసుకున్నారు.

శ్రీ మొరార్జీ దేశాయి లోటు విధానం తప్పు అన్నారు కాని చివరికి ఆయనే దానిని అనుసరించారు. ఆర్థిక పరిస్థితి బాగుపడినట్లున్నా జనం జేబులు ఖాళీ అవుతాయి. ●

ఉత్తరాలు

(4 వ పేజి తరువాయి)

ఇవ్వడంవల్ల చదివేటప్పుడు రెండువరుసలు చూచి తడుముకొనే చిక్కు, తప్పులు చదివే ప్రమాదం ఏర్పడివుంటాయి. పైన తలకట్టుతో పూర్ణంగా కనిపించే అక్షరాలలో మార్పులు లేక ఒత్తుగా ఇచ్చిన కిందివరుస (లేక హాఫ్ డెక్ లో కింది) అక్షరానికి గుణింతాలు ఇస్తే, సామాన్యపాఠకుడు పై వరుసనుమాత్రమే చదివి, కింద మరచిపోయే ప్రమాదంవుంది. కనుక అప్రధానమైన; పై అక్షరానికే గుణింతాలు ఇవ్వడం చదవడానికి సౌకర్యమని భావించి వుంటారు. నన్నయకాలానికి ఈపద్ధతి స్థిరపడిపోయింది కాని, పూర్వపు వాసనవల్ల యా వత్తు, వ వత్తు వంటి వాటికిమాత్రం గుణింతాలు ఇవ్వడం తర్వాత శ్రీనాథుని కాలంవరకూ కనిపిస్తుంది. అప్పటి ఒత్తుల పద్ధతే మనకు నేడూ అలవాటులో ఉంది. ఈ ఒత్తులన్నీ రెండువేలఏండ్లనాటి అక్షరాల స్వరూపావశేషాలే (వివరాలకు శ్రీ తిరుమల రామచంద్ర "మన లిపి పుట్టుపూర్వోత్తరాలు" చూడండి.)

కాని, నేడు ముద్రణలో ఈ ఒత్తుల అలవాటు చిక్కులు తెస్తున్నది. దేవనాగరిలోని పద్ధతి నిజంగా శాస్త్రీయ పద్ధతి. దాని ప్రకారం మనమూ నేడు మనద్విత్వాక్షర పద్ధతిని మార్చుకోడం ఉచితం.

మన అలవాటు సరైనదికాదని మనకు స్పష్టమైనప్పుడు, ముద్రణాభివృద్ధికి అడ్డుతగులుతున్నప్పుడు, మార్చుకోడం వివేకుల లక్షణం. కన్నడంలైనో టైపులో కొన్ని కావ్యాలు ఈవిధంగా ముద్రించారు. అవి జనాదరం పొందాయి.

రెండుమూడు ఒత్తులున్న అక్షరాలు సంస్కృతంలో తప్ప మనకు లేవు. కార్త్స్న్యం వంటివి సంస్కృతంలోను సకృత్తు కనుక శ్రీ 'రా' గారి సూచనను ముద్రణలో అనుసరించడం వుచితమని భావిస్తున్నాను.

చివరగా ఒక మనవి: భాష భావప్రకటనకు సాధనం. లిపి భాషాభివ్యక్తికి సాధనం. మనం కేవలం సాధనాలకోసం పోరాడుకోడం మాని, సాధ్యం ఏదో, దాని అభివృద్ధి ఏదో, తత్ప్రియత్నం ఏదో వాటికోసం పాటుపడదాము.

భాషాసేవకుడు (మద్రాసు)

దండలోని దారం

మాలలోని పూలను చూసి
బేలగా ప్రశ్నించకు
మీరు పుట్టిన ఊరేదని ?
మీకు పెద్దలు పెట్టిన పేరేదని ?

మల్లెకానీ మొల్లకానీ
బంతికానీ చేమంతికానీ
చవి ఉంటే గుండెల కద్దుకో.
చెవి ఉంటే వాటి భాషలు విని
చివికిపోయిన నీ భాషను సరిదిద్దుకో.

పూల గురించి రాస్తున్నానని
గగ్గోలు పడకు.
తెగిన హారంలోని ముత్యంలా విడివడకు.
అవిచ్ఛిన్న సత్యంలా అంటుకొనివుండు.
అసందర్భంగా ఉలిక్కిపడకు.

జీవితం కటికచేదు.
అమ్మాత్రం నాకూ తెలియకపోదు.
చేదుపొరల నడుమ నలిగే నిజాన్ని
చేదుకుంటే దాహం ఉండబోదు.


రంగులను చూసి మురిసి పోవద్దు.
అంతరంగాన్ని తలపోసి మూర్ఛపోవద్దు.
బహిరంతరాలను అహరహం కలిపికుట్టే
పరమాత్మ ఉందని మరచి పోవద్దు.

పూలు రేపటికి వాడిపోతాయి
మాల మాపటికి మాసిపోతుంది.
చివరికి మిగిలేది కేవలం దారం.
ఆ దారమే అఖిలజగత్తుకు ఆధారం.

డా॥ సి. నారాయణరెడ్డి

ఆవేశాలూ-అపరాధాలూ

వి.యస్. సుక్తాంకర్



పార్వతీ దేవనందన్‌ల కథ

'ఈ సుప్రీమ్‌కోర్టు తీర్పు మిశ్రా జీవితాన్ని నాశనం చేసిందికదా!' అనుకుని ఉండవచ్చు పండిట్‌జీ. అతను ఆ అనాథ మహిళాశ్రమానికి కార్యదర్శి అనుకుందాము. ఆ ఆశ్రమం గయలో ఉండేది...

దేవనందన్ మిశ్రా పాట్నాలో ఇన్‌కమ్‌టాక్స్‌శాఖలో స్టెనోగ్రాఫర్‌గా పని చేస్తూ ఉండేవాడు. పాట్నా రయిల్ స్టేషనుకి సుమారు ఒక మయిలున్నర దూరంలోఉన్న చక్కండిలో ఉంటూ ఉండేవాడు, అతను వివాహితుడే. వైవాహిక జీవితం కూడా సుఖమయంగానే ఉండేది. 1940 లో అతనిభార్య చనిపోయింది. సున్నితమయిన మనస్సుకల మిశ్రాకి ఇది పెద్ద ఆఘాతం. ఎంతో కుంగిపోయాడు. జీవితం అంటేనే విరక్తిపుట్టింది. కాని, కొందరుమిత్రులు కలుగజేసుకుని బలవంతంమీద అతనికి మళ్ళీ పెళ్ళిచేశారు...

పార్వతి తనకి అన్నివిధాలా తగిన భార్య అనుకున్నాడు మిశ్రా. ఆదర్శ మహిళ, హైందవపత్ని అని మురిసిపోయాడు. అనాథాశ్రమం కార్యదర్శి పండిట్‌జీతో తన ఆనందం గురించి చెప్పుకుని ఉంటాడనుకుందాము.

ఒక ఏడాది గడిచింది.

మిశ్రా పూర్తిగా మారిపోయాడు. అతనికంటిమీద తెరలు తొలిగిపోయాయి. పార్వతికి అతనికీ ఏమాత్రం పడేదికాదు. చిన్నచిన్న పోట్లాటలుగా మొదలయిన విభేదాలు చిలికి చిలికి పెద్ద గాలివానలుగా తయారయ్యేవి. తను ఏమిచెయ్యాలని ఆప్తులని అడిగేవాడు మిశ్రా.

ఎవరికితోచింది వారు చెప్పేవారు......

మరి కొంతకాలం గడిచింది. మిశ్రా బాధ మరింత అధికం అయింది. ఈసారి అతనిబాధలో అనుమానం ఎంతో కూడుకుని ఉంది. పార్వతి శీలంగురించి అనుమానం కలిగింది అతనికి. ఈ సంగతి ఎవరితో చెప్పుకోవాలి? పండిట్‌జీవంటి ఆప్తుడు, శ్రేయోభిలాషి మాత్రం ఏమి చెయ్యగలడు?

చెప్పక తప్పలేదు.

మిశ్రాకి జీవించటమే దుర్భరం అనిపించింది. కష్టంమీద తన కథని బయట పెట్టగలిగాడు.

ఒకరోజు దేవనందన్ మిశ్రా హఠాత్తుగా, అనుకోకుండా ఇంటికి వెళ్ళటం సంభవించింది...

...గదిలో పార్వతితోబాటు ఎవరో అపరిచిత యువకుడు ఉన్నాడు...

పండిట్‌జీ మాత్రం ఏమనగలడు? బాధపడిఉండాలి. తనూ మిశ్రాతో అతని ఇంటికి వస్తానని ఉంటాడు....

పండిట్‌జీ పార్వతికి హితబోధ చేసిఉండవచ్చు. ఆమె చలించి ఉండవచ్చు. ఏమయితేనేమి, పార్వతి భర్తకాళ్ళమీదపడి క్షమాపణ వేడుకుంది. చేసిన తప్పుని క్షమించమంది. తిరిగి తప్పుదారి తొక్కనంది...

మిశ్రా గుండె కరిగిపోయింది. తన భార్య ఒక అభినవ అహల్య అనుకున్నాడు.

* * *

రెండేళ్ళు గడిచాయి. మిశ్రా వైవాహిక జీవితంలో మళ్ళీ అపశ్రుతులు పలికాయి. పార్వతి నడవడి మారలేదని తెలుసుకున్నాడు ఆమె పశ్చాత్తాపం అంతా నటన అని గ్రహించాడు. తన వ్యభిచారం ఏమాత్రం మానుకోలేదని తెలుసుకున్నాడు. ఈసారి ఆమెని తనే మందలించాడు.

అతని మందలింపులు విఫలం అయ్యాయి. వారి అనుబంధం తెగిపోయింది. పార్వతి ఇల్లు వదిలి వెళ్ళిపోవలసివచ్చింది.

1945 లో పార్వతి తిరిగి అనాథాశ్రమంలో చేరింది.

తిరిగి వివాహం చేసుకుంటానంది.

మిశ్రాకన్నా ఉదారుడిని వివాహం చేసుకోవాలన్నది.

మిశ్రా ఆశ్రమం అధికారులు కోరినట్టే 'త్యాగపత్రం' ఒకటి రాసిఇచ్చాడు.

పార్వతికి కొత్త సంబంధం చూశారు అక్కడికి చాలా దూరంలో, పంజాబులో ఉన్న ఒకగ్రామవాసి నందాలాల్‌కి ఇచ్చి పెళ్లిచేశారు...

ఈ వివాహంకూడా రెండేళ్ళలోపుగనే చెడిపోయింది. పార్వతి నందాలాల్‌ని వదిలి వెళ్లిపోయింది. అతను తనని సరిగ్గా చూసుకోకపోగా హింస పెడుతున్నాడని ఆరోపించింది.

1947లో మళ్లీ అనాథాశ్రమంలో చేరింది.

రెండునెలలతర్వాత ఆశ్రమాన్ని వదిలి వెళ్లిపోయింది. ఎక్కడికో ఎవరికీ చెప్ప లేదు...

* * *

ఆరు సంవత్సరాలు గడిచాయి.

అది సెప్టెంబరు నాలుగు, 1953. ఈ యదార్థగాథలోని పాత్రల జీవితంలో అతి ముఖ్యమయిన రోజు.

* * *

పండిట్‌జీ ఆ ఉదయం వార్తాపత్రిక చదువుకున్నాడు. జడ్జి జగన్నాథన్ సుప్రీమ్ కోర్టులో ఇచ్చిన తీర్పులో భాగాలు కొన్ని అతనికంట పడ్డాయి.

'మూడవ తారీకు ఉదయం సుమారు 10 గంటలకి పార్వతి ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసుకి వచ్చిందని సాక్ష్యం తెలుపుతున్నది. వాది మిశ్రా గురించి ఒక ప్యూన్‌ని అడిగిందిట. అతనిని బయటికి పిలిపించిందిట. ప్యూన్ సమక్షంలో మిశ్రా తన భర్త కాబట్టి తనని పోషించే భారం అతనిదే అన్నదిట. ఏర్పాట్లు చేసేదాకా అక్కడే ఉంటానన్నదిట. సాయంకాలం ఏడు గంటలకి మిశ్రా ఒక-రిక్షా తీసుకువచ్చాడుట. పార్వతిని అందులో ఎక్కించుకుని వెళ్లిపోయాడుట

'కింద కోర్టులో మిశ్రా ఆమె ఇంతకి ముందు తనవద్ద డబ్బు అడిగి తీసుకుపోవటానికి వచ్చిందన్నాడు. ఇది రెండవసారి అన్నాడు. ఆ సాయంకాలం ఆమెకి కొంత ధనం ఇచ్చి పంపించివేశానంటాడు. అయితే ఆ రాత్రి వారిద్దరూ కలిసి పాట్నానుంచి గయకి ఒకే రయిలుపెట్టెలో ప్రయాణం చేసినట్లు సాక్ష్యం ఉంది. ఈ కేసులో లభించిన సాక్ష్యాన్నంతా పరిశీలించి చూస్తే ఈ కింది అనుమానాలు కలుగుతాయి—

1. పార్వతిని మిశ్రా హత్య చేసేందుకు బలమయిన కారణాలు ఉన్నాయి. ఆమె నగ్న మృతకళేబరం గయా పరిసరాల వద్దనే ఉన్న కబ్రిస్తాన్‌వద్ద దొరికింది. కళేబరం మీద ఎన్నో గాయాలు ఉన్నాయి. శవం 4–10–1953 న దొరికింది.

2. రాత్రి 11-30 కి వారిద్దరినీ చాకండ్ రయిలు స్టేషనులో కొందరు చూశారు. ఆమె హత్యకి కొన్ని గంటల ముందు సంగతి ఇది.

3. హత్య చెయ్యబడ్డ వనిత శవం పక్కనే దొరికిన కత్తి మిశ్రా ఆఫీసులో వాడిగా కొందరు చూసినదేనని రుజువు అయింది.

'వీటన్నిటినీపట్టి సందేహం లేకుండా ఈ హత్య వాది చేసినదేనని ఊహించవచ్చు. కింది కోర్టులవారు ఇచ్చిన తీర్పుని మార్చవలసిన అవసరం ఈ కోర్టువారికి కనిపించటంలేదు. వాది మిశ్రాకి యావజ్జీవ కారాగృహవాస శిక్ష విధిస్తున్నాము—'

పండిట్‌జీ ఆలోచనాసాగరంలో మునిగిపోయాడు 'ఆధునిక కాలంలో మనం ఎదుర్కొనే సమస్య లన్నిటిలోనూ స్త్రీజన పునరుద్ధరణ సమస్యే జటిలమయినదేమో! నిజంగా స్త్రీ మనస్సుని అర్థం చేసుకొన గలిగినవాడెవడు,' అనుకున్నాడేమో అతను. ●

ఆరోగ్యము

బాగుగా ఉండేలా చూచుకొనుటకు
మీకు ముఖ్యమైన

విటమినులు

మరియు

ఖనిజ లవణములు

ప్రతిరోజు కావాలి...



వాటిని పొందుటకు ఒక

విమ్‌గ్రాన్


బిళ్ల మాత్రమే చాలును

దీనిలో 11 ముఖ్యమైన విటమినులు మరియు 8 ముఖ్యమైన ఖనిజ లవణములు కలవు

ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది. విమ్‌గ్రాన్‌ను నేడే కొనండి!


SQUIBB SARABHAI CHEMICALS

Shilpi SC 53/67 Tel


తపాలా తమాషా
ఏం రాజో! ఉత్తరాలు పూర్తిగా రాయడం తగ్గించేశావ్? నన్ను పూర్తిగా మర్చిపోతున్నావా
నన్నా మాటు!
ఏం చెప్పను రాజూ! పోస్టు ధరలు పెరిగాయిగా!
వెధవ! కవరు కొనలేక గాధ అంతా కార్డు ముక్కలో ఇరికించి రాశాడు!
ఇప్పుడు కధని అర్జంటుగా సగానికి సగం తగ్గించి పోటీకి పంపించాలి గురూ! స్టాంపులు కొంటానికి డబ్బుల్లేవు మరి!!
పోస్టు ద్వారా అందర్కీ ఆహ్వానాలు పంపితే దివాలా తీస్తాం - సింపులుగా పేపర్లో వేయించేస్తా - చాలదూ??
మహాసభలు
మీ కొడుకు ప్రేమ లేఖ కట్టలు తెచ్చేక బట్వాడా - ఇప్పుడిలాగా వుంది అమ్మగారూ - ధరలు పెరిగిన తర్వాత
ఈ కథ కాపీ ఒకటి ఎక్కువగా రాశాంగా - ఇక అరుసుట పో స్టాంపులు పెట్టడం దేనికి?

ఎమెస్కో పాకెట్ బుక్స్ ఏప్రిల్ విడుదలలు

POCKET BOOKS EMESCO



శ్రుతితప్పిన రాగం
పాకల వెంకట రాజమన్నారు
వెల రు 2/-

చిట్లీ చిట్లని గాజులు
విశ్వనాథ సత్యనారాయణ
వెల రు 2/-

దైవమిచ్చిన భార్య
చలం
వెల రు 2/-

రత్న కంబళం
రేవనూరి శమంత
వెల రు 2/-

మీదగ్గరలోవున్న బుక్ షాపులోగాని, దినపత్రికలు అమ్మే న్యూస్ ఏజంటుని గాని అడగండి. లేవంటే తెప్పించి పెట్టమనండి. అదీ కాదంటే మాకు రాయండి. పాఠకులు ఇలా నాలుగూ ఒక్కసారి తెప్పిస్తే పోస్టేజి ఉచితం. పూర్తిగా ముందే మనియార్డరు కట్టాలి - విడివిడిగా కావాలంటే ఒకో ప్రతికి పావలా పోస్టేజి అదనం. ఇదీ పుస్తకం ఖరీదూ ముందుగా మనియార్డరు ద్వారా పంపాలి. రిజిస్టరు పోస్టయితే ప్యాకెట్‌కి 60 పై. అదనం

పుస్తకవిక్రేతలకు ఆకర్షణీయమైన టరమ్స్ - వివరాలకు నేడే రాయండి:

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతి రోడ్డు - సికిందరాబాదు

ఇంతవరకు విడుదలైన ఎమెస్కో పాకెట్ బుక్స్

1. దిండుక్రింద పోకచెక్క - విశ్వనాథ సత్యనారాయణ
2. బ్రతికిన కాలేజి - పాలగుమ్మి పద్మరాజు
3. సాక్షి - ముళ్లపూడి వెంకటరమణ ['సాక్షి' సినిమా స్క్రిప్టునాటకం]
4. గ్రహణం విడిచింది - ద్వివేదుల విశాలాక్షి
5. విచిత్రవనీయం - చలం (కథలు)
6. పిడికెడు ఆకాశం - గొల్లపూడి మారుతీరావు
7. హౌస్ సర్జన్ - కొమ్మూరి వేణుగోపాలరావు
8. వీరీక్షణ - ఉన్నవ విజయలక్ష్మి
9. కాశ్మీరపట్టమహిషి - పి. గణపతిశాస్త్రి
10. ఆత్మబలి - పి. ఆనందారామం
11. సుఖంకోసం - వీరాజీ
12. బంధమూ, అనుబంధమూ - పి. వి. కృష్ణమూర్తి
13. స్వీట్ హోం - ముప్పాళ రంగనాయకమ్మ
14. నూరు శరత్తులు - మంజుశ్రీ
15. కోనేమా, సెలయేరూ - వాసమూర్తి
16. ఇదే దారి - బలివాడ కాంతారావు
17. బుద్ధుని జాతకకథలు - శ్రీ శివశంకరస్వామి
18. అహం-అనర్థం-ముద్దం శెట్టి
19. స్వయంవరణం - మహీధర రామమోహనరావు
20. అదృష్టచక్రం - హరికిషన్
21. వక్రగతులు, ఇతరకథలు - మధురాంతకం రాజారాం
22. గిరీశం ది గ్రేట్ సెకండ్ స్టెప్ - వడ్లమన్నాటి కుటుంబరావు
23. సామాన్యుడి కామన - హితశ్రీ
24. ప్రాణాంతక ప్రణయం - వి. యస్. అవధాని

తండ్రిని గొడ్డలితో నరికిన పుత్ర రత్నం!

కట్వారీ సాడ్ అనే గ్రామంలో తనతండ్రితో వచ్చిన గృహసంబంధమైన తగాదాలో ఆవేశంవచ్చి గొడ్డలితో తండ్రిని నరికేశాడట పుత్రరత్నం. తండ్రిని నరికి పారిపోతుంటే చుట్టుపక్కల వాళ్ళు పట్టుకున్నారట.

*   *   *

ఢిల్లీ వెల్లింగ్టన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుభద్రకుమారి అనే ఆమె తన భర్త, మామగారూ తనమీద కిరసనాయిలుపోసి నిప్పు అంటించారని చెప్పిందట. గత నెలలో శరీరమంతా కాలి యీమె ఆసుపత్రిలో చేర్చబడింది. ఇప్పుడే మాట్లాడే స్వస్థత వచ్చింది.

మహాషిక యోగం

దేశంలో ఎక్కువ ఎలకలు కల ప్రదేశం రాజస్థాన్. అక్కడ కోట్లకొలదీ ఎలకలు వున్నాయట,



అన్యాయమంటున్నావా. పూటకరించినవి వున్నాయట. అంతేగాక బికనీర్‌కి 8 మైళ్ళ దూరంలో దేష్‌నాక్ అనేచోట ఎలక ఆలయం వుందట. ఈ ఆలయంలోకి భక్తులు వచ్చి రోజుకి సుమారు 50 కిలోల ఆహారధాన్యాలు వేస్తారట, ఈ రోజుల్లో కూడా.

*   *   *

పాటియాల రాజేంద్ర ఆసుపత్రిలో బల్‌వీర్‌సింగ్ అనే డాక్టరును ఎవరో కత్తితో పొడిచి, చంపి, పారిపోయారట. ఈ సందర్భంలో పోలీసులు పాటియాలా మెడికల్ కాలేజి విద్యార్థులను (ఓ ముగ్గురిని) అరెస్టు చేశారట.

*   *   *

ఢిల్లీలో ఒకయింటి తలుపు ఎవరో ఆగంతకులు తట్టి, ఆసమయంలో యింట్లో ఒంటరిగా వున్న విద్యాదేవి అనే ఆవిడకు కత్తిచూపి బెదిరించి "ప్రాణాలమీద ఆశవుంటే నడిమంచం మీద కిక్కురు మనకుండా కూర్చో" అన్నారట. ఆ ఆశ ఎవరికి వుండదు? తన కళ్ళ ఎదుటే నగానట్రా చిన్నం వెండి అన్నివస్తువులను మూటలు కట్టుకున్న ఆగంతకులు ఎత్తుకు పోతుంటే సినిమా చూస్తున్నట్టు చూసి వూరుకుందట ఆమె—అందుకే కనీసం ప్రాణాలైనా దక్కాయి. ఇది మార్చి రెండున జరిగింది.

మ్యూజియం దోపిడికి ముఠా ప్రయత్నం

మార్చి రెండో తరీకు అర్ధరాత్రి యిద్దరు ఆగంతకులు గయ గవర్నమెంటు మ్యూజియానికి వెళ్ళి "తలుపులు తీసి మ్యూజియం చూపు" అని కాపలాదారుణ్ణి అడిగారట. అతను నసేమిరా అనేసరికి ఆ యిద్దరూ వెళ్ళిపోయి ఓ ముఠాతో వచ్చి అతన్ని కాల్చి చంపేశారట. ఇది మ్యూజియం లోపలున్న కాపలాదారుడు చూసి పోలీసుకు ఫోన్ చేసేసరికి విషయం పసికట్టిన ముఠా పారిపోయిందట. ఈ ముఠా అంతర్జాతీయ ఖ్యాతి పొందిన స్మగ్లింగు ముఠా అనీ, బుద్ధగయలో వుండిన వస్తు సంపదను తస్కరించాలని ప్లాను వేసుకున్నారని తెలివిహేటులశాఖ (ఇన్టెలిజెన్సు) అధికారుల నివేదిక. అరెస్టు ఇంకా ప్రారంభం కాలేదు.

*   *   *

తెలంగాణ దాక్ (తమిళనాడు) కు చెందిన ఇరువురు తెలుగువారు అనే ఆతను, జయగోపాల్ అనే స్నేహితుడు "నీ" (మవ్వు) అనే సినిమా చూడటానికి వెళ్ళి స్నేహితుడితో కలిసి వెళ్ళారట. వెళ్ళిన తరువాత తిరిగి రానే లేదట. 3వ తేదీన ఆతని శవం పొలంలో దొరికిందట. శవం చేతివేళ్ళ ఎవరో నరికి తీసుకుపోయారట. ఆచేతికి వుంగరాలు వున్నాయనీ, దొంగతనం కోసం ఎవరో పాపాత్ములు నిండుప్రాణం తీశారని అంటున్నారు.

నిమిషానికి నూట ముప్పయ్‌రెండుమంది

నిమిషానికి నూట ముప్పయి రెండు శిశువోదయా లవుతున్నాయని, యీ లెక్కన 2000 సంవత్సరం (అనగా 1999 ఆఖరువారం) నాటికి ప్రపంచ జనాభా 7000 మిలియనులు (ఏడువందల కోట్లు—వెయ్యి లక్షలు లేదా) అవుతుందని లండన్‌లో అంచనాలు వేశారు. 1180 లక్షల మంది పుడితే 490 లక్షలు చని పోతున్నారనీ, అనగా నిమిషానికి 132 మంది పుడుతున్నట్టు లెక్క తీసుకోవచ్చుని వారభిప్రాయ పడ్డారు.



అయినా దేశంవచ్చిన పిల్లల్ని కాపాడటానికి వాళ్ళెవరు? వారు పోసినవాడు (ఎవరు?) వీరు పోయడా? అనే వాదంవల్ల ప్రయోజనం లేదు. కుటుంబ నియంత్రణా మార్గం అంటున్నారు. వింటున్నారా!

మునియార్డర్ల కైంకర్యం

మద్రాసు తేనాంపేట పోస్టాఫీసులో మనియార్డర్ల శాఖలో వున్న నటరాజన్ అనే అతను లోకం మీద వచ్చేమనియార్డర్లన్ని తనకే వెళ్ళేలాగ ఏర్పాటు చేసుకున్నాడట. ఆ విధంగా నాలుగువేల రూపాయల ఖరీదు చేసే అరు మనియార్డర్లను కైంకర్యం చేసి ఏడో మనియార్డరు చేస్తుండగా పట్టుపడ్డాడట. జిల్లా మేజిస్ట్రేటు అతనికి అర్నెల్ల శిక్ష, రెండొందల రూపాయల జరిమానా విధించారట. అంతే.!

*   *   *

లాల్‌బజార్ పోలీసు హెడ్‌క్వార్టర్స్ లోను, క్రొత్త సెక్రటేరియట్ భవనం దగ్గర కొన్ని వెళ్ళి

క్రితం దొరికిన బొంబులు "అమెరికా తయారీ" అని తేలినవి, "కావు! ఇవన్నీ అచ్చం ఇండియా తయారీవే" అని ఇంగ్లాండు బాంబు పరీక్షా నిపుణులు తేల్చి చెప్పారట — కిమర్థం? వాట్సార్! దీనివల్ల ప్రయోజనమేమిటో!

*   *   *

మైసూరు లెజిస్లేటర్లు (మెంబర్లు) మద్రాసు విజిటింగ్ చూసి, తిరిగి మైసూరు వెళుతుంటే వారు ప్రయాణం చేస్తున్న టూరిస్టు కారును ఒక పోలీసు కానిస్టేబుల్ ఆపి తనకు అయిదు రూపాయలు మామూలు ఇస్తే గాని కారును మైసూరు బోర్డర్ లోకి వదలనన్నాడట. కారులో శాసనసభ్యులున్నారని కండక్టరు చెప్తే 'పర్వా వారుంటేమాత్రం నాకేం నా మామూలు నాకివ్వండి'' అని వారికి రెండు రూపాయలు పట్టుకు పోయాడట. హుత్, ఇది మాకు అవమానం. వాడి నెంబరెంతో చూడండి అని 'శాసన'



వాళ్ళు గొడవ చేస్తే అసలతనికి నెంబరే లేదన్నారట. విచారిస్తే అతను పోలీసు కాదనీ, డూపు అనీ తెలిసింది.

కోతిజాతి మానవుడు

రెండు మిలియన్ల సంవత్సరాల క్రితమే మానవుని ఉనికికి నిదర్శనాలు తూర్పు ఆఫ్రికాలో వున్నట్లు డాక్టర్ లూయిస్ లీకీ అనే ఆయన నైరోబీలో ప్రకటించారు. విక్టోరియా సరస్సు ప్రాంతంలో ఆదిమ మానవునికి చెందిన క్రింది దవడ ఎముక దొరికిందనీ, అది "కెన్యాపిథికస్ ఆఫ్రికానస్" అనే మానవుని పోలిన కోతిజాతికి చెందినదనీ, ఆ జాతి మానవుని మొట్టమొదట జాతి రూపమనీ ఆయన భావిస్తున్నారట.

డార్విను అన్నది అదేగా!

—ఫాలాక్షుడు

మళ్ళీ వచ్చింది వసంతం!

మళ్ళీ విరిసింది వసంతం!
మధువులు కురిసింది నా స్వాంతం!!
వసంతం పేరు వింటేనే వయసు తొలకరిస్తుంది!
దిశాంతం నీరు కంటేనే మనసు పులకరిస్తుంది!!
మోడు బ్రతుకు పూలు తొడుగుతుంది!
ఆడు బ్రతుకు తోడు కోరుతుంది!!
కోపనయైన సతి కూడా చూపులలో మధువులు కురుస్తుంది!
వేపపూవు కూడా చేదు విడిచి తీపితేనె లందిస్తుంది!!
కోకిల వధువు గొంతెత్తి పలకరిస్తుంది!
గుండెల్లో తొలివలపు పులకరిస్తుంది!!
పవ్వు విల్లున్న వెంటబెట్టుకు వస్తాడు ఋతురాజు!
ఎదుమ గుండెల్లో బాధ రేకెత్తిస్తాడు రతిరాజు!!
క్రొత్త చిగురు! క్రొత్త పగరు!!
క్రొత్త కులుకు! క్రొత్త తళుకు!!
అంతా క్రొత్తదనమే యీ ఉగాదికి!
అంతా క్రొత్తదనమే యీ మగాడికి!!
ప్రేయురాలు ప్రాతదే అయినా
నయనాలలో ఏదో క్రొత్త వెలుగు!
ఏదో క్రొత్త బెలుగు!!
అలనాడు సత్యపాదం సోకిన పారిచందనంలా
ఆడుదాని పాదం తగిలితేనే చాలు—
అంతలోనే పులకరిస్తాయి అవనీరుహాలు!!
అందుకే కాబోలు అలా చిగురించింది రసాలం!
అందుకే కాబోలు అనురక్తి వహించింది కిసాలం!!
ఉన్న కాస్సేపూ హాయిగా నవ్వుకొమ్మంటాయి పువ్వులు!
ఉన్న మతి కాస్తా పోగొడతాయి జవ్వనుల నవ్వులు!!
పువ్వు పువ్వునా మధువులు గ్రోలి
రివ్వుమని యెగిరిపోతుంది షట్పది!
నేను మాత్రం ఆ మధువులన్నీ
నా వధువు అధరంలోనే చవి చూస్తాను!
ఆమె కౌగిలిలో పరవశించి
అలాగే ఉండిపోతాను!
అందులోనే వుంది ఆనందం!
అందులోనే వుంది అనుబంధం!!
మళ్ళీ వస్తుంది వసంతం!
మధువులు కురుస్తుంది నా స్వాంతం!!

—వక్కలంక లక్ష్మీపతిరావు

స్టాలిన్ కొడుకు హత్యా కథ!

22-4-1943 నాడు నాజీ విదేశాంగమంత్రి యవాకిమ్ రిబ్బెన్‌ట్రాప్‌కి 'టాప్ సీక్రెట్' సందేశం ఒకటి వచ్చింది.

దానిని పంపిన వ్యక్తి జర్మనీలో బందీ స్థావరాలు నడిపే 'ఎస్. ఎస్' నాయకుడు హెయిన్రిక్ హిమ్లర్.

డియర్ రిబ్బన్‌ట్రాప్,

స్టాలిన్ కొడుకు యాకోవ్ డ్యుగాష్విలీ సాక్సన్ హాసెన్ (ఓరియన్‌బర్గ్ దగ్గర) స్పెషల్ ఎ కాంపునుంచి పారిపోవటానికి ప్రయత్నిస్తూ ఉండగా కాల్చి చంపబడ్డ విషయం వయిన పూర్తి రిపోర్టు ఇందు వెంట నీకు పంపుతున్నాను.

హెయిల్ హిట్లర్!

నీ

హెచ్. హిమ్లర్ (వ్రాలు)

రిపోర్టుని హిమ్లర్ పరిశోధకులు కష్టపడి కూర్చారు. స్టాలిన్ సంతానంలో మొదటివాడయిన యాకోవ్ (35 సం.) స్థావరం కావలావారిని తనని కాల్చి చంపమని సవాలు చెయ్యగా వారు అతన్ని కాల్చి చంపారుట. ఈ రిపోర్టు యుద్ధం అయిన వెంటనే అమెరికన్, బ్రిటిషు సైన్యాల వారికి దొరికాయిట కాని వారు ఇంత దాకా విడుదల చెయ్యలేదుట.

స్టాలిన్‌కి తెలీదు

జోసఫ్ స్టాలిన్ 1953 లో చనిపోయాడు. మరణించినప్పుడు అతనికి తన కొడుకు ఎలా పోయాడో తెలీదు. అసలు చనిపోయాడో లేదో కూడా తెలియదు. అప్పటి పరిస్థితులని అనుసరించి అమెరికన్ బ్రిటిషు అధికారవర్గాలు అతనికి తాము కనుక్కున్న దానిని గురించి చెప్పలేదు.

ఇటీవలే యాకోవ్ సోదరి స్వెట్లానా తన సోదరుడి మరణం ఒక 'రహస్యం' అన్నది,

జర్మనీ జూన్ 22, 1941 నాడు రష్యామీద దండు ఎత్తింది. దండెత్తిన సైన్యంలో యాకోవ్ ఒక 'ఆర్టిలరీ' లెఫ్టినెంటు. అతని దళం చెల్లాచెదరయిన తర్వాత కొంతకాలం గమ్యం లేకుండా తిరిగి చివరికి తనకి తానుగా వెళ్లి జర్మన్ అధికారుల చేతుల పాలయ్యాడు. ఇది జూన్ 18 నాడు జరిగింది. స్మోలెన్స్క్ అనే ఊరుదగ్గర మఫ్టీ దుస్తులలో పట్టుబడ్డాడు యాకోవ్.

సహకార నిరాకరణ

నాజీలకి అతను దొడ్డ బందీయే కాని, అతను వారితో సహకరించనన్నాడు, తండ్రి స్టాలిన్ కూడా అతని కోసం బేరంలోకి దిగటానికి నిరాకరించాడు. అందుచేత యాకోవ్‌ని ఒక ప్రత్యేకమయిన స్థలానికి పంపించారు. దానిని సాక్సెన్ హాసెన్ స్థావరం అనేవారు. అది బెర్లిన్‌కి 20 మయిళ్ల దూరంలో ఉన్న ఓరియన్ బర్గ్ దగ్గరే ఉండేది.

యాకోవ్‌తోబాటు ఇంకా అయిదుగురు బందీలు ఉండేవారు–ఒక రష్యన్, నలుగురు బ్రిటన్‌లు. ఆ రష్యన్ పేరు వెయిలీ వి. కోకోరిన్. అతను మోలటోవ్‌కి దగ్గర బంధువు. ఇక బ్రిటిషువారి పేర్లు థామస్ కుషింగ్, విలియమ్ మర్ఫీ, పాట్రిక్ ఓబ్రయన్, ఆండ్రువాల్ష్. ఓబ్రయన్ భారతదేశంలో ఉండే ఒక పెద్ద అధికారి సోదరుడు అనుకునేవారు. రష్యన్లనీ, ఇంగ్లీషువారినీ ఎందుకు కలిపి ఉంచారో సరిగ్గా తెలియలేదు...

అధికారులు తయారుచేసిన నివేదికలో బ్రిటిషువారూ, రష్యనులూ ఎప్పుడూ కీచులాడుకుంటూ ఉండేవారని ఉంది.

'నలుగురు బ్రిటన్‌లూ రష్యన్ కోకోడిన్ (పొరపాటున 'రి' బదులు 'డి' రాశారు అధికారులు–రచయిత) గెస్టాపో గూఢచారి అని అనుమానించారు. కీచులాటకి ఇది కొంత కారణం.

'రెండవది రష్యావారు పాయిఖానాని అశుభ్రం చేశారని బ్రిటిషువారు ఆరోపించగా వచ్చిన వాగ్యుద్ధం వల్ల ఓబ్రయన్ కోకోడిన్‌ని ఒక దెబ్బ వేశాడుట



యాకోవ్ 'మారణతంత్రిని' తాకి చంపే చిక్కులలో చిక్కుతున్నాడు!

14 ఏప్రిల్ ' 43 నాడు '

ఆరోజు ఆ స్టావరంలో మానసిక వాతావరణం అంత బాగాలేదు యాకోవ్ బాగా కలవరపాటు చెందాడుట. సుమారు సాయంకాలం 8–30 గంటలు కావస్తున్న దనగా కాంపు లోపలికి వెళ్లనన్నాడు ఇది చట్టవిరుద్ధమని అతనికి తెలియకపోలేదు

వార్లయు యుంగ్లింగ్ అనే కాపలా దారుడు అతను బయట తిరుగుతూ ఉండడం చూశాడు

'అతనితో అన్నాను 'హెర్ లెఫ్టినెంట్! ఇప్పుడింక బారక్స్‌లోపలికి వెళ్లండి!' అని ఆయన వచ్చీరాని జర్మను భాషలో 'నేను లోపలికి వెళ్లను! మీ ఇష్టం వచ్చినది చేసుకోండి! ఇవాళ కమాండర్‌తో మాట్లాడాలి నేను!' అన్నాడు

'అది జరగనిపని, రేపటిదాకా ఆగమన్నాను నేను అయినప్పటికీ అతను లోపలికి వెళ్లలేదు కమాండర్ తను అడిగినప్పుడు 'రాకపోవటం పెద్ద అవమానం అన్నాడు. సార్జెంట్, పిరికితనం వదిలి కాల్చెయ్! నువ్వు సెయినిగుడివన్న సంగతి మరిచిపోక'' అన్నాడు

'నేను కాంపుని వదిలి కాప్టెన్ ప్రేటేని పిలుచుకువచ్చాను '

గార్డ్ నన్ను కాల్చెయి!

ఇంతలో యాకోవ్ నిర్లక్ష్యంగా నడుచుకుంటూ వెళ్లిపోయాడు. అతను వెళ్లిన ప్రాంతాన్ని కోన్రాడ్ హార్‌ఫిఖ్ అనే అతను కాపలా కాస్తున్నాడు యాకోవ్ అతనితో, 'గార్డ్ నన్ను కాల్చెయి!' అన్నాడుట

'పిచ్చిపనులు చెయ్యక నీ బారక్స్‌కి వెళ్లి పడుకోమని చెప్పాను రేపు అన్ని విషయాలూ మాట్లాడుకోవచ్చు నన్నాను కాని అతను తనని కాల్చి తీరాలన్నాడు '

కొంతసేపు తర్వాత యాకోవ్ ఒక కొమ్మపట్టుకుని – తిరుగుతూ ఉండగా హార్‌ఫిఖ్‌కి తటస్థపడ్డాడు దానితో నేల మీద కొట్టటం, గాలితో యుద్ధించడం చేస్తున్నాడుట యాకోవ్

'బందీ చేతిలో పుల్లని అవతల పారేసి ఆవరణం చుట్టూ ఉన్న తీగకంచెల వయిపుకి నడిచివెళ్లాడు

'అక్కడ రెండు జట్ల తీగెలు ఉన్నట్లు తెలుస్తుంది ఒకటి 'మారణసీమ' అనదగినది (పానిచుట్టూ కరెంటు ఉన్న తీగెల కంచెవేరే ఉండేది.) కాంపు నిబంధనల ప్రకారం దానిని దాటిన ప్రతి బందీ మరణానికి అర్హుడే.

'యాకోవ్ 'మారణ తంతి'ని దాటి కంచె చిక్కులలో ఒక కాలువేశాడు అదే సమయంలో ఎడం చేతిలో ఓ పెద్ద ఇన్సులేటర్‌ని ఎడంచేతిలో పట్టుకున్నాడు. తర్వాత అదే చేతితో కరెంటుకల తీగనికూడా పట్టుకున్నాడు. అతనికి ఏమీ కాలేదు

'అంతటితో ఊరుకోక కుడిచేతితో కూడా తీగని ముట్టుకున్నాడు ఎడం వయిపుకి చెయ్యి చాపాడు అదేక్షణంలో నేను నా తుపాకీని ఒకసారి పేల్చాను అతను ఇన్సులేటర్‌ని ముట్టుకుంటూ 'కాల్చు! కాల్చు!' అని అరిచాడు

'నేను అతన్ని వచ్చెయ్యమని అడిగి చూశాను. అతను వేరుగానుంచుని రొమ్ము విరిచి, 'గార్డ్ పిరికిపందలాగ వెనుదియ్యక, కాల్చు!' అని కేకవేశాడు నిబంధనల ప్రకారం అతన్ని కాల్చేశాను.'

హార్‌ఫిఖ్ కథ

ఇదీ హార్‌ఫిఖ్ చెప్పిన కథ

తర్వాత వయిద్యుడుకూడా శవపరీక్ష జరిపి యాకోవ్ తుపాకీగుండు తగిలి చనిపోయాడని ధ్రువపరిచాడు.

స్టాలిన్ కుమారుడు ఈవిధంగా మరణాన్ని ఎందుకు ఆహ్వానించాడు?

కోకోసిన్ ఇలా అన్నాడు 'గట్టిగా చెప్పలేను కాని, సుమారు అయిదురోజుల క్రితం అనుకుంటాను [illegible] కుషింగ్ నేను జర్మన్ గూఢచారినన్నాడు నేను కాంపు కమాండర్‌ని మంచి యూనిఫారమ్ ఇవ్వమని అడుగగా ఆయన నాకు మరొక యూనిఫారమ్, రెండుజతల అండర్‌వేర్‌లూ, రెండు రుమాలలూ, షర్టులూ ఇచ్చాడు

'–నువ్వు మాలాంటివాడివే అయితే నీకు ఇంతమంచి ఆదరణ ఎలా దొరుకుతుంది? అని అడిగాడు కుషింగ్

'నేను గూఢచారినన్నాడు తన అనుమానం గురించి జగాష్విలికి చెప్పాడు నేనూ, అతనూ కూడా కుషింగ్‌తో వాదించి చూశాము .

ఒకసారి మాకు రెడ్‌క్రాస్ కానుకలు వచ్చినప్పుడు కుషింగ్ నా వాటా నాకు రాకుండా చేశాడు'..

'ఏప్రిల్ 14,1943 నాడు ఆ సంఘటన జరిగింది మా పాయిఖానాని ఎవరు పాడుచేశారో నాకు తెలియదు కాని శ్రీయుతులు ఓబ్రయన్, వాల్షులు నేనే చేశానని ఆరోపించారు నన్ను 'బోల్షెవిక్ పంది!' అని తిట్టారు నేను 'ఇంగ్లిష్ పిగ్' అన్నాను. ఓబ్రయన్ నా మొహంమీద కొట్టాడు

'ఇక దుగాష్విలి సంగతి—అతను ఇలా అన్నాడని మాత్రం చెప్పగలను అతనెప్పుడగా, 'ఈచోటుమంచి నేను వెళ్లిపోయితీరాలి మరొక దారి చూసుకోవాలి' అనేవాడు. మొదట్లో అతను తమాషాకి

([illegible] వ పేజీ చూడండి)



హతునిగురించి చర్చిస్తున్న పరిశీలకుల బృందం.

మూడు ముళ్ళు

అచ్యుతవల్లి

జరిగిన కథ

కవిరాజ ధన్వంతరీ నిలయం నరసయ్యగారికి ఇద్దరు కూతుళ్ళు ఇద్దరు కొడుకులు. పెద్దపిల్ల కామేశ్వరి. రెండవ పెళ్ళివాడైన కేశవమూర్తితో కామేశ్వరికి వివాహం అయింది. కామేశ్వరి అభిరుచిని తెలుసుకున్న కేశవమూర్తి ఆమెని నళినితోపాటు చదువుకోడానికి కాలేజీకి పంపుతాడు. మాధవ నళిని సన్నిహితుడు. అతని అన్న రామనాథానికి కామేశ్వరిని పరిచయం చెయ్యమని నళినిని కోరాడు మాధవ. కామేశ్వరి కాలేజీ మానేస్తుంది. కామేశ్వరి ఏమయిందీ వివరంగా నళిని చెప్పనందుకు మాధవ నొచ్చుకుంటాడు. కిళ్ళీకొట్టు గవర్రాజు సుభద్రతో సంబంధం ఏర్పరచుకుంటాడు. కేశవ కామేశ్వరిని రామనాథానికిచ్చి పెళ్ళిచెయ్యాలని చూస్తాడు. కాని ఆమె అంతర్యాన్ని గ్రహించి పొంగిపోతాడు.

11

'ఆ అబ్బాయి తరహా నాకు నచ్చలేదు!' అని నళిని తండ్రితోకాని మేనత్తతోకాని చెప్పలేదు! వాళ్ళు తన అభిప్రాయం కనుక్కోకుండా సంబంధాలు చూస్తోంటే తనేం చెబుతుంది? అందుకని నళిని మెదలకుండా ఊరుకుంది. పరీక్షలు కాగానే మాధవ కూడా తమ వూరు వెళ్ళిపోయేడు! మాధవకి ఈ మధ్య నళినితో అంత స్నేహంగా ఉండటం బాగుండలేదు! కాలేజీలో జేరిన ఆరు నెలల్లోగా మాధవ నళినితో ఒకర్ని చూడకుండా వేరొకరు ఉండలేనంత గాఢంగా స్నేహం చేశాడు! ఈ మూడేళ్ల చదువుతోపాటు అతనికి నళినిపట్ల ప్రేమా స్నేహభావమూ కూడా బలంగా పాదుకున్నయి! మధ్యలో కామేశ్వరి, రామనాథం గొడవతో మాధవ మనసు చెదిరిపోయింది. తన అన్నని అలక్ష్యంచేసి అతని ప్రేమనీ ఆరాధననీ తేలిగ్గా తీసిపారేసిందని 'నళిని' మీద ఒకవిధమైన అలసభావం కలిగింది! నళినికి కూడా 'మాధవ' యొక్క మునపటి చిలిపితనం, మాటకారితనం పోయి గాంభీర్యం, ఔదాసీన్యత ఆశ్చర్యం కలిగించింది! కానీ ఆవేదన కలిగించలేదు. ఆరాధన లుప్తమైనప్పుడు ఆవేదన ఎందుకు కలుగుతుంది?

నళిని ఒంటిగా వుండి ఏమీ తోచకుండావుంటే, సముద్రతీరంవెంపు వెళ్ళింది. సముద్రతీరం దగ్గరకు వెళ్ళగానే ఆమెకు మాధవ జ్ఞాపకం వచ్చాడు! ఎప్పుడూ, వాళ్ళిద్దరూ కలిసి బీచ్‌కి వచ్చేవారు! రాత్రి పదిగంటలదాకా కబుర్లు చెప్పుకుంటూ కూర్చునేవారు! దూరంగా, జంటలు జంటలుగా కొందరు కూర్చొని కబుర్లు చెప్పుకుంటూంటే, 'నళిని'కి అసూయ కలిగింది!

తనకి ఈ చదువు విసుగెత్తుతూంది! చక్కగా పెళ్లిచేసుకుంటే బాగుంటుంది! చక్కగా వెన్నెల్లో భర్తతో షికార్లు చేస్తూ, కాలం గడపాల్సిన రోజుల్లో బండెడు పుస్తకాలు ముందువేసుకుని చదువుకుంటూ, ఆ చదివిన పాఠాలు అర్థంకాకపోతే విసుక్కుంటూ కాలం గడపాల్సి వస్తోంది! ఈ సంబందం కుదిరిపోతే బాగుండును! అనుకొంది నళిని. ఒకవేళ కుదరకపోతే?' అనే సందేహం వచ్చింది! 'ఈ సంబంధం కుదురుతుంది! ఒకవేళ కుదరకపోతే మాధవకి వుత్తరం వ్రాస్తుంది! తను వుత్తరం వ్రాస్తే, మాధవ తప్పక పొంగిపోతాడు! హాయిగా జీవితంలో ఆనందం అనుభవించాల్సిన వయస్సులో పంతాలు పట్టుకుని బ్రతుకును నిర్వీర్యం చేసుకోవటం దేనికి?

'మూడువంతులు ఈ సంబంధం కుదిరే తీరుతుంది! తన తండ్రి తనకి బోలెడు కట్నం ఇస్తాడు! ధనలోపం లేనప్పుడు సంబంధం ఎందుకు కుదరదు?' ఇల్లా తనలో తనే ఆలోచించుకుంటూ చీకటిపడినదికూడా గమనించకుండా అల్లానే కూర్చుంది నళిని.

'హల్లో! నళినీకుమారీ! ఒక్కరూ కూర్చున్నారేం?' అంటూ గవర్రాజు వచ్చి పలకరిస్తూ నళినికి కాస్త దూరంలో కూర్చున్నాడు!

'ఏమీ తోచక వచ్చాను ఇల్లా!' అంది నళిని. ఈ మధ్య అప్పుడప్పుడు, గవర్రాజు పట్నంలో మకాం పెట్టేక కేశవ ఇంటికి వస్తూపోతూనే వున్నాడు. ఈ రోజు గవర్రాజు ఫుల్‌సూటులో వున్నాడు! ఉదయించే చంద్రకాంతిలో సముద్రతీరంలో, గవర్రాజు సినిమా హీరోలా కనుపించేడు నళినికి.

'నేను కొత్తగా కారు కొన్నాను! దాన్ని వేసుకుని వచ్చాను ఏమీ తోచక. పార్కింగ్‌లో మీ కారు లేదే ఎల్లా వచ్చారు?' అన్నాడు గవర్రాజు!

'నేను కారులో రాలేదు! కారు మా అత్త షాపింగ్‌కి తీసుక వెళ్ళింది! మీ కారు ఏ కంపెనీది!' అంది నళిని.

'ఎంబాసిడర్‌దే! సెకండ్ హాండ్‌ది కొన్నాను. మీది, ప్లిమత్ కదూ! స్టాండర్డు హెరాల్డు అన్నా కొత్తది కొనాలనుకుంటున్నాను!' అన్నాడు గవర్రాజు.

'అది సెకండ్‌హాండ్‌ది కొనలా?' అంది నళిని. కాస్సేపు కార్ల మంచి చెడ్డల గురించి మాట్లాడుకున్నారు ఇద్దరూను. సఖ్యం సాప్తపదీనం అన్నట్లు ఇద్దరికీ

ఒకరి సన్నిధిలో ఒకరికి, ఒంటరితనం పారిపోయినట్లు అన్పించింది. చంద్రుడు. ఆకాశం మధ్యకి ఎగ్రబాకాడు.

'చాలా టయిమ్ అయిపోయింది రాజు గారూ!' అంది నళిని.

'మీరు కూర్చోమన్నారనే నేను కూర్చు న్నాను ! నేను ఎప్పుడు ఇంటికి వెళ్ళినా నన్ను అడిగేవారుండరు !' అన్నాడు గవ రాజు. ఆ మాటల్లో ఒక విధమైన నిరాసక్తత కనపడింది నళినికి.

'నాకు మటుకు ఎవరున్నారు రాజ గారూ?' అంది నళిని.

'మీ నాన్నగారు, బామ్మగారు, అత్తగారు కామేశ్వరమ్మ, వీళ్ళంతా మీ బాగోగుల గురించి తాపత్రయ పడుతారు ! నాకూ ఇద్దరన్నతమ్ములున్నారు. వాళ్ళ సంసార తాపత్రయం వాళ్ళదే కాని, నా సంగతి వాళ్ళకి పట్టదు!' అన్నాడు నిరుత్సాహంగా.

'నా సంగతీ మా వాళ్ళకి పట్టదు రాజుగారూ ! నేను 'ఏమయిపోయినా మా వాళ్ళకి అక్కర్లేదు !' అంది నళిని. నళినికి తన పెళ్ళి చూపులు జరగటం అదీ 'రాజు'తో చెప్పాలనిపించింది. మళ్ళీ ఎందుకనో వూరుకుంది. తన జీవిత రహస్యాలు గవరాజుతో చెప్పటం అంత బాగుండదు అనుకుంది.

'వస్తారా! మిమ్మల్ని డ్రాప్ చేస్తాను !' అన్నాడు గవరాజు.

'అల్లాగే ! అంతకంటె గత్యంతర మేముంది ఇంక!' అంది నిర్వేదంగా.

'ఇంత చిన్న వయసులో మీరు అల్లా అధైర్య పడకూడదు నళినీ !' అన్నాడు. మౌనంగా కారు ఎక్కింది. ఆ చంద్ర కాంతిలో వయ్యారంగా, ఠీవిగా కారు ఎక్కుతూన్న నళినిని చూస్తే, గమ్మున సుభద్ర జ్ఞాపకం వచ్చింది. 'ఈ ఠీవి, రాజసం, సుభద్రకి ఎల్లా వస్తాయి ?' అనుకొన్నాడు గవరాజు. కారు మెత్తగా హాయిగా, తీయని స్వప్నంలా బీచ్ రోడ్డు దాటింది! బీచ్ రోడ్డుమించి, మలుపు తిరిగే రోడ్డుమిదనే 'హోటల్ వినోదా' వుంది! వినోదాలో మూడవ అంతస్తు గదుల లోంచి చూస్తే, వెన్నెల రోజుల్లోని ఉత్సాహ సముద్ర తరంగాల వెండిపూసలు ఎంతో ధగ ధగ మెరుస్తూ కనిపిస్తాయి. మూడవ అంతస్తులో వున్న గదుల్లో వున్న వాళ్ళు, ఎలక్ట్రిక్ దీపాలు ఆర్పి వరండాల్లో ఈజీఛైర్లు వేసుకుని సముద్రతరంగాలను చూస్తూ అర్ధరాత్రి వరకూ కూర్చొ నుంటారు!


'మీది హోటలు వినోదాయే కదూ !' అంది నళిని.

'వూఁ!' అన్నాడు గవరాజు.

'అప్‌స్టయిర్స్‌నుంచి చూస్తే సముద్రం ఎంతో అందంగా ఆహ్లాదంగా కన్పించుతుం దట! నిజమేనా?'

'నిజమే! చూద్దామనుందా!' అన్నాడు గవరాజు. ఆ పిల్లలో యవ్వనపు ఉత్సుకత ఉప్పొంగింది!

'పదండి! చూద్దాం!' అన్నది.



ఎంబాసిడర్ '54780' వినోదా పార్కింగ్ ప్లేస్‌లో ఆగగానే, మేనేజర్ కంగారుగా హోటలు వరండా మెట్లమీదకు వచ్చి నించున్నాడు!

'యనీ రూమ్స్ ఇన్ అప్‌స యిర్స్ ఫ్రీ!' అన్నాడు గవర్రాజు!

'వ్వ్! లాభంలేదుసార్! టుడే ఈజ్ ఫుల్ మూన్‌డే! ఈ రోజు మీరు మర్చినట్లున్నారు!' అన్నాడు.

'అయితే పైన డాబామీదకు పోదామా!' అన్నాడు గవర్రాజు.

'అక్కడ మరీ బాగుంటుంది!' అంది నళిని. నాలుగు అంతస్థులు దాటి పైన డాబామీదకి వచ్చారు. ఇద్దరూనూ! విశాలమైన డాబామీద తామిద్దరూ! విశాలమైన పాలనురుగులాంటి కాంతిని చిమ్ముతూ ఆకాశం నిండా చంద్రుడే గబగబా నడుచుకొంటూ పోతున్నాడు! నిస్తబ్ద ప్రకృతిలో ఒక వింతసౌందర్యం ప్రదీప్తమై పోతూ వుంది! సముద్రుడు ఉవ్వెత్తుగా లేచిపడే తరంగాల ఘోషని భరించలేక హోరుహోరుమని పిలుస్తున్నాడు! గవర్రాజు డాబా 'పేరపెట్‌వాల్' కానుకుని కాంతితో మెరిసిపోయే నళినిని చాలాసేపు చూసాడు! 'నళిని' తన్మయావస్థలో సముద్రంకేసి చూస్తూ వుండిపోయింది! గవర్రాజు ఆమె ప్రక్కకు వచ్చి నించుని—

'చాలా రాత్రయిపోయింది నళినీ! నిన్ను దిగబెట్టాను ఇంటివద్ద! రండి!' అన్నాడు! నళినికి బాగా మత్తుగా వుంది. గవర్రాజు

మహామహుళ్ళా

అంటున్నదేమిటో ఆమెకి అర్థం కాలేదు! అతనికేసి కలలో లేచిన దానిలా చూసింది!

'మొదటాట సినిమా వదిలిపెట్టేసారు! ఇంటికి పోదాం రండి!' అన్నాడు.

'నాకు ఇక్కడ్నే బాగుంది రాజా!' అంది. ఆమె చూపుల్లోని కాంక్ష గవర్రాజుకి తెలిసింది. నెమ్మదిగా, సున్నితంగా, ఆమె నడుము చుట్టూ చేతులువేసి, మృదువుగా ఆమె చెంపల్ని తన పెదాలతో స్పృశించాడు! 'నళిని'కి శరీరం అంతా పులకించిపోయింది! గవర్రాజుని గాఢంగా, పెనవేసుకిపోయింది!

అలసి నిద్రపోయిన నళినిని, గవర్రాజు చూసాడు! అతనికి నవ్వు వచ్చింది!

'ఏమిటి ఆడపిల్లలు ఇంత తేలిగ్గా లొంగిపోతారు? ఒకనాడు సుభద్రతో మాటవరుసకు అన్నాడు! 'నళిని'కి తనంటే ఇష్టముందని, ఆమెని తను స్వీకరించలేనని సుభద్ర ముందు గొప్పకి చెప్పుకున్నాడు. అదే ఈ రోజు నిజమయింది! ఆడపిల్లలందు, ప్రతీ ఆడపిల్లా తనంటే పడి చస్తుందని చెప్పటం ప్రతిమగాడికీ అలవాటేనేమో! ఇంత చదువు చదువుకొని, ఇంత ధనవంతుడి కూతురై వుండీకూడా క్షణికోద్రేకాలను వశంలో వుంచుకోలేని అల్పురాలయిపోయింది! ఈ నళిని! ఛీ! ఛీ! ఏం యువతులు? వీళ్ళు!' అనుకున్నాడు గవర్రాజు. ఆ తర్వాతకూడా చాలాసార్లు నళిని, గవర్రాజుతో 'హోటల్ వినోదా'లో కాలక్షేపం చేయటానికి రావటం అలవాటు పడింది!


*　　　*　　　*

మంగళగిరి పానకాలస్వామికి మ్రొక్కుబడులు చెల్లించుకుని, కొండమెట్లు దిగివస్తున్నారు కామేశ్వరీ, సీతమ్మనూ. ఈ మధ్య సీతమ్మకు కామేశ్వరిమీద ప్రేమాభిమానాలు ఎక్కువయినాయి! 'నళిని' పరీక్ష ప్యాసయినది! ఆమెకు పెళ్ళి సంబంధాలు చూస్తున్నారు! ఇంక కామేశ్వరి కడుపు ఫలించి ఒక వారసుడు కలిగితే తను బ్రతికినందుకు ఫలితం అనుకుంది సీతమ్మ! అందుచేత ప్రతీ యాత్రాస్థలానికి, కామేశ్వరిని తీసుకొని వెళ్తున్నది. పెద్దతిరుపతి, కంచి, కాళహస్తి, కనకదుర్గగుడి చూసుకొని, మంగళగిరి వచ్చారు అత్తాకోడళ్ళిద్దరూను. సీతమ్మ అటుకులుకూడా తెచ్చుకుంది. అర్ధశేరు పాలు కొనుక్కుని, అందులో అటుకులు నానవేసుకుని పంచదార కలుపుకొని తినేవాళ్ళు. పళ్ళుకూడా కొనుక్కునేవారు! అత్తాకోడళ్ళ తీర్థయాత్రలకి పుష్కలంగా డబ్బు ఇచ్చేడు కేశవ! కామేశ్వరి, సీతమ్మకి తగ్గవిధంగా ఆచారం మడీ దడీ పాటించుతుంది. శుభ్రంగా ముఖం నిండా పసుపురాసుకొని స్నానం చేస్తూంది. నుదుట గుండ్రముగా కుంకుమ పెట్టుకుంటుంది. మెడ పీంచి జారుగా, వదులుతోన్న జుట్టుని ముడి పెట్టుకుంటుంది! మెట్లు దిగుతూన్న కామేశ్వరికి తనకి పరిచయం అయిన ముఖం కనపడేసరికి గతుక్కుమని నిలబడింది! సీతమ్మ ఇవేమీ గమనించకుండా చకచకా మెట్లు దిగిపోతూంది! కామేశ్వరి నిలబడటం చూసిన ఆ వ్యక్తి చటుక్కున చీర చెంగు నెత్తిమీదకు లాగుకొని అవనత వదనగా నిలచింది! చంకన ఆరు నెలల పసివాడు తెల్లగా బొద్దుగా వుండి 'వ్వూం. వ్వూం!' అంటూ తల్లి చంకన ఇముడక ఊగుతున్నాడు!

'భద్రీ!' అంది కామేశ్వరి.

సుభద్ర మాట్లాడలేక పోయింది! ఆ పిల్ల కళ్ళ వెంట కన్నీళ్ళు ధారలు కడ్తున్నాయి.

'భద్రీ! ఇల్లాంటి పని ఎందుకు చేసావ్!' అంది కామేశ్వరి. అంటూ ఆమె




దగ్గరికి వచ్చి చీర చెంగు ఆమె ముఖం మించి తీసింది. సుభద్ర ముఖంలో మును పటి కళా కాంతులు లేవు ! ఆ సౌందర్య దీప్తులు లేవు ! పాలిపోయిన పెదవులు! కారుణ్యాన్ని కోల్పోయిన చెంపలు!

'అక్కా! నమ్మి మోసపోయాను! దాని ప్రతిఫలం పీడు! అక్రమమైనా కడుపుతీపి నన్ను వదలలేదు! అందుకని......' వెక్కి వెక్కి ఏడ్చింది భద్ర.

'నిన్ను మోసగించిం దెవరు భద్రా! ఏదో చిన్నతనం తెలియకచేసినా, తెలిసి చేసినా ఫలితంమటుకు నెత్తికెక్కి కూర్చుంటుంది! అమ్మ వ్రాసిన జాబుమూసి వేను అచేతను రాలయిపోయేను! నిన్ను ఏవిపా అనవద్దనీ మరిమరీ అమ్మతో చెప్పి పంపించేసాను!

సన్‌లైట్ వల్ల ప్రతిమాటూ

మీ బట్టలు అతికాంతిగా ఉతుకబడును



సన్‌లైట్ సబ్బును వాడండి, మరి మీరు చూసేదేమ నగా...అది సరియైన కాంతిగా ఉతుకుతుంది. సన్‌లైట్ సబ్బువల్ల నిజంగా, ఉతుకుతుకునకూ మీ బట్టలు అతి కాంతిగా వుంటాయి! సన్‌లైట్ సబ్బును కొద్దిగా రుద్దితే చాలు ముద్దలకొలదీ నురగ వస్తుంది, ఆనురగమే మీ బట్టలను ఎంతో శుభ్రంగాను...ఎంతో కాంతిగాను వుంచుతుంది. మీ బట్టలు అన్నిటినీ సన్‌లైట్ సబ్బుతో ఉతకండి.

మీరు రోజూ ఉపయోగించే బట్టలను
సన్‌లైట్‌తో ఉతకండి

లింటాస్ - S. 62-140 TL (R)


హిందుస్తాన్ లీవర్ ఉత్పత్తి

తీరా అమ్మ మంచి మనస్సుతో నిన్ను క్షమించాలనుకోవటం. నీవు ఆమె రాకముందే ఇల్లు వదలిపోయావుట! ఎందుకు అంత తొందరపడ్డావు? అనవసరంగా ఇల్లు వదలి నీ జీవితం నరకం ఎందుకు చేసుకున్నావ్!

రస్టన్

హారిజాంటల్ ఇంజన్లు

- ఖర్చు తక్కువయైనవి
- మన్నికైనవి
- నమ్మకమైనవి
- సులభమైనవి



అమ్మేవారు మరియు సర్వీస్ చేయువారు
మెస్సర్స్. గ్రీవ్స్ కాటన్ & కం. లి.
మద్రాస్. 1 సెకండ్ లైన్ బీచ్.
బెంగుళూర్-2. 78/1-ఎ, జయచామరాజేంద్ర రోడ్.
కోయంబత్తూర్-18. ట్రిచి రోడ్.
హైదరాబాద్-4: ఫతెమైదాన్ రోడ్.

GCS 67/2 TEL

నీ కొడుకు భవిష్యత్తు ఎందుకు అంధకారమయం చేసుకున్నావ్!' తీవ్రంగా అంది కామేశ్వరి!

'అమ్మ నన్ను క్షమించుతుందని ఊహించలేకపోయేను! ఎన్ని ఉత్తరాలు వ్రాసినా గవర్రాజు జాబు వ్రాయలేదు! నాలో పాపం పెరిగిపోతుందని భయమేసి ఇంటినించి పారిపోయేను!' ఏడుస్తూనే చెప్పసాగింది భద్ర.

'గవర్రాజు కెందుకు జాబులు వ్రాయటం?' ఆశ్చర్యపోతూ అడిగింది కామేశ్వరి!

'వీడి తండ్రి అతనే!' సుభద్ర సిగ్గుపడింది.

'ఆ వెధవ కింత పొగరు వుందా! వాడు ఇలాంటివాడని మాకు తెలీదు! ఇప్పుడు పెద్ద బిజినెస్ మాన్ అయిపోయ్యాడు! కార్లూ షికార్లూ బహు పెద్దమనిషి అయిపోయ్యాడు! వాడి వలలో పడిపోయేవా చెల్లీ! అయితే వాడివద్దకు వచ్చి నీ భవిష్యత్తుని కనుక్కోలేక పిరికిదానివయి దీన జీవితం గడుపుతున్నావా!' కామేశ్వరి అంది.

'అక్కా! అవి అన్ని నోటితో చెప్పలేను! నేను ఈ వూరు వచ్చాను! వాడిని కలుసుకొన్నాను! నాకు కలిగిన అవస్థ చెప్పాను! దానికి 'పెళ్ళి చేసుకుందామనుకున్నాను నిజంగా నమ్మాను నిన్ను! కాని, పెళ్ళి కాకుండానే నాకు లొంగిపోయేవు? ఇల్లా ఇదివరకు ఎంతమందికి లొంగిపోయేవో! నేను పెళ్ళి చేసుకుంటే 'శీలం' నిలుపుకున్న యువతినే కోరుకుంటాను! లేకపోతే ఇల్లానే వుండిపోతాను! నాలాంటి వాళ్ళ అవసరాలు తీర్చటానికి నీలాంటి వాళ్ళు చాలామంది వుంటారు!' అన్నాడు. ఎంత ప్రాధేయపడినా అతని రాతి మనసు కరుగలేదు! అది నా పూర్వజన్మ సుకృతం అనుకొన్నాను! బెజవాడ వచ్చేసాను అక్కడ కూలీనాలీ చేస్తూ కాలం గడిపాను. వీడు పుట్టాక ఈ వూరు వచ్చేను. ఇక్కడ పూజార్ల ఇళ్ళల్లో అంట్లూ చెంబులూ తోముకుంటూ కాలక్షేపం చేస్తున్నాను. అంటూ ఏడ్చింది సుభద్ర.

కామేశ్వరికి కళ్ళమ్మట నీళ్ళు తిరిగాయి.

'క్రిందికి పద! మేము సత్రంలో వుంటున్నాము. ఆలోచించుకున్నాక నా వూరు వచ్చేద్దువుగాని!' అంటూ కామేశ్వరి సుభద్ర కళ్ళు తుడిచింది. సుభద్ర ఏమీ అనకుండా అక్క వెంట మెట్లు దిగుతూ, అక్క ముఖంకేసి చూస్తూ ఆలోచించింది! ఒకనాడు అందరూ కామేశ్వరికంటే తనే అందమైన పిల్లని అందరూ మెచ్చుకొనేవారు! ఇప్పుడు చూస్తే కామేశ్వరే ప్రశాంతమైన గృహస్థ జీవితంలో శాంతమూర్తిగా కన్పడుతోంది! ఆమె పవిత్ర శీలమే ఆమెకి ఇంత సోయగాన్ని తెచ్చింది! నేను నిజమైన గృహిణి నుదుట నున్నాను - అన్న గర్వంతో ఆ సౌభాగ్య కుంకుమరేఖ తళతళా మెరుస్తోంది! తన కేముంది? ఒక అవ్యక్తమైన అనుభవంతో తన జీవితానికి మాలిన్యాలు నిండాయి! క్షణికానందంలో తన భాగ్య జీవితం భగ్నమైంది! తను గృహిణి ఎలా అవుతుంది? తన పిల్లాడికి తను తల్లి అయ్యింది. ఇప్పుడు తెలిసీ తెలియని వయసులో వాడికి తాను ఆలంబనగా అంగీకరించక తప్పదు! కాని పెరిగి పెద్దయినాక ఈ సభ్య ప్రపంచంలో వ్యక్తిగా తాను వాడికి ఈయగలిగిన స్థానం ఏమిటి! వ్యక్తిగా ఈ సంఘం వాణ్ణి అంగీకరిస్తుందా! పతిత కన్నకొడుకుని ఎవరు గౌరవిస్తారు? గవర్రాజా! కన్నెమనసులో తీయని ప్రేమతో నా శరీరం నీ కర్పించాను! దానికి ప్రతిగా నీవు నా కిచ్చిన బహుమానం బ్రతుకంతా తీరని అవమానంలో కృంగిపోమనే అభిశాపం కాదా! గవర్రాజా నీకు నేనేమి అపకారం చేసేను? అమ్మా! మా నాన్న ఎక్కడ? నాన్న ఎవరో చెప్పుకోలేని నన్ను ఎందుకు ఈ లోకంలోకి తీసుకవచ్చావు? అని నీ రక్తం పంచుకుపుట్టిన బిడ్డ నన్ను అడుగుతే ఏమి సమాధానం చెప్పను? ఈ ఆలోచనలతోనే అక్కతో సత్రము చేరింది సుభద్ర. వరండాలో వున్న ఒక స్తంభం ఆనుకొని కూర్చుంది. సుభద్ర పిల్లవాడిని ప్రక్కన పడుకోబెట్టుకుంది. కామేశ్వరి తన అత్తగారున్న గదిలోకి వెళ్ళింది.

'ఏమే అమ్మాయ్! వెనక్కు వచ్చావ్!' అంది సీతమ్మ

'నడవలేకపోయేను అత్తా! రోడ్డంతా రాళ్ళూ రప్పలూ గతుకులుగా వుంది వూరు!' అంది కామేశ్వరి.

సీతమ్మ పాలల్లో నానవేసిన అటుకులూ, పంచదారా కలిపివున్న గిన్నె, నాలుగు కొమ్మ అరటిపళ్ళూ ఆ మూల వున్నవి చూపెట్టి 'తీసుకో! కాస్సేపు నడుం వాలుస్తాను!' అంటూ వెంగ పరచుకుని నత్తిగిరి పడుకుంది. రెండు అరటిపళ్ళూ కాసిని అటుకులూ తీసుక వచ్చి సుభద్ర కిచ్చింది కామేశ్వరి!

'దేమిటి అక్కా!' అంది సుభద్ర.

'మా తీర్థయాత్రల్లో ఇదే భోజనం మాకు!' అంది కామేశ్వరి.

'ధన్యురాలివి అక్కా! అందర్ని మెప్పించుతున్నావు! నీ వివాద ఇప్పుడు అందరికీ మంచి అనురాగం కుదిరివుంటుంది!' అంది సుభద్ర.

'ఆఁ! అందరికీ అనురాగం వుంది! నళినికి తప్ప! ఆ పిల్లకి నేను మాతృస్థానం వహించటం ఏమీ నచ్చలేదు! అస్తమానూ ఏవో సూటిమాటలు అంటూ వుంటుంది!' అంది కామేశ్వరి. నళిని పేరెత్తగానే సుభద్రకి ఒళ్ళు జలదరించింది!


'అక్కా! నళినీకుమారే నా జీవితంలో నిప్పులు కురిపించటానికి సిద్ధమయింది! ఆ పిల్ల కూడా గవర్రాజు వెంట తిరుగుతూందిట కాదూ!' అంది సుభద్ర. 'తిరుగుతూనేవుంటుంది! కాని నళినికి గొప్ప సంబంధం చూస్తున్నారు! దాదాపు కుదిరిపోతుంది! యాభయ్‌వేల రూపాయలు కట్నం ఇచ్చి చేస్తారు గాని పెళ్ళి! పెళ్ళి అవగానే ఇద్దరూ విదేశాలకు వెళ్ళిపోతారుట! అందుకనే ఆ పిల్లని యం. ఎ. కోర్సులో జేరిపించలేదు!' అంది కామేశ్వరి.

'నళిని నన్ను ప్రేమించింది! కాని నీకోసం ఆమెని తిరస్కరించాను అని గవర్రాజు నాతో అనేవాడు మొదటి రోజుల్లో! ఇప్పుడేం చేస్తాడో మరి!' అంది సుభద్ర.

పిల్లవాడు లేచి ఏడవటం మొదలెట్టాడు! సుభద్రలానే పచ్చని పసిమి రంగూ, ఒత్తయిన ఉంగరాల జుట్టూ వచ్చాయి వాడికి!

'భద్రా! నీ వీ దాసీపనికి స్వస్తి చెప్పు! ముందు!' అంది పిల్లవాడిని ఒడిలోనికి తీసుకుని జోకొట్టుతూ కామేశ్వరి!

'పిచ్చిఅక్కా! నాలో రక్తమాంసాలు లేవు కనుక ఈ దాసీ పనిఅయినా నాకాశ్రయమిస్తూంది! మునుపటి కళాకాంతులు నాలో వుంటే ఈ గృహస్థులు నాకు ఆశ్రయం ఇస్తారా? అప్పుడు ఇంతకంటే ఘోరాతి ఘోరమయిన వృత్తి అవలంబించాల్సిన అవస్థ వచ్చును నాకు! పురుటి సమయంలో తీవ్రంగా జబ్బు పడ్డాను! రెండు నెలలు పురుడు వెళ్ళేదాకా హాస్పిటల్‌లోనే వున్నాను! ఉచితంగా పిల్లవాడికి పాలూ అవీ హాస్పిటల్‌వాళ్ళే పోసారు! ఏదో ఈ నాలుగునెలల్లు బట్టి ఎల్లాగో అల్లా కాలం నెట్టుకొస్తున్నాను! ఎవరిచేతా తాళి కట్టించుకోకుండానే నేను గృహిణి నయ్యాను! ఎవరి అనురాగ ప్రమోదాలూ నోచుకోకుండానే నేను తల్లి నయ్యాను! ఎవరి వినోద విలాసాలనూ తలుచుకోనక్కర్లేకుండానే ఇప్పుడు దీనురాలైన విధవను అయ్యాను! తల్లీ తండ్రీ అన్నతమ్ములూ, సౌభాగ్యసౌఖ్యాలు గల సోదరీ వున్న నేను ఈరోజు బంధుహీనను ఏకాకినయ్యాను అక్కా! [illegible] దౌర్బల్యానికి ఆవేశానికి అహంభావానికి వశురాలి



న్నైనాను కనుక ఈ హీనస్థితికి వచ్చాను! చరిత్ర హీనన్నైనాను!

అందల మెక్కించ గలిగానని, అధ పాతాళానికి కృంగదోసే ఈ గవ్రరాజ మాటలు ఆనాడు నన్నెంత మోహ పరిచాయో! క్షణాలు స్వర్గతుల్యంగా కనపడేవి అక్కా!' సుభద్రకళ్ళు ఎర్రగా ఉబ్బిపోయేయి! ఏడ్చినా ఆమెకి కన్నీరు రావటంలేదు! ఆమె కన్నుల్లోని నీరు ఏనాడో ఎండిపోయింది!

'అరే! మీరా! ఇల్లా క్రింద చతికిల బడినారేమిటి ఎండగా లేదూ!' అన్న పలకరింపుకి ఉలిక్కిపడింది కామేశ్వరి! ఎదురుగా రామనాథం! వరండాలో బాగా ఎండగావుంది. ఆ ఎండలోనే చతికిలపడి కబుర్లు చెప్పుకుంటున్నారు, అక్క చెల్లెళ్ళు ఇద్దరూనూ!

'మీ రెప్పుడు వచ్చారు!' అతనికి తను చేసిన ఉపకారం ఏమీలేక పోయినా, చనువుగా పలకరించటానికి వెనుకాడని స్నేహభావానికి విచకిత అయ్యింది. కామేశ్వరి!

'ఉదయం వచ్చాను ఇక్కడికి! మీ రెందుకు వచ్చారు? కేశవ్, వచ్చారా!' అన్నాడు రామనాథం.

'వారు రాలేదు! నేనూ మా అత్త గారూ వచ్చాము!' అంది కామేశ్వరి.

'రాత్రికి వుంటారుగా! తప్పకరండి!' అన్నాడు రామనాథం. కామేశ్వరికి సిగ్గు వేసింది! అతని అప్రస్తుత ధోరణికి! మాట్లాడలేదు. కామేశ్వరి!

'వస్తారుగా! తప్పక! క్రింద కోవెల

మరాడ మల్లా

లోనే వుంటాము, ముహూర్తం. అక్కడ్నే!' అన్నాడు రామనాథం. కామేశ్వరి కొంచెం తేరుకుంది!

'అమ్మయ్య! మీ వివాహమా ఈ రోజు! అయితే తప్పక ఉంటాను. అన్నట్లు మాధవ వచ్చారా?' అంది కామేశ్వరి!

'వచ్చాడు! ఏవో పూలకనీ, పళ్ళకనీ బెజవాడ వెళ్ళాడు! సాయంకాలానికి వస్తాడు! అన్నట్లు ఈ అమ్మాయి ఎవరు?' అన్నాడు. రామనాథం!

'మా చెల్లి!' అంది ముక్తసరిగా కామేశ్వరి!

'ఓహో! ఆ రెండు జడల వలాకీపిల్లా! ఎంతలా మారిపోయింది? అయినా, ఇటు వెంపు ఎండలు ఎక్కువ!' అంటూ, రాత్రి తన పెళ్ళికి రావాలని మరోసారి హెచ్చరిస్తూ వెళ్ళిపోయేడు రామనాథం! సుభద్రవద్దనున్న పిల్లవాడిని చూడనేలేదు రామనాథం!

'ఎవరక్కా ఈతను?' అంటూ అడిగింది. సుభద్ర! కామేశ్వరి, రామనాథం తనని పెళ్ళిచూపులకు చూసుకుందుకు రావటందగ్గర్నించీ, మళ్ళీ తనని ప్రేమించానని చెప్పటంవరకూ, అంతా పొల్లు పోకుండా చెప్పింది!

జితేంద్రియురాలివి అక్కా నీవు! రామనాథంలాంటి యువకుడు, నిన్ను అర్థించినా, నీవు ధర్మాన్ని కాలదోయ లేకపోయేవు! నాలాంటిదయితే ఏమి చేసునో! నేను ఆవేశాన్ని అణచుకోలేను! నా అందమే నాకా ఆవేశాన్ని ఇచ్చింది! ఆ ఆవేశమే నన్ను అణగద్రొక్కింది!' అంది సుభద్ర.

'నిన్ను నీవు చిన్నబుచ్చుకోకు భద్రా! కాలం మారింది!

'మునపట్లా పతి అంటూ వేటి ముదతులు మడికట్టుకు కూర్చోవటం లేదు! విద్యార్జనపేర విలాసాల్లో మునిగి తేలుతున్నారు! నీవు తెలిసీ తెలియని తనంలో చేసిన పొరపాటుకి జీవితం అంతా అజ్ఞాతంలో మణిగి పోవాల్సిన అవసరం లేదు! నాతో మా వూరు వచ్చెయ్యి, నీకు సహాయం చేస్తాను! ఏ టైపూ షార్టుహేండు పరీక్షలు పాసైనా నీ వొక వుద్యోగినురాల వవుతావు! నీ పొట్ట నీవు పోషించుకోగలుగుతావు! నీ కొడుకు భవిష్యత్తుకి బంగారు బాట వేయగలుగుతావు!' అంది కామేశ్వరి!

'అంత అదృష్టమా అక్కా! నేను మళ్ళీ మామూలు మనిషిని అవగలనా!' అంది సుభద్ర.


తప్పులు మామూలు మనుష్యులే చేస్తారు భద్రీ! మామూలు మనుష్యులు చేస్తేనే అవి తప్పులవుతాయికూడా! ఉన్నత ధనిక వర్గంవారు, అందమైన ధనవంతమైన మేలి ముసుగుతో ఎన్ని తప్పులు చేసినా అవి ప్రజలదృష్టిలో పడనే పడవు! గొప్పింటి అమ్మాయి, బాయ్‌ఫ్రెండ్స్‌తో కార్లలో ఊరేగినా, ఎవరూ పట్టించుకోరు! పేదింటి అమ్మాయి పెదవి కదిపిందంటే పృథివి దాటిందన్న మాటే! మన ఆర్థిక అంతస్తుల లానే మన తప్పుల అంతరాలు కూడా వున్నాయి! నువ్వు తప్పు చెయ్యి ఒప్పు చెయ్యి! నీవు ధైర్యంగా నీ మనః సాక్షి ముందు నిలబడ గలగాలి! నీ వ్యక్తిత్వాన్ని నీవే తీర్చి దిద్దుకో గలగాలి!' అంది కామేశ్వరి!


లోపల సీతమ్మ లేచిన చప్పుడుఅయ్యింది.

'నేను వెళ్తాను! నీవు ధైర్యంగావుండు!' అంటూ ఒక పచ్చనోటుని చెల్లికిచ్చింది కామేశ్వరి. ఆశ్చర్యపోయింది సుభద్ర!

'అక్కా! నాకు నోటు వద్దు! ఇంత దీనస్థితిలో నేను నోటు మార్చాలంటే నేను ఆ నోటుని ఎక్కడ్నో దొంగిలించా ననుకొంటారు! అనక చిల్లర మార్చి ఇద్దువు గానీలే!' అంటూ ఆ నోటుని కామేశ్వరికే ఇచ్చేసింది సుభద్ర!

(ఇంకా వుంది)





ఏడుపు బాజా!

వసు

సరైన సమయం చూసి అల్లరి పెట్టడం కుర్రాళ్ళ లక్షణం. ఎవరింటి కేనా వెళ్ళినప్పుడో బజారులో నడుస్తున్నప్పుడో పేచీ పెట్టి ఏడుపు ప్రారంభిస్తాడు — నిస్సహాయంగా ఉండిపోయి, తల్లి చచ్చినట్టు తమ మాట వింటుందని వాళ్ళ ఉద్దేశ్యం. ఇంట్లో కూడా అంతే ఏదో పనిమీద ఉన్న తల్లి దృష్టిని ఆకర్షించాలన్నా, తన కిష్టమైన పని ప్రారంభించాలన్నా ఏదో వంకని పేచీ ప్రారంభిస్తారు. నిజానికిదంతా వాళ్ళ ఉనికిని గుర్తించమని గోల పెట్టడమేనని గ్రహించిన తల్లి — తన స్వంతమైన ఓ పద్ధతి కనిపెట్టి వాళ్ళని సముదాయించి, దృష్టి ఇంకో పనిమీదకి మార్పిస్తుంది. ఈ నేర్పు ఎవరికి వారు కనిపెట్టుకోవాలెగాని పై వాళ్ళ పద్ధతులు అమలులోకి తేవడం కుదరని పని.

'వద్దంటే చాలు బాగా విప్పేస్తాడు వెధవాయి' అంది ముద్దుగా బట్టలువేసి బొద్దుగా ఉన్న తన కొడుకుని చూపిస్తూ ఓ స్నేహితురాలు. 'వద్దనడం ఎందుకు కాస్సేపు ఆడుకో నివ్వకూడదా?' అని అడిగాను. 'అసహ్యం నీళ్ళతోటే మట్టి తోటే ఆడతానంటాడు. ఎంతసేపు బాత్ రూములో ఉన్నా తృప్తి తీరదు. మధ్యాహ్నం పూట యిలా నడుం వాల్చడానికి వీలు లేదు వీడితో. పెరట్లో చీపురుతో ఆడ్డం ప్రారంభిస్తాడు' అంది స్నేహితురాలు.

నిజమే ఇంగ్లీషు పత్రికల్లో బొమ్మల్లాగా పిల్లలకి బట్టలువేసి ఎవరొచ్చినా ముద్దుగా చూపాలని తల్లి ఆశపడుతుంది. కాని కుర్రవాడికి కావలసినది ఆడుకుందుకు స్వేచ్ఛ. ఇంట్లో ఉన్నప్పుడేనా హాయిగా పెద్ద పెద్ద సామానుల తోటి ఆడుకోనియ్యాలి. అవి గరిటెలూ గిన్నెలూ అయినంత మాత్రాన నష్టం దేనికి? చిన్నవయస్సులో పిల్లలకి ఆట సామానుల కంటే వాటి మీదనే మోజెక్కువ ఉంటుంది. రెండు డబ్బాలు ఓ గిన్నెడు నీళ్ళు యిచ్చి ఆడుకోమని చూడండి. గంటల తరబడి ఆ నీళ్ళు కొట్టుకుంటూ ఆడుకుంటారు. బిగువుగా బట్టలు వేసేసి కుదుళ్ళలోంచి లాగి జుట్టు బిగకట్టేసి 'ఆడుకో అమ్మా' అంటే ఎలా ఆడుకుంటారు పిల్లలు? ఆడుకుందుకు తగిన బట్టలు వెయ్యాలి. తిరగడానికి స్వేచ్ఛ కావాలి. 'ఒరేయి తిరగబడుతుంది' అనీ 'అది ముట్టుకోకు, అటు వెళ్ళకు.' అంటూ ఆంక్షలు పెట్టడం కంటే విరిగిపోయేవీ పాడైపోయేవీ కుర్రాడికి అందకుండా పెట్టేస్తే సరి. సగం బెడద తీరుతుంది.

ఉట్టినే ఏడ్చే పిల్లలని ఊరుకో పెట్టడానికి వారేం అడిగితే అది యిచ్చేస్తారు. అదీ తప్పే. ఎప్పుడేం కావాలన్నా— ఇదే వజ్రాయుధం ప్రయోగించడం అలవాటు చేసుకుంటాడు. గోల వినిపించుకోకపోతే కొందరు పిల్లలు సర్దుకుని 'మనపప్పులుడకవని' తెలుసుకుంటారు. కొందర్ని మాట మార్చేసి వాళ్ళ దృష్టి యింకోదాని మీద పడేలా చేయవచ్చు. ఇదీ అదీ కాకుండా బజారులో ఏ కొట్టు దగ్గరో సాగిలపడి ఏడుపు ప్రారంభిస్తే ఏం చెయ్యడం? గుంభనగా చంకని వేసుకుని ప్రేక్షకులు లేకుండా చూసి ఏడవనివ్వడమే. అప్పుడు ఇక లాభం లేదని సర్దుకుంటాడు.

అంతేగాని 'కావాలన్నది యివ్వక పోతే ఊరుకోడండీ' అంటూ పక్కింట్లోంచి చదవాలని తెచ్చిన ఏ పత్రికో చింపేయనివ్వడం ఘోరం కదూ?

డాక్టర్ కబుర్లు

అగ్గిపుల్లల తలకాయలు

ఒకసారి పిల్లవాడు అగ్గిపుల్లని [illegible]గా ఆరిపి చూసాడు. వెంటనే అతన్ని ఆసుపత్రికి తీసుకుపోయింది. ఫాస్పరసు విషం, అని ఆమె భయం.

నేడు అగ్గిపుల్లల తలలో వాడే మందు అంత ప్రమాదకరమైనది కాదు. భాస్వరం ఉన్నప్పటికీ, విషం కాని భాస్వర పదార్థాన్ని వాడుతున్నారు. అనేక రకాల పుల్లలకి కాక గీసే భాగం మీదనే భాస్వరం వాడుతున్నారు. అందుకనే అగ్గిపుల్లలు ఎంత [illegible] తలభాగాలు నోటికి తగిలినా [illegible].

అనుమానంగా ఉంటే, డాక్టరు వద్దకు [illegible] లోపల, కొన్ని [illegible]



తా. స్నే. మంచిది

హెచ్. ఎల్. హెర్స్టన్‌హౌస్

([illegible])

న్యాయమేది! అన్యాయమేది!!

రాజేంద్ర



ఆ పొడవానసంల ఒకా ఏడు ఆనలు కురువలేదు. ఆనలు అసలేరు (ఆశ్లేష) కార్తిల ఆనలు కురుత్తె ముసలెద్దు లేంక తేత్తది అని అంటరు. ఇగ అండ్లనే ఆనలు కురువక మండుటెండలు కొడ్తె ఇంకే ముంటది. పోయినేడు గిట్లనే .అయింది. ఈ ఏడన్న ఆనలు కురుత్తయ్యేమోనని రైతులు, పాలేర్లు అనుకున్నారు. ఖూపా ములకంటె గరిసెలనిండ ఇత్తనాలుండె. త్రిజోడీల నిండ పైస ఉండె. మొదాట కొట్టి అటెంక ఆనలు కురువక పోయె వరకల్లా పునాసపంట అంత పాడై పోయింది. మొక్కజొన్న మొలకలు బావిలనే మగ్గిపోయినయి. నారు మళ్లల్ల నీళ్లులేక మలమల మాడిపోయింది. పెసర చేను పూత సగానికంటె ఎక్కువ రాలిపోయింది. అదేం చిత్రమోగని కావాల్ననుకొన్నప్పుడేమొ ఆనరాదు. అద్దన్నప్పుడు అగ్గి అయి కురిసి అంత నాశనం పదారుపాళ్లు చేత్తది.

'బగుమంతుడనెటోడే ఉంటె గిట్ల అన్నాయం ఎందుకు చేత్తడు' అన్నడు గట్టునర్సు పెసరకాయ తినుకుంట.

'కాదురా లోకంల పాపం ఎక్కువై పోతా ఉంటే, గిట్లనే ఆనలు కరువయి, అగ్గికురుత్తది.' పొగాకుకాకు సుట్టల నిప్పుకుక్కుంట అన్నడు కత్తులు.

'ఆఁ! నువ్వు చెప్పింది నిజం' అని అటుజూసి 'ఓ కత్తులు మావా అటు జూడరా, మన జానకిసన్ రావు దొర కండ్లన్ని గంగిమీన్నే ఉన్నయి. ఎప్పుడేం జేత్తడో తెలువదు' అన్నడు గట్టునర్సు ఎండిన పెసరకాయను బుట్టల పోసుకుంట.

'ఆయన కండ్లల్ల పడ్డది ఇదువరకు ఎవ్వతె తప్పిచ్చుకొన్నది సెప్పరాదూ? కని గంగి...' అంట ఆగిండు కత్తులు.

'ఎట్లనయిన సూడుదాని దురదృట్టం. పెండ్లి అవుడు, అయినంక నెలకు అత్త గారింట్ల అడుగు పెట్టుడు, ఆనాడే పెనిమిటి చచ్చుడు అంటె ఎంత ఇది? బగుమంతుడనేవోడె ఉంటె గిట్ల అన్నాయం ఎందుకు చేత్తడు సెప్పుమావా'

'కాదురా గట్టునర్సూ. ఈ గంగి అత్త గారింట్ల అడుగుపెట్టంగనే బజార్ల ఎవ్వలో తుమ్మిండ్రట. అంతకు ముందే రెండురోజులు అయిందట దీని మొగనికి జర మొచ్చి. ఇది పోయిన్నాడు మూడోదినం ఠాప్! ఇంతెందుకంటవు ఆ బామ్మడు పెండ్లి మూర్తం సరిగ్గ చూసి పెట్ట లేదేమొ. శానమందిగిట్లనే అనుకొన్నరు. నచ్చత్రం మంచిదిగాకుంటే గట్లనే అయి తదిగాదు' అన్నడు కత్తులు.

'మరి మన బాలకిసన్‌రావుదొర చిన్న చెల్లె పెండ్లి మూర్తమయితే ఎక్కడి మంచో తెప్పిచ్చిన బొమ్మలతోటే మూర్తం పెట్టిచ్చిరి. పదారు పండుగెంక ముందే ఆమె మొగడు జరిగిపోయె. ఇదేంది మరి. అసలు బగుమంతుడనేటోడు...'

'ఏమొరా, నీ తోటి గెల్వుడు మాకట్టం' అని నడుమనే ఆపిండు కత్తులు.

'అగో అటు సూడు. రంగరాజుతోటి మన దొర ఏందో చెప్తాండు గంగిదిక్కు చూసుకుంట' అన్నడు గట్టునర్సు.

రంగరాజు బాలకిసన్‌రావు దొర వాత (వ్యవసాయం) చేయించుతడు. రంగరాజు దగ్గర అన్ని అవలచ్చనాలున్నయి. రంగరాజు గాలమేసి చాపల పడ్తడు. దొర, రంగరాజు ఇద్దరుగూడి అనుబగిత్తరు.

పెసర చేనుకు జర్రదూరం నుంచి సర్కారు సడకుపోతది. సడకు పక్కన కిసన్‌రావుదొర మామిడితోట ఉంటది మామిడితోట పక్కన పరుపు బండ ఇంక కొన్ని బండరాల్లున్నయి. పరికల్లం, నువ్వులు దులుపుడు, జొన్నకంకులు కొట్టుడు అన్ని ఆ పరుపు బండ మీన్నే చేయించుతడు దొర.

పెసరకాయ కొట్టి పెసల్లు పొలిపిచ్చి రాశిల పోయించిండు రంగరాజు. ఒక్కొక్కతే పెసల్లన్ని రాశిలపోసి రంగరాజు పెట్టిన కొన్ని పెసల్లను గంపలకెత్తుకొని ఊరిమొకం పట్టిండ్రు. ఆనాడు గట్టునర్సు, కత్తులు తప్ప తతిమ్మ పాలేర్లు నువ్వులు అలుక పోయిండ్రు కత్తులు గట్టునర్సులకు రూపాయిచ్చి కల్లుతాగి రమ్మన్నాడు రంగరాజు. ఇద్దరు గూడి తాళ్ళల్లకు పేండ్రు.

అక్కడ మిగిలిపోయినోల్లల్ల ఒక్క చిన్న పొల్ల, గంగి ఉన్నయి గంగి పెంట వాయకొట్టడు అప్పుడే అయిపోయింది. ఆ పొల్లవాయకొట్టి పెసల్లు రంగరాజు కిచ్చింది. పొల్లగంపల దోసెడు పెసల్లు పోసి ఎల్లుమన్నడు రంగరాజు. పొద్దు మూకి శాసనేసయింది. అంత చీకటి పడ్డది.

'రంగరాజు జెప్పనపో ఇక్కన్నుంచి. కత్తులు గట్టునర్సు వస్తారు. నేను ఏసి పంగతి మాస్తాను' అన్నాడు దొర.

'అయ్యో నా గంప ఏది' అని అడిగింది గంగి.

'ఎక్కడ పెట్టినవు చివలన్న తీసుక పోయిండ్రో ఏమొ లేకుంటే నిన్ను గిమ్మతు చెయ్యాల్నని ఏ బండ సాటునన్న దాచిండ్రేమొ' అని నవ్వుకుంట. ఎల్లిపేండు రంగరాజు.

సడకు మీనగప్పుడే ఓలారీ ఎల్లిపేంది. ఆ చెంత అంతా చిమ్మ చీకటి అయిపోయింది. గంగి గంప కోసం ఆబండ ఈబండ సాటున సూత్తాంది.

జర్రదూరాన దొర పాలేర్లు, ఎడ్లు అచ్చె సప్పుడు ఇనత్తాంది. కని దొర మెద డుల ఇంకోటి మెదుల్తాంది.

తాటితోపు దగ్గరినుంచి రాంగా కత్తులు "అప్పుడు మనం రాంగా ఒక్కగంగే ఉన్నది" అన్నడు. 'అహా! బైరి బిడ్డకూడ ఉండె' అన్నాడు గట్టునర్సు. 'ఎవ్వలుంటె ఏంది. జెప్పజెప్పనడువు.' 'మెల్లంగ నడువు చీకటి ఉన్నది. ఈవరకు పాలేర్లకూడ అచ్చిండ్రు కావచ్చు. గంగిఅన్నకూడ ఉంటడు కదాగంగికేం బయం?' అన్నడు గట్టునర్సు 'నిజమే కాదరా' అన్నడు కత్తులు.

గంగి బండబండుకు సూసింది. గంప ఒనిపియ్యలేదు ఇంకో బండదిక్కు పేంది. ఎనుకనించి దొర బుజాలమీద చేతులు ఏసి గట్టిగా నొక్కన్నడు గంగి 'ఛీ! ఛీ!' అను కుంట గుంజుకొన్నది. నెయ్య నడిపిచ్చుకోని ఒక్కదెబ్బ పెట్టింది దొర చెయ్యిమీద. అయినా ఇడుపలేదు. మల్ల అనదగ్గరికి గట్టిగ గుంజుకొన్నడు. గంగినంతా అదిమి పట్టిండు దొర. అంతట్లనే కట్టెతోటి తలమీద ఒక్కదెబ్బ తాకుడుతోటే 'అమ్మా' అనుకుంట కిందపడ్డడు దొర.

* * *

'అరె! కిందపడ్డము' అన్నడు ఒకడు. తక్కినోల్లు అందరు లేచి ఉరికిండ్రు. బగ్గ కల్లు తాగిన నిషాల కొండడు మాత్రం లేచి ఉరుక లేదు. 'కిందపడ్తే ఏంది మీన పడ్తే ఏంది?' అనుకుంట నవ్వుడు మొదలు పెట్టిండు.

తాటిచెట్టు సగం నుంచి గుదిలెగి గొల్లు జారి కిందపడ్డ భూములు గౌడును పట్టు కొచ్చి కల్లుమండువా దగ్గర పడుకో బెట్టిండ్రు. ఊల్లెకురికి కొందరు కోడి గుడ్లు, కోడిపుంజు తెచ్చిండ్రు. భూములు గౌడుకు గుడ్లుతాగిచ్చి, కోడిపుంజు చుట్టు తింపి తాటితోపు మైసమ్మకని కల్లునంచి మొక్కిండ్రు.

'ఈ గౌండ్ల పని కట్టమే' అన్నడు ఒకడు.

'కట్టంకాదేమరి. గౌడు తాడిచెట్టు ఎక్కి దిగి యింటికొచ్చెదాకా గౌడు పెండ్లాం ముండ అని ఎందుకన్నరు' అన్నడు ఇంకో గడు.

'ఔ మరి తాడిచెట్టు ఎక్కుడు ఎంత పమానమైన పని' అన్నడు ఇంకోగడు.

భూమ గౌడు కింద పడ్డసంగతి తెలువం గనే తక్కిన గౌండ్లందరూ ఉరికొచ్చిన్రు.

'ఎంత అన్నాయిం జరిగిపాయె' నన్నడు ఓ ముసలిగౌడు.

'అన్నాయం అంటె ఏంది నాయం అంటే ఏంది. నాకు జరచెప్పు' అన్నడు తూలుకుంట కొండడు.

కొండడంటె అందరికీ బయం, బక్తి. కొండని ఆకారం సగానికే సాలు మాటాడేది లేదు. పొల్లగాడు పిదాత జాత్తె ఏడుత్తాడు. ఏశెశ పొల్లగానికి కొండడిపేరు చెప్తె దాగుంటడు.

'పెళ్ళాంగాన కల్లుల పేడమ్ముందు నీల్లు కలిపితే నాయమా? మనుషులను దోసు కునే పిట్ట ఒక్కదెబ్బ తాకితే ఏందీ?' అన్నడు కొండడు నేలనేసుకుంట.

'మరి నువ్వ పాల్లల్ల నీలు కలిపి అమ్మితే నాకి?' అని అంగడి మనుకున్నడు ముసలి గౌడు, కని కొండని మూసె పైకిరాలేదు మాటలు.

కొండనికి మూడు బర్రెలున్నయి. పాలు అమ్ముతడు. బర్రెలు ఇశ్వర్రావు దొర కంచెలనే మేత్తయి, మరి కొండడు ఇశ్వర్రావుదొర పాలేరాయె.

'ఇంతక్కు ఓకాడ నాయం ఇంకోకాడ అన్నాయిం అయితాంది. మన జిల్లాలల్ల కల్లుతాగితే తప్పలేదు. అదే మన ఊరికి అచ్చిండ్రు సూడు గుంటూరు, బెజ్జవాడ నుంచి. వాళ్ల దిక్కు తాగితె తప్పట. జైల్ల పెడ్తరట. మరి వాళ్లది మనది ఒక్కటే తెలుగుదేశం అట. ఈడనాయం, ఆడ అన్నాయం. ఏం చెప్తవు ముసలిగౌడా?' అని అహ్హాహ్హా అంట నవ్విండు.

'బాగాతాగిండు, ఏమే మొనదుదుతునాడు' అనుకున్నాడు ముసలి గౌడు.

నాయమేది?...

కని తాగినోల్లు శానామంది నిజం సంగతులే మాట్లాడుతరు. ఒక్కటేందంటే వాళ్లు మాట్లాడే ఓసంగతికి ఇంకోదానికి పొంతన ఉండది అంతే!

భఘామగాడుకు తెలివచ్చింది. అందరు లోలోపల దేవుణ్ని యాది చేసుకున్రు. మైసమ్మ తల్లికి మల్లి మొక్కిన్రు.

కొండడు తూలుకుంట ఊరిదిక్కు నడిచిండు. పొద్దు అప్పటికే తల్లికడుపుల పడ్డది. పాలేర్లు, నాగండ్లు, గొడ్లు గోదయింటికి చేరుతాండ్రు.

చింతచెట్టుమీద గుడ్డికొంగలు మాలోల్లి చేత్తాన్నయి. చింతచెట్టుమీద గంట కట్టిండ్రు. దాన్ని కిందినుంచే తాడుతోటి గుంజితే గంట గనగన మంటది. కొండని కొడుకు ఏడేండ్లోడు తాడు గుంజితే కొంగలు ఇంకింత లొల్లి చేత్తన్నయి.

'గంగీ' అంట ఒక్క కీకేసిండు కొండడు.

గుడిసె ఎనుక ఉన్న గంగి పెయ్యి ఒక్కసారి ఒనికింది. తాగి అచ్చినప్పుడల్ల కొండడు గంగిని కొట్టుడు అలవాటు. గుడిసె ఎనుక బాయిదగ్గర జామచెట్టు దగ్గర కల్లి నిల్సున్నది గజగజ ఒనుక్కుంట.

కొండడు గుడిసె తడికెకున్న కంకబద్దను తీసి

'ఏహె మాట్లాడదేందా' అనుకుంట లోపలికి పోయిండు.

రెండుపక్కల ఉన్న గుడిసెలల్లనుంచి ఆడోల్లు చూత్తానే ఉన్నారు. ఆల్లకిది రోజు జూసే బాగోతమేనాయిరి.

బుసలు కొట్టుకుంట కొండడు కంకబద్ద తీసి ఒక్కటి పెట్టాడు.

గంగి 'అమ్మో' అంట కేకేసింది.

కిందపడి గిలగిల తన్నుకొన్నది.

* * *

కిందపడి గిలగిల తన్నుకొన్నది.

'అయ్యో! పాపం చచ్చిపోయిందా'

'ఎంతపని అయిపాయె'

'నీల్లు తీసుకొసిరాండ్రి' అంట జనం అంత జమ అయిండ్రు.

అటునుంచి సైకిలుమోటరు ఇటునుంచి లారీ వచ్చేవరకల్లా నడసుదాటే ముసల్ది గాబరాల కింద పడ్డది.

లారీ నంతదూరంలనే పెద్ద కేక పెట్టిచ్చి ఆపి కిందికి దిగిండు గనేసు. ఎనుకనుంచి లారీతోటి ఉండే కీనరు కిట్టయ్య దిగిండు.

'ఈసరయ్యా నీల్లు తీసుకరా' అంట కీకేసిండు గనేసు.

కిట్టయ్య పొయ్యి ఈసరయ్య ఓటల్ల నీల్లు తెచ్చిండు. ముసలిదాన్ని సడకు పక్కన చెట్టుకింద పండబెట్టి మొకం మీద నీల్లు చల్లిండు గనేసు. తలివాన్ల జనం అటు యిటు తిరుగుతాండ్రు. ఏం జేయాల్నో తోసలేదు. వట్టిగ కీకలు పెడ్తాండ్రు.

జాస్సేపటికి ముసలిదానికి తెలివచ్చింది. ఈసరయ్య ఓటలుకు తీసుక పోయిండ్రు. అన్నం తినమన్నడు గనేసు.

'ఇంటిదగ్గర మనవడున్నడు. చిన్న పొల్లగాడు. కొడుకు ఊరికి పోయిండు. ఈ బియ్యం రేషను దుకాణంల కొనుక్కొచ్చే వరకల్లా గింత పొద్దెక్కింది. నేనెల్లిపోత, బిడ్డ. అన్నంవద్దు నాకు' అంట రెండు చేతులు మీదికెత్తి మొక్కింది గనేసుకు.

'అన్నం తీసుకపో అవ్వా గింత ఎండల ఎప్పుడు పోతవు, ఎప్పుడు వండుకుంటవు. నీ మనవని కోసమున్న పట్టుకుపో' అన్నడు గనేసు.

ఈసరయ్యతో చెప్పి అన్నం పెట్టిచ్చి పంపిండు గనేసు ముసలిదాన్ని.


'సతంత్రం రాంగనే ఏం లాబం. సరిగ్గ అన్నం దొరక్కపాయె' అన్నడు గనేసు పొయ్యే ముసలిదాన్ని జూసుకుంట.

'సతంత్రమేమొ గని ఇయ్యాల కొద్దిగైతే నువ్వు ఆ ముసలిదానికి టక్కరిచ్చెటోనివే పో' అన్నడు ఈసరయ్య.

'లారీ టక్కరు వేసెటోల్లకు పెట్టలేదు. ఇంకముందు కాదు. టక్కరుపెట్టిన అంటె నేను అప్పుడే సావాలె. అంతే' అన్నాడు గనేసు.

'ఆఁ! ఆమాట అనకు ఎప్పుడు ఏమయితదో మనకేం ఎరుక' అన్నాడు ఈసరయ్య.

ఈసరయ్య గిరెపెల్లి స్టేజి దగ్గర రెండేండ్లకింద చిన్న 'చా' అమ్మే పాక కట్టిచ్చిండు. ఏడాది అయిపోంగనే బజ్జీలు, పూరీలు, పకోడీ అమ్ముడు మొదలు పెట్టిండు, మూడునెల్లనుంచి అన్నం కూడ పెడ్తాండు. సూత్తుండంగ ఈసరయ్య



అంతోడు అయిందా.


'ఆకలిగ ఉన్నది ఏదన్న ఫలారం తీసుక రా' అన్నాడు రేశు.

'ఫలారం తింటె ఆకలిపోదా అన్నం తిను' అన్నడు ఈసరయ్య.

'అన్నం! అన్నం తిని తిని యాష్ట కొచ్చింది.'

'ఓరిరి! బియ్యమే దొరుకుతలేదంటె అన్నం తినుడు యాష్టకొచ్చినాది' అని గిండు ఈసరయ్య నవ్వుకుంట.

'లేకపోతె ఏంది? ఆ పొడు ముక్కపోయినా బియ్యం మనకు పోసిరి రేషను దుకానపోల్లు. దొరలకు మంచి మంచి బియ్యమాయె. మద్రాసుకు, కేరళకు మంచి బియ్యం పంపిత్తాండ్రు. మనకేము ఆ ముక్కి



ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో మహిళలు

ఆరోగ్య సౌభాగ్యములకు ఆధారపడునది లోధ్ర

66 సంవత్సరముల పైగా ప్రసిద్ధినొందినది



కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ - సికిందరాబాదు - మదురై.
బరహంపురం - బెంగుళూరు

3 నెలలు ఉచిత బహుమతి



స్త్రీలకు అందాన్నిచ్చే [illegible] పరిణామకొత్త [illegible] నమూనాలలోను రంగులలోను [illegible] బుటుప్పులగిరట్ల [illegible] పెద్ద సైజులో [illegible] మను. 1 [illegible] 1 [illegible] రు. 20లు; 3 కి రు. 28లు; 4 రు. 36/- [illegible] మీ అడ్రసును [illegible] పంపెదము.

ARVIND AGENCIES (APW-22)
P. B. 1408, Delhi-6.

రు. 20/-లకు ట్రాన్సిస్టర్



మిక్కిలి చవకైన ధరలలో [illegible] టిన్ [illegible] రు. 20/-లకే [illegible] కొత్త ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టరును పొందండి. [illegible] ఇంగ్లీషులో వ్రాయండి.

CEYLON TRADERS
(WAP-22)
Post Box 1257, DELHI-6.

నాయమేది?...

పోయిన బియ్యంకూడ సరిగ్గా దొరుకత లేవాయె. పట్నంల మంచి బిర్యాని బియ్యం తినుకుంట ఉండే ఆ మంత్రులకేం తెలు స్తది మన సంగతి. రేషను దుకానమోల్లు మంచి బియ్యం మీ అసుంటి షావుకార్లకు అమ్మిరి. ఆటు వాడు బతికె. ఇటు మీరు బతికితిరి. నడుమ మావని గోవిందా' అన్నడు గనేసు. అక్కడున్న ఇద్దరు ముగ్గురు 'నిజం నిజం' అని విచిత్రంగ గనేసు దిక్కు చూసింద్రు.

'పూరి తీసుకరా' అడిగిండు గనేసు.

'పూరి! పూరెక్కడిది. పోదాం అమరి హోటు' అని నవ్వ్యిండు ఈసరయ్య.

'మొన్నసారి యిటచ్చినప్పుడు పూరి యిస్తివి గద' అన్నడు గనేసు.

'ఆ అది...' అంట ఆగి పెండు ఈసరయ్య.

'తెలిసిందిలే, బ్లాకుల పట్టుకచ్చిన పిండిదాలె గోదుమలు, పోనీ ఇంకే మున్నయి' అంట నవ్వుకుంట అడిగిండు గనేసు.

ఈసరయ్య నొసలు ముడుసుకొన్నడు. [illegible] చెప్పకేస్తి, తానే నవ్వి తెమ్ముకొని 'ఇయ్యాల' మటన ఉన్నది, అన్నమే తినరాదు గనేసు' అడిగిండు.

'మరి అప్పట్నుంచి ఎందుకు చెప్పలేదు. ఆరే! రెండు సింగల్ ప్లేటు' అని ఆడెచ్చిండు గనేసు.

అన్నం తినుకుంట గనేసు అడిగిండు, 'ఏం ఈసరయ్యా, హోటలు ఎట్ల నడుస్తాంది. సంపాదన ఎట్లున్నది' అని.

'ఏమున్నది. నువ్వు లారీ నడిపిచ్చి లాబం ఎట్ల తీత్తాన్నవో అట్లనే నేను.' అన్నడు ఈసరయ్య.

'ఈసరయ్యా, నువ్వన్నది నామెదడు కెక్కలేంది. కని నేను పట్టె డ్రైవరునే. అసుంటి పని నాకు తెలువది. చెప్పినా నమ్మవు కావచ్చు, నా కత నీకు పూర్తిగా తెలువది. నాయం కోసం నేను పాలేరు పని ఇడిచిపెట్టిన. అన్నాయం జూసి ఊరు ఒదిలి పెట్టిన తెలిసిందా' అంట ఆగిండు గనేసు.

ఈసరయ్య అదో తీరుగ సూసిండు గనేసును.

'మూడేండ్ల కింద పెనరవేను ఏరే కాలంల నేను మా ఊరి దొరను కొట్టిన, అందుకు కారణం ఉన్నది. ఒక ఆడదాని మానం పొయ్యే చీకటి పొద్దు. ఆ ఆడది నాకు చెల్లెలు. ఇంతకన్న ఎక్కువేం చెప్పాలె. తర్వాతినుంచి ఆ దొరకు పాలేరుగ ఉండనని చెప్పి మానుకున్న. నన్ను చంపె తందుకు, మా చెల్లెకోసం, ఇంక ఎన్నో కుట్రలు పన్నింద్రు. కేసుకు మా గుడిసెను కాలపెట్టింద్రు. ఇగ అక్కడ బతుకు తెరువుండదని చెల్లెను తాతను వెంట బెట్టుకొని బస్తీకెల్లి పోయిన. లారీ డ్రైవరు నయిన. తెలిసిందా ఈసరయ్యా.'

'మొగడుపొయ్యి ఈ దొచ్చిన పిల్ల నా చెల్లె. దానికి [illegible] సమ్మంధం చూసిన. పెండ్లి చేసిన సంగతి నీకు తెల్వదే గద' అని లేచి చెయ్యి కడుక్కున్నడు గనేసు.

ఈసరయ్య తుమ్ము తుమ్మి 'కిల్లీ దాన్నా' అన్నడు.

పాక చూరుల బల్లి పలికింది.

'సచ్చం, చూసినవా' అన్నడు గనేసు.

ఈసరయ్య 'చ్. చ్. చ్.' అన్నడు.

రెండు సింగల్ 'చా' చెప్పిండు గనేసు.

ఈసరయ్య 'చా' తీసుకొచ్చి 'మీ చెల్లె సంసారం ఎట్లున్నది' అని అడిగిండు.

'దాని సంసారానికేంది బేషుగ్గ ఉన్నది. మా బావ కొండయ్యంటె ఊరంత హడలు. ఆ ఆకారమే బీకరంగ ఉంటది. దొర లందరికి మా బావంటె ఎక్కడలేని బయం. ఒక్క ఇశ్వ్రాపుదొర ఆవులె మంచోడట. ఆయనకే పాలేరుగ ఉన్నడు. ఇంతెందుకు ఈసరయ్యా, దొరలంటె అందరు పాడోల్లుంటరని నేనన. ఇశ్వ్రాపు మంటోల్లుంటరు, కని తక్కువ.' అన్నాడు గనేసు.

'కని కొండడు పెండ్లాన్ని బాగకొడ్తడు అని చెప్పుతరుగద. అట్ల. కొడ్తె మొదటి పెండ్లాం శానరోజులు పండి సచ్చిపోయిందంటరు గద మా ఊల్లె.' అన్నాడు ఈసరయ్య.

'అంత అబద్ధం ఈసరయ్యా. ఒకటి ఉంటె పది చెప్పుతరు మన ఊల్లల్ల. ఏదీ బస్తీలకెల్లి సూడు, ఎవ్వని పనివాడె సూసుకుంటడు—కొండయ్య బావ మొదటి పెండ్లాం, చచ్చిపోయిందంటె దానికి

కారణం, నువ్వు చెప్పిందేం కాదు. ఆమెకో మొండిరోగము ఉండేది. కడుపులో నొప్పి, దానిలోనే చచ్చిపోయిందని చెప్తరు కొందరు.'

'అయినా పెండ్లాలను కొట్టే మొగలు లేరంటవా?' అని అడిగిండు ఈసరయ్య.

'ఉండరెందుకు. బస్తీలో మా గుడిసె దగ్గరనే ఓ చిన్న డాబా యింట్ల ఉంటరు. ఆమె హైస్కూల్ల పంతులమ్మ. మొగడు ఏదో ఆఫీసుల పని. బాగా చదువుకున్నోడే. దాని ఏం లాబం. వారానికోసారి అన్నా కొడ్తడు. ఆమె పాపం ఎంతో మంచిది. కిక్కురు మనది. ఎంత సదువుకున్నా పెండ్లాన్ని కొట్టెటోడు ఆడు మనిషి కాదు. పసువుకంటె కడ హీనం' అన్నాడు గవేసు.

మల్ల 'మొన్నపోయిన సారి చెల్లె ఊరికి పోలేదు. ఈ సారి కొబ్బరి కాయల నక్కడ దింపి ఇనుప సలాక తీసుకరావాలె. అచ్చేటప్పుడు చెల్లెను జూడాలె. అచ్చే పండుక్కి తీసుకపోయి కొత్తచీరె పెట్టాలె నని ఉన్నది' అన్నడు. కండ్లల్ల నీల్లు తిరిగినయి.

ఈసరయ్యా చెప్తుకుంటే గొప్పకాదు గని మా తలిదండ్రులు పోయిన కాన్నుంచి మా చెల్లెను పువ్వుల్ల పెట్టి పెంచిన. దాని దురదృష్టం. మొగడు పోయినంక మల్లబొట్టు పెట్టిచ్చిన. నా చెల్లెను చిన్నప్పుడోసారి కొట్టితె గిలగిల తన్ను కొన్నది కిందపడి. దానికి దెబ్బంటే పానం పోయినట్టే. ఇప్పుడు నువ్వు అట్ల చెప్పి నందుకు అంటున్న గని మా కొండయ్య బానే కొడ్తె ఎప్పుడో నా దగ్గరికి ఉరికొచ్చేది' అన్నాడు గవేసు.

'అదివాదు గవేసు. మా ఊల్లె అను కొంగ ఇంట పేను మాత్రం సూసిన్నా ఏమన్నానా' అన్నాడు. ఈసరయ్య

కునుకుతీత్తున్న కీనరు కిట్టయ్యను లేపుకుంట 'అట్ల మా బావే కొడ్తె మా గంగి ఈ పాటికి ఉరేసుకు సచ్చేది తెలుసా ఈసరయ్యా' అంట లేచిండు గవేసు.

* * *

'ఉరేసుకు సచ్చింది'

'అయ్యయ్యో! ఎంతపని చేసింది'

'పోయిందే మంచిదయింది. పాపం, కొండోడ్ని నుంచి ఆ దెబ్బలకు ఎట్ల ఓర్చిందో.'

'అయ్యో తల్లీ! దొరల యిండ్లల్ల పుట్టెదానివి ఈడికి అచ్చి సచ్చినవా తల్లీ' అంట ఆడోల్లు, మొగోల్లు, పిల్లలు ముసలోల్లు కొండని గుడిసె దగ్గరికి పోయిండ్రు.

'గంగమ్మ తల్లీ! ఇంక బతికినట్టే ఉన్నవు గదా అయ్యో బిడ్డ నూరేండ్లు నిండినయా' అంట ఏడ్చింది పక్కింటి ముసలమ్మ.

పొద్దు పొడిచేవరకల్లా గంగి ఉరేసుకు సచ్చిందని ఊరంతా తెలిసింది.

కొండడు ఎల్లి ఇస్త్రాలావు దొర కాల్లు పట్టుకొన్నడు.

ఆనాడు ఊరంతా కొండని గుడిసెదగ్గర జమ అయిండ్రు.

రెండు జాములకు పోలీసు అమీను, జవాన్లు దిగిండ్రు.

పంచనామాకు బస్తీకి తీసికెల్లాలన్నరు. ఇస్త్రాలావు ఎంతో చెప్పి చూసిండు అక్కడికి తీసుకపోవు డెందుకన్నడు. ఎవ్వలమీద అనుమానం లేదని కొండనితో చెప్పిచ్చిండు.

అయినా ఆ అమీను పాట్ ఇనలేదు. శవాన్ని బస్తీకి తీసుకపోయి పరీక్ష చేయించాలె నన్నాడు.

పోలీసులతోనె ఇస్త్రాలావుదొర, కొండడు బస్తీకి పోయిండ్రు.

పొద్దు మూకేవరకల్లా గవేసు లారీల కొబ్బరికాయలు దింపి ఇనుప సలాకా ఏసు కొని అచ్చి సడకు పక్కన లారీ ఆపిండు. కీనరు కిట్టయ్య నక్కడే ఉండుమని ఊరి దిక్కు కొద్ది దూరం నడిచిండో లేదో తొవ్వల ఒగలు ఎదురై గవేసుతో జరిగిన సంగతి చెప్పిండు.


'గంగమ్మ తల్లీ' అంట పెద్ద కేక సిండు.

'ఎక్కడున్నది నా తల్లి...అయ్యో...' కంట ఒక్కటె ఏడ్పుడు. బస్తీకి తీసుక పోయినారని చెప్పిండా మనిషి.

ఉరికొచ్చి లారీల దునికిండు గవేసు. కండ్లపొంటి నీల్లు ధారలు కారుతున్నయి. వాతి అంత పగులుతాంది. కనుమసకైంది. లారీ లైటు ఏసిండు. లారీ జోరుగా పోతాంది. ముందట ఏమున్నదో ఏమో? పెండ్లల్ల నీల్లు, మెదడుల ఉరేసుకున్నట్టు గంగ...

గ్రొరెపెల్లి ఈసరయ్య హోటలు దాటి పోంది. దుకానాల లైట్లు, మనుసులు ఉన్నరు. అది గవేసు ఊరిదగ్గర. బాల కిషన్‌రావుదొర మామిడితోట దగ్గర. గవేసు అటు ఒచ్చేటప్పుడు అక్కడ దొర, రంగ రాజు పాలేర్లు కనిపిచ్చిండ్రు. చెట్లతీర్త్రం ఇప్పిండ్రు. గొర్రెపిల్ల తెసుదిచ్చి కల్లు కుండలు లేత్తయి. ప్రతిసాలు జరిగేదిది. గవేసుకు తెలుసు.

పని యిప్పుడు గవేసు ఏరే లోకంల ఉన్నడాయె.



కందీలులు, పెట్రొమాక్సు లైట్లు, ఆ ఎలుగుల అటు యిటు తిరిగేటోల్లు, సడకుమీద ఎవడో గరిడీ సాము చేసే టోడు—అంతా గజిబిజిగ ఉన్నరు జనం. ఈలలు, కేకలు, అరుపులు — ఇవన్నీ గనేసు కు ఇంకా లేవు. పక్కన కూకున్న కిట్టయ్య 'అయ్యో! అయ్యో!' అని అరుత్తనే ఉన్నడు. లారీ సడకు కిందికి పోనే పోయింది.

'అయ్యో అయ్యో, సచ్చె సచ్చె' అన్న కేకలు,

'పట్టుకోండ్రా డ్రైవరును పట్టు కోండి' అన్న అరుపులతోటి గనేసు ఈ లోకంల పడ్డడు.

అటు జూసేవరకల్లా లారీకింద నుగ్గయి పోయి కొట్టుకుంటాండు డొకడు.

'రంగరాజు పాపం సచ్చిపోయినట్టే' అని కేకేసిండొకడు.

'డ్రైవరును పట్టుకోండి' అని అందరు గనేసు దిక్కు చూపిండు.

రంగరాజు సచ్చినా ఇంకెవడు సచ్చినా తనను మాత్రం ఈ చనంలోపలనే సంపు తరు అనుకొని గనేసు చీకట్ల ఉరికిండు. ఎంట పదిమంది పడ్డరు. కని ఎవ్వలకూ గనేసు అందలేదు.

జీనదు కిట్టయ్యను చెట్టుకు కట్టే సిండు.

రంగరాజును బస్తీ అసుపత్రికి తీసుక పోదామనుకున్నరు. బతికే ఆశలేదు అని ఇంకొందరన్నరు నడిరేతిరి రంగరాజు పానం పోయింది.

* * *

'పానం పోలేదు; బతికే ఉన్నడు' అన్న డొక ముసలోడు పక్క గుడిసె ముసలమ్మె గనేసు తాత కనకయ్య నోటిదగ్గర తులసీ తీర్తం పట్టుకొని కూకున్నది. కనకయ్య కండ్లు తెరిచెవరకల్లా ఆ క్క డు న్నో ల్లందరు ఒక్కసారి గట్టిగ మొన తీసు కొన్నారు.

అది అంత పెద్ద బస్తీకాదు. గంగమ్మ చావు శానమందికి తెలిసింది. ఈ గుడిసె పెద్ద లందరు కనకయ్యకు చెప్పాల్నా వద్దా అని తటపటాయించిండ్రు. ముస లోడు ఈ సంగతి ఇనంగనే గుండె ఆగి పోద్దేమో అనుకొని చెప్పొద్దనుకున్నరు. కని వయసు పిల్లగా డొకడు జెప్ప జెప్ప అచ్చి ఈ సంగతి చెప్పేవరకల్లా కనకయ్య గుండె ఆగినంత పనిచేసింది. గుడిసెలనుంచి లగెత్తుకొచ్చిండ్రు.

కనకయ్య మాత్రం సావలేదు. కండ్ల పొంటి నీల్లు సన్నంగ కారవట్టినయి.

పదిరోజుల లోపలనే గనేసును పోలీసులు పట్టుకొన్నరు.

బాలకిసన్‌రావుదొర కేసు నడిపిచ్చిండు.

బాలకిసన్‌రావుదొర వున్యాన కచ్చీర్ల కొసకు తీర్పిచ్చిండ్రు.

గనేసు ముందు దొరను పట్టిగానే కొట్టిండని, తన గుడిసె కాలిపోతే అది రంగరాజు పనే అని రంగరాజును సంపే టందుకు పయత్నం చేసిండని, మద్య మద్యన ఎన్నోసార్లు దొరను, రంగరాజును సంపేందుకు పయత్నంచేసి కొసకు లారీ టక్కరు అనే పేరుమీద రంగరాజును సంపిండని, మీసమెత్తుల దొర తప్పిపోయిం డని, రంగరాజును సంపి వెంటనే పారి పోయిండని అందుకు శిచ్చ—పెద్ద శిక్ష ఏసిండ్రు.

గనేసు ఏం మాట్లాడలేదు. కండ్లనుంచి రెండు సుక్కలు రాలినయి. అండ్ల ఎన్ని వెయ్యిల కోట్ల ఆలోశన్లు ఉన్నయో బగమంతునికే తెలువాలె.

సరిగ్గ అదే తారీఖున ఇక్కడలావు దొర వున్యాన కొండన్ని ఇడుదల చేసిండ్రు.

గంగి శవాన్ని పరీచ్చ చేసినంక దెబ్బ లున్నట్టు డాక్టర్ చెప్పుడుతోటే కొండన్ని పోలీసులు పట్టుకొన్నరు.

గంగి ఉరిపెట్టుకొన్నది కొండడు కొట్టిన దెబ్బలకుగాదు, అంతకు ముందు దానికి ఒక రోగము ఉండేది. ఆ బాధకు ఆగలేక ఉరేసుకు సచ్చింది. కొండనిది తప్పేమీలేదు అని తీర్పు చెప్పిండు.

బాలకిసన్‌రావుదొర వరిపాలం కోతలు పట్టిండ్రు.



ఒడ్డుమీన కూకున్న గట్టు నర్సు 'కచ్చీరుకు ఒక్క చెవ్వులు తప్ప కండ్లు ఉండయి. ఏమంటవు మావా' అడిగిండు.

'ఏమనాలె అందరు అవేది అనుకోవేది గదేనాయె' నన్నడు కత్తులు.

'కొండడు గంగిని సంపిండు కని గనేసు రంగరాజును సంపాల్నని సంపలేదు ఏవంటవు' అడిగిండు గట్టు నర్సు.

'గంగి ఉరేసుకున్నది అని అందరు చెప్పుకుంటే నువ్వేమో కొండడు సంపిం డంట వేందిరా. రంగరాజును సంపాల్నని సంపినా సంపవచ్చు గదా గనేసుకు ఏమకటి పగ ఉండనే ఉన్నదాయె' నన్నడు కత్తులు.

'నువ్వు కొద్దిగ తెలివిమంతుడవను కున్న కత్తులు మావా—కొండడు రోజు కొట్టే దెబ్బలకు గంగిగాని రొండేండ్లు సంసారం చేసింది గని ఇంకొగల్లు అయితే ఎన్నడో సచ్చేది. లేకుంటే అన్నీ ఇడిచి పెట్టేదని మా మేనమరదలు చెప్పింది— నేను చెప్త ఇను. కొండని వలాన గంగి సచ్చింది. గంగి ఆలోచన్లపడి లారి నడిపే నందుకు రంగరాజు సచ్చిండు. రంగరాజును గనేసే సంపిండని మన దొర వున్యాన గనేసుకా శిచ్చేసిండ్రు. అక్కడ బస్తీల గనేసు తాత ఒక్కడు ఎట్ల ఉన్నడో, సచ్చిండో మనకు తెలువది. ఇన్నిటికి కారణం కొండడు. కని ఆనివిగాన్నే ఈగ వాలలేదు. ఏ పాపం ఎరుగని గంగి, గనేసు కేమొగా శిచ్చా? బగమంతుడనే టోడే ఉంటె గిట్ల అన్యాయం ఎందుకు చేత్తడు.' అన్నడు గట్టు నర్సు మొగులు దిక్కు సూసుకుంట.

'ఇంతకు నువ్వేమంటవు కచ్చీరు కొండనికైనా గనేసు మీనైన్నా చెప్పింది నాయమంటవా అన్నాయమా?' అడిగిండు కత్తులు జెకుముకి కొట్టుకుంట.

'అదేకద మావా, నాకు తెలువంది. నాయమంటే ఏందో అన్నాయం అంటే ఏందో' అన్నడు గట్టు నర్సు.

ముండ్లకంపను ఓ దగ్గర కుప్పచేసి నిప్పంటిచ్చిండు కత్తులు. ముండ్లకంప తోటే పసువులు తినే ఎండిన వరిగడ్డి పోసలు కలిసి అంతెత్తు మండినయి. గడ్డి పోసలు నుసి అయినయి. ముండ్లుమాత్రం మాడిపోయి అట్లనే ఉన్నయి. ●

మల్లన్నమంత్రి ఒకప్పుడు వేటకు వెళ్ళాడు. పశ్చిమదేశపు రాజు సైనికులు అడవిలో మల్లన్నమంత్రిని ఆకస్మికంగా ముట్టడించి బంధించివేశారు. పశ్చిమదేశపురాజు తమ కోటలోని ఒక భవనంలో మల్లన్నమంత్రిని ఉంచి, దానికి కట్టుదిట్టమైన కాపలాను యేర్పాటుచేశాడు.

మల్లన్నమంత్రిని ఉంచిన భవనాన్ని ఆనుకొని ఒకనది ప్రవహిస్తూ ఉంది. ఆ నది వైపుకు మల్లన్నమంత్రిని ఉంచిన గదికి ఒక కిటికీ ఉంది. మల్లన్నమంత్రి ఆ కిటికీవద్ద కూర్చొని నదివైపు చూస్తూ కాలం గడిపేవాడు. మల్లన్నమంత్రి ఉన్న భవనానికి రాత్రింబగళ్లు కాపలా ఉండడం వలన అక్కడినుంచి తప్పించుకొనడం కష్టం.

మూడు, నాలుగురోజులు అయిన తరువాత మల్లన్నమంత్రి రాత్రిపూట తాను చదువుకోవడానికిగాను ఒక దీపం కావాలని కోరాడు. రాజభటులు ఒక ప్రమిద, వత్తి, నూనె మల్లన్నమంత్రికి యిచ్చారు. వాటితో దీపాన్ని ఉంచి మల్లన్నమంత్రి రాత్రిపూట చదువుకొనేవాడు.


మళ్ళా మూడురోజులకు, తనకు పళ్ళు నొప్పిగా ఉన్నాయనీ, అందుచేత తాను దేనినీ త్రాగలేకపోతున్నాననీ పశ్చిమదేశపురాజుకు కబురంపించాడు మల్లన్నమంత్రి. రాజవైద్యుని సలహాప్రకారం, పశ్చిమదేశపురాజు ఒక సన్నటి వెండిగొట్టాన్ని తయారుచేయించి మల్లన్నమంత్రికి పంపించాడు. మల్లన్నమంత్రి ఆ వెండి గొట్టంతో పళ్ళకు తగలకుండా నీటిని లోపలకు పీల్చుకొనేవాడు.



రాత్రిపూట మల్లన్నమంత్రి దీపాన్ని నదివైపుఉన్న కిటికీలో ఉంచి చదువుకొంటున్నట్లుగా నటించేవాడు. తనకు యిచ్చిన వెండిగొట్టాన్ని నోట్లో ఉంచుకొని దానితో దీపాన్ని ఊదేవాడు మల్లన్నమంత్రి. అలాగ ఊదడం వలన దీపపుజ్వాల యెలాగ కావలిస్తే, అలాగ ఒంగుతుండేది. క్రమంగా ఆ దీపంతో మల్లన్నమంత్రి కిటికీకి అడుగుభాగంలో ఊసలు ఉన్న చోట కమ్మిని కాల్చివేసేవాడు.

పగటిపూట ఆ కిటికీలో పుస్తకాలను ఉంచి కాలిపోయిన కిటికీకమ్మి రాజభటుల కంట పడకుండా జాగ్రత్తపడేవాడు మల్లన్నమంత్రి. ఇలాగ వారం రోజులు గడిచేసరికి మల్లన్నమంత్రి కిటికి ఊసలు ఉన్నచోట అడుగు కమ్మిని పూర్తిగా కాల్చివేశాడు. తరువాత ఊసలను లోపలకు వంచివేసి ఆ కిటికిలోనుంచి మల్లన్నమంత్రి నదిలోనికి దూకివేసి తప్పించుకొన్నాడు.

తరువాత కొద్దిరోజులకు క్షేమంగా మల్లన్నమంత్రి తన రాజ్యాన్ని చేరుకొన్నాడు. రాజు మల్లన్నమంత్రి ఉపాయాన్ని కొనియాడాడు. ●



పద్మశ్రీ యన్. టి. రామారావు



ఆంధ్ర సచిత్ర

1967 సినిమా బ

★ ఉత్తమ నటుడు పద్మశ్రీ యన్. టి. రామారావు ★ ఉత్తమ
★ ఉత్తమ సహాయ నటి - వాణిశ్రీ ★
★ ఉత్తమ దర్శకుడు -
★ ఉత్తమ సంగీత దర్శకు

ఉమ్మడి కుటుంబం


'ఉమ్మడి కుటుంబం' రామకృష్ణా అండ్ ఎన్. ఎ. టి. కంబయిన్స్ వారి చిత్రం. ఎన్. టి. రామారావు, రేలంగి, ప్రభాకర రెడ్డి, సత్యనారాయణ అల్లు రామలింగయ్య, రాజబాబు, సావిత్రి, కృష్ణకుమారి, వాణిశ్రీ, సూర్యకాంతం, యల్ విజయ లక్ష్మి, హేమలత, నాగభూషణం మొదలైనవారు ముఖ్యపాత్రల్ని ధరించారు. టి. వి రాజు సంగీతం నిర్వహించారు. యోగానంద్ దర్శకత్వంలో తయారయిన ఈ చిత్రానికి కెమెరాని రవికాంత్ నడిపారు.

ఉత్తమ చిత్రం
★
ఉమ్మడి
కుటుంబం


ఎప్పటి మాదిరిగా ఈ ఏడా హించాము. పాఠకులు సహకరిం వారందరికీ మా కృతజ్ఞతలు.

1967 లో విడుదలయిన బాలెట్—1967' నెలకొల్పాము. నటుడు, ఉత్తమ సంగీత దర్శకుడు త్సరంకూడా ఎన్నికైనారు. ఉత్తమ నట 64% ఓట్లు వచ్చాయి. ఉత్తమ నటి లభించాయి. ఉత్తమ సహాయ నటు సంపాదించారు. ఉత్తమ సహాయనటిగా ఉత్తమ హాస్య నటుడుగా పద్మనాభం 6 సంగీత దర్శకుడుగా ఎస్. రాజేశ్వరరావు ఉత్తమ దర్శకుడుగా ఆదుర్తి సుబ్బారావు చిత్రంగా 'ఉమ్మడి కుటుంబం' 33% ఓ

ఇక తరువాత స్థానాలలో వచ్చినవ్వా ఉత్తమ నటులు:—పద్మశ్రీ అక్కినేని 4.4% ఉత్తమ నటీమణులు:—జమున 15.35% ఉత్తమ సహాయ నటులు: - 9.4% కృష్ణ 8.4% గుమ్మడి 6.9% నటీమణులు: —విజయ నిర్మల 20% 15.95% ఉత్తమ హాస్య నటులు: —ర ఇతరులు 9.35% ఉత్తమ సంగీత దర్శ వి. మహదేవన్ 8.9%, ఘంటసాల 7 దర్శకులు: బి. ఎన్. రెడ్డి 29% 25%, ఉత్తమ చిత్రాలు: రంగులరాట్నం ఆడపడుచు 11.1%, ఇతర చిత్రాలు 7



పద్మనాభం



వాణిశ్రీ

వారపత్రిక

బాలట్ ఫలితాలు!



కృష్ణకుమారి

నటి - కృష్ణకుమారి ★ ఉత్తమ హాస్య నటుడు - పద్మనాభం
ఉత్తమ సహాయ నటుడు - శోభన్‌బాబు
ఆదుర్తి సుబ్బారావు
డు - ఎస్. రాజేశ్వరరావు



ఆదుర్తి సుబ్బారావు

'అమర సందేశం'నుంచి 'పూలరంగడు' వరకు ఆదుర్తి డైరెక్టు చేసిన చిత్రాలలో సుమారు అరవై శాతం విజయవంత మయ్యాయి. కొత్త నటీనటుల ఉద్యమంలో అగ్రాసనం వీరిదే 'మూగమనసులు' చిత్రంతో ప్రజల మనసుల్లో హత్తుకుపోయారు. 'సుడిగుండాలు' ఎదురు చూస్తున్న చిత్రం. మిలన్ చిత్రంతో హిందీ చలన చిత్రరంగంలో మంచిపేరు ప్రఖ్యాతులు గడించుకున్నారు. ఇప్పుడు కొన్ని హిందీ చిత్రాలకి మరికొన్ని తెలుగుచిత్రాలకి దర్శకత్వం వహిస్తున్నారు.

ది కూడా సినిమా బాలెట్ నిర్వ చి దీనిని జయప్రదం చేశారు.

్రతాల ఆధారంగా ఈ 'సినిమా త్తమ నటుడు, ఉత్తమ హాస్య పోయిన ఏడాది వచ్చినవారే ఈ సంప ుడుగా పద్మశ్రీ ఎన్. టి. రామారావుకి గా కృష్ణకుమారికి 49.75%వోట్లు డుగా శోభన్‌బాబు 41.9% వోట్లని వాణిశ్రీకి 44.౩%వోట్లు వచ్చాయి. 5% వోట్లు సంపాదించారు. ఉత్తమ కి 46.8% వోట్లు లభించాయి. కి 31.6% వోట్లువచ్చాయి. ఉత్తమ ోట్లతో ఎన్నికైంది.

రు, వారికి వచ్చిన వోట్ల శాతం—గేశ్వరరావు 31.6% యితరులు 29.7% సావిత్రి 5 .2% ఇతరులు -జగ్గయ్య 10.3% చంద్రమోహన్ ఇతరులు 23.1%. ఉత్తమ సహాయ గీతాంజలి 19.75% ఇతరులు న్‌బాబు 19.75% చలం 5.9% కులు: టి. వి. రాజు 34.4% కె. .9%, ఇతరులు 2%, ఉత్తమ యోగానంద్ 14.4%, ఇతరులు 25%, పూలరంగడు 23.7%, .2%



శోభన్‌బాబు



రాజేశ్వరరావు



అప్పుడప్పుడే ముసురుకుంటున్న చిమ్మ చీకట్లను చీల్చుకుంటూ రైలు వచ్చి స్టేషన్లో ఆగింది ఆ స్టేషను ఒకమాదిరి స్టేషను. ఇద్దరు ముగ్గురు మాత్రమే దిగారు. ఎవరూ ఎక్కలేదు. స్టేషన్లో గంట మ్రోగుతూ వుండగానే రైలు కదిలి ముందుకు సాగింది.

ప్లాటుఫారంకు రెండోవయిపు రైలు దిగిన గంగి తుప్పల కడ్డుపడింది. చీకట్లో ఈత పొదలు, రాళ్లగుట్టలు, నీళ్లగుంటలు దాటుతూ వూరి వయిపుకు నడుస్తోంది. క్రొత్తవాళ్లెవరూ ఆ చీకట్లో ఆదారి గుండా నడవలేరు గంగికి మాత్రం ఆదారి కొట్టిన పిండే! తోగడ ఎన్నోసార్లు అంతకన్నా కటికచీకట్లో ఆదారినే వచ్చి తుప్పల్లో నక్కి కూర్చుని రైలురాగానే గార్డులకు, టిసీలకు కాపుసారాబుడ్లు అందించింది. ఆ దగ్గర్లోవున్న బస్తీలకు సారా సరఫరా అమ్మేపద్ధతుల్లో ఇదొకటి!

గంగి తాటితోపు దాటి జెండాచెట్టు దగ్గర కొచ్చింది. అప్పుడు అక్కడేదో గలాట జరుగుతుంది గంగి ముందుకు రాకుండా చాకలి వీరాయి గుడిశప్రక్క చీకట్లో నిలబడింది గవోళ్ళ జరుగులు, చాకలి వీరాయి బాగా ఫూటుగా త్రాగి అడ్డమైన బూతులు తిట్టుకుంటున్నారు; పూనకే తూలిపోతున్నారు.

జరుగులు మరీ చిత్తుగా త్రాగినట్లున్నాడు జరుగులకు ఇప్పుడేకాదు ఎప్పుడూ ఇంతే! ఎత్తినసీసా దించకుండా త్రాగుతాడు వాడికి బాగా నిల్వవున్న సరుకు కావాలి...! 'ఆడికి వారంరోజులు భూంలో పాతెట్టిన సరుకు కావాలి. ఇయ్యాళ అట్టాంటిదే తాగినట్టున్నాడు. ఏడ తాగాడో? ఇంకేడ తాగుతాడు మాయన గుడిశలోనే తాగుంటాడు. ఇంత ఘాటయిన సరుకు మాకాడ తప్పితే ఈ టగును వోలు మొత్తంమీద మరేడా దొరకదు. మరి గయితే ఈ జరుగులుగాడు ఈ తాగుడు యింకా మానలేదన్నమాట! అయినా తను చెప్పకాపోతే మూణ్ణాళ్ళల్లకే ఈ పాడలవాటు పోతుందా? పున్నకొద్దీ ఎక్కువే కాని తగ్గేది కాదుగా!'

గంగి ఆ గుడిశప్రక్క చీకట్లో నిలబడి ఇలా అనుకొంటుండగా యింతలోకి ఆ పేట్లోకి చిన్ననాయుడు పెద్దకొడుకు

నాగేశు వచ్చాడు. నాగేశుకూడా సుక్క మీద వున్నాడు.

జెండాచెట్టు దగ్గరికి నాగేశు రాగానే చీకట్లో నిలబడ్డ గంగి నెత్తిమీదకు పమిటచెంగు లాక్కుంది. నాగేశు వాళ్లిద్దరికి తీర్చేదో చెప్పతున్నాడు.

ఈ వాయుడోళ్ళ నాగేశు తనంటె పడి సత్తాడు. గంగే, విన్నట్టా సూత్తూ, కాయ తాగుతుంటె కాయకు మూడు కాయల నిసా పుట్టుకొత్తదే, అని అవే వాడు. తామారికే కులుకుతూ పాటుగా ఎన్నినీళ్ళు కలిపినా తెల్సుకోని సావడు. నాగేశే అన్నమాటేంది. తను సాగావికి సాగం నీళ్ళుకలిపి గలాసందితే ఎంత మొగోడయినా డబల్ నిసాలో సిందులు తొక్కాల్సిందే. అందుకేగా తన మావ అమ్మకంలో తన్ను పెట్టింది...అని అనుకుంది గంగి!

ఆ త్రాగుబోతుల గోడవ అలా సాగుతూనే వుంది.

ఈ దారిన వెళ్లితే వీళ్లంతా తనను చూస్తారని గంగి మరో గారికి తిర్గింది. తన గుడిశకాళ్లాలి అంటె ఇది చుట్టు దారి అవుతుంది. వాళ్ల మధ్యనుండి వెళ్లటం యిష్టంలేక గంగి ఈ చుట్టు దార్నే పోయింది.

...గంగి ఆవూరొదిలి మూడు నెలలవుతుంది. ఒక కేసులో గంగికి ఆరు నెలల శిక్షపడి జైలుకెళ్లింది. ఈమధ్య నాగార్జునసాగర్ కాలువలకు నీరొదిలిన శుభసందర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలమంది ఖైదీలను విడుదల జేసింది. అలా విడుదల చేయబడ్డ వాళ్లల్లో గంగి కూడ వుంది.

'ఆ సల్లని గంగమ్మతల్లి సలువ మూలకంగా ఆరునెల్లనుకుంది మూణెల్లకే బయటపడ్డా. మళ్లీ మా మావ కాడికి పోతుండా—'—అని రైలుఎక్కబోతూ అనుకుంది గంగి.

కబేళా వెనుకనుండి ఇటుకబట్టీలు దాటి కుమ్మరివాళ్ల యిళ్లమీదుగా గంగి తన మామవాళ్ల గుడిశల వయిపుకు వచ్చింది.

గవరయ్య (గంగి మామపేరు) గుడిశలోంచి నవ్వులు వినిపిస్తోన్నాయి. 'అయితే యాపారం వాను లేక పోయినా మాజోరుగా సాగుతుందన్నమాట!' అని అనుకుంది గంగి. 'తన మావ సల్లగానే వున్నాడన్నమాట—'

గంగి కేదో తృప్తి, ఆనందంతో గుండెల్లోకి ఏదో చల్లగా జారినట్లనిపించింది.

గంగి లోపలి కెళ్లబోయి మళ్లీ ఆగింది. లోపల ఎవరున్నారో చూద్దామని కంతలోంచి లోపలికి తొంగి చూచింది.

మళ్లీ చూచింది—మళ్లీమళ్లీ చూచింది—చూస్తోన్న తనకళ్లను నమ్మలేక కళ్ళు నులుముకుని మళ్లీ చూచింది. ఎన్నిసార్లు చూచినా లోపల్నుంచి కనిపిస్తోన్న దృశ్య మొకటే!

కిర్సనాయిలు బుడ్డి మసక వెలుతురు. వాకిలి దగ్గరగా కుక్కి నులకమంచంలో చుట్టత్రాగుతూ నల్లమందు మత్తులో జోగుతూ అమ్మకాన్ని వోరకంట కని పెట్టుతున్న గవరయ్య. మార్పేమీ లేదు. గవరయ్య ఎప్పుడు అక్కడ అలాగే తిష్ట వేస్తాడు. నట్టింట కూర్చుని సీసాలు ఖాళీచేస్తున్న త్రాగుబోతులు. దాన్లోనూ మార్పేమీలేదు. పోతే తనుండవల్సిన స్థానంలోనే మార్పు వచ్చింది. తన చోటులో గ్లాసులు నింపుతూ, వెకిలి నవ్వులు చిమ్ముతూ, మాటిమాటికి డబ్బులు రొంటిన దోపుతూ ఒక పడుచు పిల్ల వుంది.

ఆ పడుచుపిల్లను చూచే గంగి తన కళ్లను తాను నమ్మలేకపోయినది. ఆ పడుచుపిల్ల ఏపుగా బలిసి వుంది. త్రాగుబోతుల కళ్లకు వుత్తచూపులతోనే కైపు ఎక్కించేటట్లుగా సింగారం చేసుకుని వుంది. పుత్తనీళ్లతోనే మత్తు కల్పించి చిత్తు చేసేటట్లు వగలు కురిపిస్తుంది.

ఆ ముగ్గురు త్రాగుబోతుల్లో ఒకడు ఎక్కిళ్లు పడుతూ కోరమీసాలను దువ్వుకుంటూ మడతపడ్డ నాలికతో అంటున్నాడు 'అరేయ్ గవరయ్యా, తలిసిగదరగా నీవంహో మగాడివి! ఆ గంగి పోతే పోయింది. దాన్ని మించిన సూపర్ని ఈ మంగిని తెచ్చావురా. దీని సేతో గాడిదుచ్చ యిచ్చినా దీన్తల్లి సిగదరగ మాంచి నిసాగా వుంటదశ—'

మంగితో సహా అందరూ పకపక నవ్వారు.

'మంగి!' —'అవును పాలెంలో తన పిన్నత్తకూతురు మంగి వుందని సెబుతుండేవాడు. అయితే దాన్ని తెచ్చిండన్నమాట! వూరికే యాపారం కోసరం తెచ్చి పెట్టిండా, మనువుకూడ సేసుకున్నాడా?'

గంగి గుండెల్లో ఏదో దిగబడ్డట్లనిపించింది.

'మనువు సేసుకున్నాడా—మనువు సేసుకున్నాడా?' గుండెలు దడదడలాడుతున్నాయి.

'అట్టయితే, మంగి ఇకీడే వుండిపోద్దా?'—ఒకడడిగాడు.

'అంహో, ఎవడ్రా ఈడు—ఆడు ఐదొందలోసి దాన్ని మనువాడి తెత్తే—ఇకీడే వుంటదా అంటావేరా పీతమొగ మోడా?'

'మరి సిచ్చయినాక గంగి తిరిగొత్తే?'

'ఎవడశ ఈడు? జైలుకెళ్లింది యింకొత్తదా? ఏపోలీసోడో దాన్నె గరేసుకు పోతాడుగాని మళ్లీ బద్దరంగా వంపిత్తారా? ఒకేళ సేతులుమారొత్తే వచ్చిన దార్నే మళ్లీ పోతది. ఆకండీసనుమీదే మా అమ్మ ఈడికి నన్నిచ్చింది. ఏంమావ, మరి గంతేనా?' అంటూ మంగి గవరయ్యవంక చూచింది.

గవరయ్య ఏమీ మాటాడలేదు. నవ్వి వూరుకున్నాడు.

'ఏంటాడు, సంపిత్తానంటాడా? ఎందుకంటుండు? నామావసంగతి నాకు తెల్దు? నేనంటె ఎంత పేణమో! నేనొత్తే యిక దీన్ని వుంచుతాడు?' — బయట చీకటిలో గంగి తనలో తాను—జారిపోతున్న గుండెలను ఎగబట్టుకుంటూ—అనుకుంది


లోపల కోరమీసాల తాగుబోతు విసుగ్గా, 'ఏంటశ, ఈ తుప్ప తుప్ప నీళ్లు. ఏది 'అండరుగవుండు'—రానీయ్ గవరయ్యా!' అన్నాడు

'ఒహో, ఏంటి ఎవ్వారం? రాత్రి ఏడవ్వా కన్నమేశావా?' అంది మంగి ఎక్కెసుస్తా.

'కన్నమేసే కరమ నాకేంటే పిల్లా? నామూడు ముక్కలు వాసేతిలో వుంటె. అంయ్, కాయ్‌రాజా, కాయ్! సుక్కయితే నీది, బొమ్మయితే నాది?'

మంగి కిసకిస నవ్వి మొగుడొంకతిర్గి, 'ఇంకా సూత్తావేం? సెత్తకుప్పలో పారేసిన సీసా పట్రా!' వుషారుగా అంది.

గవరయ్య కుక్కిమంచంలోంచి లేచాడు.



ఫోరింగ్ 50 షాట్ పిస్టల్

దొంగలు, నుండి రక్షించుకోండి.

ఆటోమేటిక్ 50 షాట్లు




ధర 50 షాట్లు నెం.33 రు 13/50. నెం 99 రు. 15/50 వి.పి.పి. ఛార్జీలు రు. 2/50 రు 7/- 100కి రు 5/-

GEM ARTS (WAPM-15)
P. Box 1325, Delhi-6

వాయిదాల మీద ట్రాన్సిస్టర్లు

నెలకు రు. 30/-ల వాయిదా చెల్లుబడిమీద 'నేషనల్' పోర్టబుల్ 3 బ్యాండ్లు ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టరు పగులనట్టి ప్లాస్టిక్ కాబినెట్‌లో పొందండి. వ్రాయండి.



JAGSON AGENCIES (WAPM-88)
P. B. 1212, Delhi-6

గంగి

వోట్లో మట్టివతల పారేసి కాండ్రించి వుమ్మేసి బయటికెళ్ళాడు.

గవరయ్య అటు గుమ్మం దాటగానే కోరమీసాలవాడు మంగి జబ్బపట్టుకుని మీదకు లాక్కున్నాడు.

'ఓలమ్మో!, ఆగవే, ఆడొత్తాడు—' అంది మంగి యింకా మీదకు పడుతూ.

గోడవారగ నిలబడ్డ గంగి ఇది చూచి, థుపుక్కున వుమ్మేసి, 'ఛీ, ని జల్మం ముండా!' అని అనుకుంది.

పెంటకుప్ప వయిపు నడిచింది.

సారా సీసాలను భూమిలో పాతిపెట్టి వారం పదిరోజులుంచితే సరుకు మాంచి ఘాటుగా నిషాగా వుంటుంది. ఇలా నిల్వ వున్న సారా ఒక గ్లాసుడు త్రాగితే చాలు, మామూలు సారా రెండు సీసాలు తాగిన దానికంటె ఎక్కువ 'పవర్'గా వుంటుంది. దీని వెల జాస్తి. ఇలా భూమిలో నిల్వ వుంచిన సరుకును 'అండర్ గ్రౌండ్' సరుకు అంటారు. గవరయ్య 'అండర్ గ్రౌండ్', 'గోడౌను' ఈ పెంటకుప్పే! పైకి చూపులకు వుత్త పెంటకుప్ప లోపల ఎన్నో సీసాలుంటాయి. ఈ చెత్త కుప్ప ఎంత ఖరీదో చేస్తుంది! ఎంతో నిషానిస్తుంది. ఈ పెంటకుప్ప కాపు సారా వ్యాపారస్థులకు పోలీసులకు, ప్రొహిబిషన్ అధికారులకు నిధి – కనకవర్షం కురిపించే కామధేనువు! త్రాగుబోతులకు అమృతం నిండిన దేవసరస్సు!

గవరయ్య గొంతుకూర్చుని నేల త్రవ్వుతున్నాడు. తన వెనకాల అలికిడి అవగానే కంగారుగా, 'ఎవరా మడిసి' అంటూ వెనక్కి తిరిగాడు.

చీకట్లో నెత్తిన చెంగేసుకుని నిలబడ్డ గంగి. గవరయ్య గంగిని గుర్తుపట్టలేదు.

మళ్ళీ, 'ఎవరది?' అన్నాడు.

గంగి మాటాడలేదు.

గవరయ్య లేచి దగ్గరకొస్తూ 'ఎవరంటె మాటాడరేం? నోర్లేదా?' అన్నాడు.

ఈసారి గంగి మెల్లగా, 'నేను మావ — నీ గంగిని!' అంది.

గవరయ్య ఆశ్చర్యంలోంచి తేరుకుంటు న్నట్లు ఒక్క క్షణంసేపు ఏమీ మాటాడ లేదు.

'ఎట్టా, అప్పుడే సిచ్చయిపోయిందా?' అన్నాడు.

'వదిలేశారు'

'ఓహో, అదా? మరి వూరెందు కొచ్చావ్?'

'ఇక మరేడికెళ్తా?'

గవరయ్య వెటకారంగా నవ్వాడు. ఆనవ్వు వండబాడిశలయి గంగి గుండెల్లో దిగేసి నట్లనిపించింది.

'ఏంటిమావ, నగుతున్నావ్? నిన్నొదిలి నేనేడికిపోతా? నీవులేకుండా నేనెట్టా వుంటా?' అని అంటూ వస్తోన్న ఏడ్పును ఆపుకోవటానికి వ్యర్థప్రయత్నంచేస్తూ, నిస్సత్తువతో నిలబడలేక కింద కూలబడి గవరయ్య కాళ్ళు పట్టుకుంది.

గవరయ్య, కాళ్ళను చుట్టుకున్న గంగిని విదిలించి కొట్టాడు. గంగి వెనక్కి వెల్లకిందలా పడబోయి అరచేతులతో నేలను పట్టుకుని ఆపుకుంది.

'గంగే, వయిస్లో వున్నాడది జైలుకెళ్ళి మూడ్నెళ్ళుండొచ్చిందంటె ఇకది కుక్క ముట్టుకున్న కుండన్నమాటేగందే?'

గంగి గిలగిల లాడిపోయింది.

'మావ, నాసంగతి నీకుతెల్దు?'

'పోలీసోళ్ల సంగతికూడ తెల్సే! తెల్లారి లేత్తె ఆళ్ళతోనే గండే మన ఎవ్వారమంతా! ఆళ్ళలాంటోళ్ళ, అందమయిన ఆడది ఆళ్ళసేతికి సిక్కితే వాళ్ళేంసేత్తారో నాకు తెల్దంటే!'

మింగుడుపడని ఏడ్పుతో 'మావా!' అని అంటూ గంగి మళ్ళీ గవరయ్య కాళ్లను చుట్టుకుంది. గవరయ్య ఆవేశంగా గంగిని కాళ్లతో విదిలించి కొట్టి, 'పోయే, నీదారి నీవు సూస్కో. నేను మాసిన్నత్త కూతురు మంగిని మనువు కూడ సేసుకున్నా—' అని పెద్దపెద్ద అంగలేసుకుంటూ తన గుడిశలోకి వెళ్ళిపోయాడు.

గంగి కూర్చున్నచోటే కూలబడి మోకాళ్లమీద తలపెట్టుకుని కుళ్ళికుళ్ళి ఏడ్చింది.

కాసేపటికి ఎలాగో ఏడ్పును దిగమ్రింగుకుంది. ఇక తనకక్కడ స్థానం లేదు. తనిక అక్కడ వుండటం మనవపర మనుకుంది!

29–3–68

మెల్లగా లేచి నిలబడింది. తన మోంవ గుడిశ వయిపొకసారి చూచింది. లోప ల్నుంచి వెకిలినవ్వులు వినిపిస్తున్నాయి. దూరంగా వూరకుక్కలు మొరుగుతున్నాయి.

ఆ చీకట్లో చీకట్లు ముసిరిన మనసుతో ముక్కలూ చెక్కలూ అయిన హృదయంతో 'గంపెడు చీకటి నెత్తినేసుకుని' ముందుకు నడిచింది. ఎటు పోతుందో తెలియదు. ఎటుపోవాలో తెలియదు. అడుగులు ముందుకు పడుతున్నాయి. గుడిశలు వెనక్కి పోతున్నాయి.

తాను కుక్క ముట్టినకుండా? అయితే జైలుకెళ్ళిన ప్రతి ఆడది అంతేనా? అసలు తాను జైలుకెందు కెళ్ళింది? ఎవరికోసర మెళ్ళింది? ఏం నేరంచేసిందని శిక్షపడింది?

కచేరిలో కొట్టిన తొమ్మిది గంటలు గాలివాలులో టంగున మ్రోగుతున్నాయి.

* * *

నాలుగు నెలల క్రితం—

ఆ రాత్రికూడ ఇలాగే చీకటిగా వుంది. అప్పుడుకూడ ఇలాగే కచేరిలో తొమ్మిది గంటలు మ్రోగాయి.

ఈ రోజు మంగి వున్న స్థానంలో ఆనాడు గంగి వుంది. ఖాతాదార్లకు ఇలాగే గ్లాసులు అందిస్తూ, వాళ్ళ యిచ్చే డబ్బులు రొంటిన దోపుకుంటుంది. ఆరోజెందుకనో అమ్మకం మందంగా వుంది. గవరయ్యకు నల్లమందు వుండ తీసి యిచ్చింది. గవరయ్య నల్లమందేసుకుని, 'నీవింకా కూడుతినంహే — ఇప్పుడెవడూ రాడుగానీ!' అన్నాడు. గంగి అన్నం పెట్టుకోవటానికి లోపలికెళ్ళుతుండగా, ముత్తడు మరియిద్దరూ ఆదరాబాదరాగా వచ్చారు.

రావటంతోనే 'అండర్ గ్రౌండ్' లెమ్మన్నారు. గంగి చెత్తకుప్పల్లోంచి సీసాలు తెచ్చేలోపల వాళ్ళ ఏదోవిషయం మల్లగుల్లాలు పడుతున్నారు. గంగి వాళ్ళకు గ్లాసులు నింపి యిస్తూనే వాళ్ళ తర్జన భర్జన ఒకచెవితో వింటూనే వుంది.

అలా విని గంగి తెల్సుకున్న విషయమేమిటంటే—

వాళ్ళముగ్గురూ కలిసి ఒక అయిదేళ్ళ పాపను ఎత్తుకొచ్చారు. ఆపాప వాళ్ళ పెద్ద వాళ్ళతో సినిమా కొచ్చింది. సినిమా జరుగుతుండగా మధ్యలో ఆ పాపకు దాహం వేసి సోడా త్రాగటానికి గేటుదగ్గర కొచ్చింది. ముత్తడి సోడాబండి దగ్గర సోడా కొట్టించుకుని త్రాగింది. సోడా త్రాగుతున్న ఆపాప వంటిమీదున్న నగలు చూడగానే ముత్తడికి కళ్ళు కుట్టాయి; దుర్బుద్ధి పుట్టింది. అప్పుడు సినిమాహాలు ఎదురుగుండా పులిజూదమాడుతున్న ఈ యిద్దరికి సైగచేశాడు. ఆ పాప సోడా త్రాగి పావలాకాసు యిచ్చింది. ఆ ప్రక్క నున్న కొట్టుదగ్గర చిల్లరమార్చి యిస్తాను రమ్మనని ఆపాపను ప్రక్కకి తీసికెళ్ళాడు. పాపం; ఆపాప వీడి వెనుకే వెళ్ళింది. సినిమాహాలు వెనుకవున్న పార్కు ప్రక్కకి తీసికెళ్ళాడు, ఆపాపకు మత్తు మందు వాసన చూపించి, మిగతా యిద్దరి సాయంతో రిక్షాలో గవరయ్య సారా కొట్టుకు తీసికొచ్చారు. ఇప్పుడా పాపను గవరయ్య గొడ్లపాకలో గడ్డిగాట్లో పండుకో బెట్టి చుక్కేసుకుంటానికి లోపలి కొచ్చారు.

ఆ పాప అప్పుడు తమ గొడ్లపాకలో గడ్డిగాట్లో పడివుందని వినగానే గంగి కాలుకాలిన పిల్లి అయింది. ఏమి చేయటానికి కాలూ చేయీ ఆడలేదు. వాళ్ళకు యింకోసారి గ్లాసులు నింపి, ఏదో పని వున్నట్లు మెల్లగా బయటి కెళ్ళింది. పాకలోకి వెళ్ళి చూచింది. ఆ పాప. ఏ తల్లికన్న పిల్లోగాని పచ్చగా బొద్దుగా ముద్దుగా వుంది. పాపం వాళ్ళమ్మ వడిలో నిద్రబోతున్నట్లుగానే ఆ చీకట్లో ఆ గడ్డి గాట్లో పడివుంది. ముద్దులు మూటకట్టే ఆ పాపను ఆ స్థితిలో చూడగానే గంగి కడుపు చెరువయి కళ్ళు చెమ్మగిల్లాయి... అప్పటికి మూడునెలలు క్రితం తను కన్న పసిగుడ్డు పుట్టిన మూడో నాటికే పొత్తిళ్ళలోనే కన్ను మూసిన దృశ్యం కళ్లముందు మెదిలింది. కడుపు కోత మళ్ళీ రేగింది. మూడునెలల క్రితం తన కడుపులో ఖాళీ అయిన అరలో, మాయపొరల అడుగున తల్లిప్రేమ వుబికింది. ఇంకా పాలధార ఆరని పచ్చి రొమ్ముల్లో పాలనరం కలుక్కుమంది,

......'ఆ పిల్ల నివ్వే గురట్టి పోలీసోళ్లకు పట్టిత్తదని భయంగా వుంటె ఆపని నీ సేతుల్తోనే సేయ్—'


'ఓ, అవల్ రయిటుగా. దడుత్తారా? అరి నర్సిగా, మన సేతుల్లో పెద్ద పెద్ద పేణాలే గల్లంతయ్యాయి. ఇక ఈ పసి గుడ్డొక లెక్కా? మరిగయితే, ఆ మెళ్ళో గొలుసు సేతి గాజులు నాయి, సెవుల లోలుకులు, వుంగరాలు మీయి—'

'సర్లేరా, అట్టాగే తీసికో, కట్టమంతా నీదే—'

నగలు అక్కడి కక్కడే పంచుకున్నారు.

'ఇంకో అరేసుకుని మేం పోతాం, నీవని నీవు, సూస్కో—'

'ఈ గంగేది—' అని అంటుండగా



గంగి బయట్నుంచి లోపలి కొచ్చింది. లోపలికొస్తూ వీళ్లనుకున్న మాటలన్నీ విన్నది.

'ఓబుల్లి, యింకో రెండురూపాయలు తే—' అన్నాడు ముత్తడు.

గంగి యిచ్చింది. ముత్తడు ఒక సీసా వాళ్ళద్దరికిచ్చి, రెండో సీసాను పైకెత్తుకుని గట గటా త్రాగాడు.

నర్సిగాడి ప్రక్కన చక్కగా నక్కలాగా వున్న వాడు బీడి వెలిగిస్తూ, 'పిల్ల బొందను రైలుపట్టాలి మీద పండ పెట్టితే పైఫలా!' అన్నాడు.

ముత్తడు వెకిలిగా ఛీత్కారం చేస్తూ, 'ఎవడ్రా ఈ కుర్ర నాయాలూ? ఈరైలు కోసరం ఎన్ని జాంలు పడిగాపులు కాయాలి? ఈలోపల పిల్లదానికి మళ్లీ తెలివొస్తే—'

'మరేం సేత్తావ్?' నర్శిగాడు అడిగాడు.

ముత్తడు, 'ఏం సేత్తానా? హౌలికిలు అవతల వున్న తుప్పల్లో పీకపిసికి పారనూకితే, ఎవడహే సూడొచ్చేది?' అన్నాడు

'ఎట్టాగో సేయ్—మమ్మల్ని మాత్తరం బయటికి లాగ మాక. మేం పోతుండాము'ని చెప్పి వాళ్లిద్దరూ వెళ్లిపోయారు.

ముత్తడు చిత్తుగా త్రాగుతున్నాడు. లేచి నిలబడితే చాలు కింద పడేటట్లు వున్నాడు. మనిషి 'కంట్రోల్' తప్పుతున్నాడు.

గంగి మెల్లగా చెంబు తీసికుని గవరయ్యతో, 'నేను పెమ్మటికి పోతుండా ఈడికొాడ పదిరూపాయలు తీస్కో—'అని చెప్పి బయటికెళ్లిపోయింది.

గవరయ్య కప్పటికే నల్లమందు మత్తు మూరన్నరకి పైగా ఎక్కింది. 'సరే ఎల్లు—అప్పు మాతరం సేయమాకు—ఆఁ—' అని అన్నాడు.

—ముత్తడు పసిపిల్లను భుజానేసుకుని తూలుతూ తూలుతూ 'హౌలికల' వయిపు పోయాడు. కాసేపటికి 'హౌలికల' ప్రక్క వున్న తుప్పల దగ్గరికి జేరాడు. అంతా కటిక చీకటిగా వుంది. ఆకాశంలో మబ్బు తెరలు మాటునుండి తారలు కింద జరుగుతున్న ఈ ఘోరకలిని తొంగి మాస్తున్నాయి. ముత్తడు ఆ పాపను ఒక తుప్ప ప్రక్క పండుకో బెట్టాడు. ఆయాసంతో రొప్పుతూ అక్కడ కూలబడ్డాడు. 'నీయమ్మ, ఈ పిల్లముండ సొలబరువుందశే!' అని గొణుక్కుంటూ ఆ పిల్లమెడ నులమటానికి మెడపుచ్చుకున్నాడు.

ఇంతలో వెనుక నుండి వాడి నెత్తిన ఒక పెద్దరాయి పడింది.

'సచ్చాన్రో' అంటూ ముత్తడు కింద పడ్డాడు.


వాడు కిందపడగానే గంగి ముందుకొచ్చింది. పిల్లను భుజానేసుకుని వూరి వయిపు పరుగెత్తింది. అలా ఆ పిల్లను భుజ నేసుకుని వెళ్లతుంటె ఆనాడు పొత్తిళ్లల్లో కన్నుమూసిన తన పసిగుడ్డు బ్రతికినట్లనిపించింది. మాతృ భావం మనస్సునిండా నిండింది.

ముత్తడు వాళ్ళు ఆ పిల్లను 'కంచుకోట' ఆడుతున్న హాలుదగ్గర ఎత్తుకు వచ్చారు. ఆ పాప తల్లిదండ్రులు యిప్పుడు అక్కడే వెతుకుతూ వుండవచ్చు అక్కడికి తీసికెళ్లి వాళ్ల కప్పగించాలని గంగి తొందర తొందరగా వెళుతుంది. మళ్లీ ముత్తడు లేచి వెనకాల పరుగెత్తుకు వస్తాడేమోనవే ఆలోచన రాగానే నడక జోరు చేసింది.

అడ్డదారుల గుండా సందుల్లో గొందుల్లో నడ్చి చిన్నబజారు కొచ్చేసరికి కచేరిలో పన్నెండు గంటలు మ్రోగుతున్నాయి. ఒక సందుచివర క్రీనీడలో నిల్చుని పమిటి చెంగుతో చెమట తుడ్చుకుంది. అప్పుడు ఆటువయిపొక రిక్షా వెళుతుంది. పిల్లను మోయటానికి రొప్పుగా వుంది. రిక్షాలో సినిమాహాలు దగ్గర కెళ్లదామని రిక్షాను పిల్చింది.

రిక్షా బేరమాడి లోపలి కెక్కుతుండగా వెనుకగా తన భుజంమీద ఒక బలమైన చేయిపడింది.

గంగి భయంతో వెనక్కి తిర్గింది. పోలీసు కానిస్టేబుల్!



ఆ పాప తండ్రి ఆ వూళ్లో పెద్ద ప్రభుత్వ వుద్యోగి. పిల్ల కనిపించకపోయే సరికి అన్ని పోలీసుస్టేషనులకు రిపోర్టులు వెళ్లాయి. రాత్రి పదిగంటలనుండి పోలీసులు వూరంతా గాలిస్తున్నారు. ఆ కాని స్టేబులుకు గంగి పిల్ల నెత్తుకుని కనిపించింది. ఆ రిక్షాలోనే జైలుకు తీసికెళ్లాడు. పిల్లను ఆ ఆఫీసరుకప్పగించారు. గంగిని లాకప్‌లో పెట్టారు.

ఆ తర్వాత జరిగిం దేమిటంటే—

నిరపరాధిని అయిన గంగికి శిక్ష పడిం—. గంగి చెప్పింది ఎవరూ వినిపించుకోలేదు. ముత్తడి తలమీద రాయితో కొట్టాను. వాడక్కడ చచ్చిపడివుంటాడు చూడమన్నది. చూస్తే వాడక్కడ లేడు. అసలు వాడి జాడేలేదు. దొంగసారా అమ్ముకునేది ఒక పిల్లను దుండగుల బారి నుండి రక్షించటమేమిటి, అప్పగించబోవటమేమిటి — ఇదంతా కట్టుకథ పొమ్మన్నారు. గవరయ్య ఏదో ప్రయత్నం చేశాడు. కాని, లాభంలేక పోయింది. 'ఇదొక పెద్దాఫీసరు కూతురు కేసు. మన చేతుల్లో ఏమీ లేదు.' అన్నారు పోలీసు పార్ట్నర్స్! అవును మరి ఒక పెద్ద ఆఫీసరు కూతురును ఎవరో దుర్మార్గులు ఎత్తుకుని పోతే ఎవరో ఒకర్ని వెంటనే అరెస్టు చేయకుండా; శిక్ష వేయకుండా ఎలా వుంటారు? సమయానికి గంగి దొరికింది. అరెస్టు చేశారు. అర్నెల్లు శిక్ష వేశారు.

* * *

'ఓరి భగవంతుడా, ఏడున్నావురా తండ్రి! నా బతుకెట్టా సేశావురా? ఎన్ని అగసాట్లొచ్చి పడ్డాయిరా—'అని అనుకుంది—చీకట్లో గమ్యంలేకుండా నడిచిపోతున్న గంగి!

జైల్లో లాఠీ దెబ్బలు తినయినా తన శీలాన్ని కాపాడుకుంది; అంతేగాని తన మామకు ద్రోహం తలబెట్టలేదు. ఏమామ కోసమయితే లాఠీ దెబ్బలు తిన్నదో ఆ మామ ఈనాడు తనను 'కుక్క ముట్టిన కుండ' అన్నాడు; 'నీ దారి నీవు సూస్కో' అన్నాడు.

ఇక తన గతేమిటి? ఏం జేయాలి? ఇకే వూళ్లో వుండలేదు. ఈ లోకంలోనూ వుండలేదు. ఏమయినా ముందొకసారి ఏపసి పిల్ల ప్రాణాలను కాపాడటంకోసం తానీ స్థితికొచ్చిందో ఆ పిల్లను తన కళ్లతో చూడాలనుకుంది. ఆ పిల్ల తండ్రి పేరు మధుసూధనరావుగారని జైలులో వుండగా

ఒకసారి విన్నది. ఒక రిక్షా ఎక్కి ఎలాగో ఆయన యిల్లు కనుక్కొని ఆ యింటి కెళ్ళింది. ఆ యింటి యివతలగా రిక్షా దిగింది.

ఆ యింటి వరండాలో అప్పుడా పాప గుర్రం ఎక్కి ఆడుకుంటుంది. వాళ్ళమ్మ పాపకు అన్నం తినిపిస్తోంది. గంగి గేటు దగ్గర చీకట్లో నిలబడి ఈ దృశ్యం చూచింది. గంగి మనస్సు అవ్యక్తమైన ఆనందంతో నిండిపోయింది. ఆ నాడు తానీ సాహసం చేయకపోతే ఈ పాప యిప్పుడిక్కడ యిలా ఆడుకొంటూవుండేదా, అని అనుకుంది. ఇంతలో ఆ పాపతల్లి మంచి నీళ్ళు తీసికొనిరావటానికో, మరి దేనికో లోపలి కెళ్ళింది.

గంగి గేటుదాటి లోపలికి వచ్చింది.

'పాప, బాగున్నావమ్మా' అని ప్రేమగా అడిగింది. గంగికి ఒక్కసారి ఆ పాపనెత్తుకుని ముద్దు పెట్టుకోవాలనిపించింది.

ఆ పాప గంగిని చూచి భయపడింది. 'అమ్మా, బూచి బూచి—' అని కేకలు వేసింది. ఆ కేకలు విని వాళ్ళమ్మ కంగారుగా బయటికి వచ్చింది. పాప, తల్లిచంక ఎక్కి తల్లిని గట్టిగా కౌగలించుకుంది, 'అమ్మా, చూడు పిచ్చిది!' అని గంగిని చూపించింది.

ఆమె కూతుర్ని గట్టిగా గుండెల కదుముకుంటూ గంగి వంక కోపంగా చూచి, 'ఏమ్ - నివ్వే పో అతవలికి' అంది.


'పోతుండానమ్మా — పోతుండా—' అని లోలోపల గొణుక్కుంటూ గంగి వెనక్కి తిరిగింది.

'దొంగముండ, ఏదన్నా చేతికందితే పట్టుకు పోదామని వచ్చింది. మా అమ్మే, దడుచుకున్నావా తల్లి?'

గంగి రోడ్డు దాటింది ఎదురుగుండా కాలువ కనిపించింది. వీధి దీపం కాంతిలో కాలువలోని నీళ్ళు మిలమిల మెరుస్తున్నాయి కాలువను చూడగానే గంగికి తన గమ్యమేమిటో తెల్సింది.

రెండు చేతులెత్తి; 'గంగమ్మ తల్లో!' అని దణ్ణం పెట్టింది.

'ఆ పాపోళ్ళమ్మ పాపను గుండెల కదుముకుని దాసుకుంది. నన్ను నీవు దాస్కో తల్లి!' అని మనస్సులో అనుకుంటూ కాలువ గట్టెక్కింది. ●



సీరియల్



సి. ఆనందారామం

జరిగిన కథ

వారిజ ఆఫీసుకి కొత్తగా వచ్చింది. రామచంద్రని ఆకర్షించింది. అతనిని ఇంటికి ఆహ్వానించింది. ఆమె వివరాలు సేకరిద్దామనుకున్న రామచంద్ర ప్రయత్నం ఫలించదు. వారిజ అతనిమీద అనురాగాన్ని ప్రకటించినా అర్థం చేసుకోలేకపోతాడు. అతనికి తెలిసిందల్లా ఒకటి. ఆమె మెడలో నల్లపూసలున్నాయి. ఆమెకి పెళ్ళయింది. తను దూరంగా వుండాలి అని. అతను అనుకోకుండా ఆమెకు దగ్గరవుతాడు. ఆమెతో షికార్లమధ్య తిరుగుతాడు. నల్లపూసలు సరదాకి కట్టుకొన్నవని తెలిసినతర్వాత ఆమె గత చరిత్ర ఏమిటో తప్పక తెలుసుకోవాలనుకుంటాడు. పార్వతి సత్యనారాయణ దంపతులకి నాలుగో సంతానం వారిజ. ఆమె మాధవితో కలిసి పూరు విచిపెడుతుంది.

4

మాధవి వారిజను పరిచయం చేసిన డైరక్టరొక్కి వారిజ కంఠంకంటె రూపం వచ్చింది.

'నటించటం చేతనవునా?' అని అడిగాడు,

బెదిరిపోయి చూసింది వారిజ.

'చక్కగా నటించగలవు' అన్నాడు డైరక్టర్.

అలా విచిత్రమైన మలుపు తిరిగింది వారిజ జీవితం.

మొదటిసారిగా డైరక్టర్ దగ్గరగా తీసుకోబోయినపుడు బెదిరి దూరంగా తొలగబోయింది.

ఆమె చెయ్యిపట్టుకుని విసురుగా తన వీపుకు లాక్కుని బలంగా అదుముకున్నాడు అతను.

'ఇలా అయితే ఎలా నటిస్తావ్?' అంటూ.

'దానికీ దీనికీ ఏం సంబంధం? నాకు నటించగలిగే శక్తి ఉంటే పైకొస్తాను—లేకపోతే లేదు' అంది వారిజ.

పకపక నవ్వాడు.

'నీ టేలెంట్‌కు మా బోటి వాళ్ళ సహకారం లేకపోతే నువ్వెందుకు పనికొస్తావ్? నీ టేలెంట్ ఒక మైనర్ పాయింట్! మా కిష్టమైన వాళ్ళకి ఛాన్స్ ఇస్తాం—మాకిష్టం లేకపోతే, నటనకు ఏ మాత్రమూ అవకాశంలేని పాత్ర కల్పించి, 'ఏం నటించలేదని' ప్రచారం చేస్తాం—అంతా మా చేతుల్లో ఉంది. అయినా ఇంత మాత్రానికే బెదిరిపోతే ఎలా?'

అయోమయంగా అతని కౌగిలిలో వదిగిపోయింది వారిజ.

తరువాత తరువాత అర్థమయింది వారిజకు 'ఇంతమాత్రానికే, బెదిరిపోతే ఎలా?' అన్నమాటల కర్థం—అర్థమయినా కాకపోయినా ఒకటే! ఒక విచిత్రమయిన పరుగు ప్రారంభించింది—ఇది పరుగే! ఆపడానికి లేదు—ఆపితే అక్కడే గుండెలాగిపోతాయి—పరుగెట్టాలి—పరుగెట్టాలి— వేగంగా—ఇంకా వేగంగా—ఉక్కిరి బిక్కిరిగా— అప్పుడప్పుడు వారిజ లోలోపల ఏవో గొంతులు ఆక్రోశించేవి—హృదయం ఏదో ఆర్తితో కొట్టుకుపోయేది.

వెనక్కు తిరిగే అవకాశం లేదు—ముందుకే మరింత వేగంగా పరుగు—హృదయం ఆక్రోశించినకొద్దీ. భరించలేక పరుగువేగాన్ని మరింత హెచ్చించేస్తుంది.

ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇక్కడకు వచ్చింది—ఇక్కడా ఆర్థిక ఇబ్బందులే!

అక్కడ ఆ నాటి బియ్యానికి ఒక రూపాయి—ఆ పూట కూరకి ఒక అర్థ రూపాయి అవసరమయ్యేది—వాటికోసం ఇబ్బంది పడేది.

ఇక్కడ ఇబ్బంది వేలకు వేలరూపాయల ఇబ్బంది.

సరికొత్త మోడల్ కారు కొనాలి—పాతమోడల్ కారు ఏంబాగుంటుంది? అది అమ్మెయ్యాలి

డబ్బు సరిపోదు.

రేపు ఏదో చిత్రం ప్రారంభోత్సవం జరుగుతుంది—వెళ్ళాలి—మంచి చీర కొనుక్కోవాలి—ఎప్పుడూ పాత చీరలేనా?

అద్దె ఇల్లు విసుగొస్తోంది— స్వంత ఇల్లు కొనుక్కోవాలి—డబ్బు లేదు.

డబ్బులేదు—డబ్బు సరిపోదు—డబ్బు ఇబ్బంది. అక్కడి సమస్యలకు భయపడి ఇక్కడికి పారిపోయి వచ్చింది. ఇక్కడా సమస్యలే!

ఫలానా చిత్రంలో తనకు ఛాన్సియ్య లేదు—ఏదో చిన్న వేషం ఇచ్చారు—అలాంటి వేషంవేస్తే తనపేరు పడిపోతుంది.

మొన్న ఆ దామోదర్‌తో కాస్త నవ్వుతూ మాట్లాడినందుకు ప్రొడ్యూసర్‌గారు కను బొమలు ముడుచుకున్నారు—పబ్లిగ్గా సాగే ఈ వ్యవహారాల్లోనూ ఈర్ష్యలూ, కలతలూ తప్పవు.

ఈ మధ్య బొత్తిగా అవకాశాలు రావటం లేదు—ఎలా ఇలా అయితే?.

మొన్నిమధ్య తను హీరోయిన్‌గా వేసిన పిక్చర్ పూర్తిగా ఫెయిల్యూర్ అయింది.

వెధవది డైరక్షన్‌లో లోపం—కథ బలమైనది కాదు—మిగిలిన యాక్టర్లు సరిగ్గా చెయ్యలేదు—ఇన్ని కారణాలతో పిక్చరు ఫెయిలయితే. మధ్య తన కప్రతిష్ఠ—ఫలాని ఆవిడ వేషం వేసిన పిక్చర్ హోప్‌లెస్ ఫెయిల్యూర్ అని.

ఈ మధ్య రామకృష్ణకు యశోద మీద గాలి మళ్ళింది—బహుశా తన పిక్చర్లో ఆవిడనే హీరోయిన్ చేస్తాడు—పోనీలే! ఆ యశోదకేం చేతనవుతుంది నటన? ఆ పిక్చర్ ఫెయిల్యూర్ కాక తప్పదు—సమస్యలు—చికాకులు.

'ఆ పూటకి గంజిలేకపోయినా టిక్కట్టు కొని సినిమా చూస్తారు కూలిజనం—వేలక్లాసువల్లే ఎప్పటికయినా డబ్బు రావాలి మనకి—అందుకే వాళ్ళకు నచ్చేలా ఉండాలి పిక్చర్—అవార్డులు రాకపోయినా ఫరవా లేదు—' అన్నాడు ప్రొడ్యూసర్.

'ఆ పూటికి గంజిలేని కూలిజనం దగ్గిరనుంచి వస్తున్నాయి ఈ వేలన్నీ—ఈ కార్లూ, సీలింగ్‌ఫేన్‌లూ ప్లెయిన్ ప్రయాణాలూ కుషన్ సోఫాలు, డన్‌లప్ పరుపులు, దిళ్ళూ, రోజ్‌వుడ్ ఫర్నిచరూ, విదేశీ విస్కీలూ—అన్నీ కడుపు మాడ్చుకొంటూన్న కూలి జనం పిండిన రక్తాశ్రువులు.

ఆ పూట తిండికూడా లేకుండా రిక్షా తొక్కుతూ 'ఎన్‌టీవోడు బలే వేసాడ్రా!' అని మురిసిపోయే అమాయిక జనులనుండి కొల్లగొట్టిన ఐశ్వర్యం—'

చటుక్కున ఆలోచించటం మానేసింది పారిజ.

తను కూడా ఆలోచించట మేమిటి? బుద్ధి లేకపోతే సరి! అప్పటికప్పుడు షాపిం



గుకు బయలుదేరింది — రవ్వల నెక్లెస్ కొనుక్కోటానికి.

'వారిజా!' అన్న కేక విని డ్రైవర్‌కు కారాపమని కేక పెట్టింది.

చుట్టూ చూసింది—పరుగెత్తుకుంటూ వస్తున్నాడు—అస్థిపంజరంలాంటి ఆకారంతో వదులుగా వేళ్లాడుతోన్న పైజామా లాల్చీలతో—రేగిపోయిన జుట్టూ మాసిన గెడ్డంతో—రవి

ఒక్క క్షణం దిగ్భ్రమ చెందింది.

'వారిజా!' అంటూ సంబరంగా పిలిచాడు.

'హుష్!' గాభరాగా అంది వారిజ— అప్పటికే కారు చుట్టూ జనం గుమిగూడి తననూ రవినీ వింతగా చూస్తున్నారు.

తన పర్సు తీసిచ్చి, అయిదు రూపాయలు చేతులో పెట్టి— 'ఇంటికి రా! మాట్లాడుకుందాం!' అంటూ వెళ్లిపోయింది.

చాలారోజులుగా వారిజలో లోపల నిద్రపోతున్న ఏదో సుప్తచిత్త్వం మేల్కొని వారిజను నలపసాగింది—బయలుదేరిన పని మరచిపోయి డ్రైవర్‌ను కారు వెనక్కు తిప్పమంది.

మంచంమీద వాలి కుళ్లి కుళ్లి ఏడ్చింది.

చీకటి కడుపున...

వారిజ ముందే చెప్పి ఉంచటంవల్ల దర్వాన్ రవిని లోపల ప్రవేశించనిచ్చాడు.

వారిజ రవిని సాదరంగా ఆహ్వానించింది. బట్లర్ రవి ముందు ఫలహారం పళ్లాలు పెట్టాడు.

త్వరగా వాటిని తినసాగాడు రవి.

రవిని జాలిగా చూస్తూ 'మన వాళ్లంతా ఎలా ఉన్నారు రవీ!' అంది.

'బాగున్నారు—మొన్న నువ్వేసిన సినిమా ఎంత బాగుంది వారిజా! అందులో నీ డాన్సు! భలే! వారిజా! నాకూ స్టూడియో చూపించవా?'

'అమ్మ ఆరోగ్యం ఎలా ఉంది?'

'బాగానే ఉంది నీకు సినిమా ఏక్టర్లందరూ తెలుసుకదూ! నాకు చూపించవా? నన్ను షూటింగ్ చూడనిస్తారా?'

'లతకు పెళ్లయిందా?'

'పెళ్లా! ఎలా అవుతుంది? అది గంపగయ్యాళిది—అదీ అమ్మా దెబ్బలాడుకోని రోజుండదు – నిన్ను తలుచుకుని అమ్మ దాన్ని తిట్టిపోస్తూ ఉంటుంది రోజూ. వారిజా! నాకూ సినిమాలో వేషం దొరుకుతుందా?!'

'అయితే అమ్మకూ నాన్నకూ నా మీద కోపం లేదా?'

'కోపమా! కోపమెందుకు? నీఅదృష్టం ఎంతమందికొస్తుంది? ఏదీ లతను అవమను సినిమా స్టార్ కాగలదేమో!'

'వద్దు — వద్దు! లతకీ దురవస్థ వద్దు—'

'అవస్థేమిటి వారిజా! కార్లు — బంగళాలూ సోఫాలు, డబ్బు—జనం నీ పేరు చెప్పితే విరగబడతారు – నువ్వెక్కడుంటే అక్కడ తీర్థప్రజ...'

ముందున్న బల్లమీద వాలి కుమిలి కుమిలి ఏడ్చింది వారిజ—

'ఏడుస్తున్నావా? దేనికి? నీకు ఏడుపు దేనికి? లత ఏడుస్తుంది — అమ్మ ఏడుస్తుంది—నువ్వు ఏడవటం ఏమిటి?'

వారిజ గబుక్కున కళ్లు తుడుచుకుని నవ్వింది.

'అవును—ఏడవటానికి అర్హతలేని నేను ఏడవటం ఏమిటని—కదూ!'

'అంటే?'

తెల్లబోతూ అడిగాడు రవి

'ఏం లేదులే! ఇప్పుడు నే నొక్కసారి అమ్మనీ నాన్ననీ చూడటానికి వస్తే వాళ్లు రానిస్తారా?'

'ఎందుకు రానివ్వరూ? ఇప్పుడు నీ దగ్గరింత డబ్బూ, కార్లూ, మేడా— అక్కడేముంది? దరిద్రం తప్ప—'

విరక్తితో ముఖం తిప్పుకుంది వారిజ.

'సరేలే! ఇవాళ సాయంత్రం విమానంలో మనం బయలుదేరదాం—'

'విమానంలోనే! నన్ను విమాన మెక్కిస్తావా? భలే! భలే! నువ్వు చాలా మంచిదానివి వారిజా!'

వారిజ అక్కడినుండి లేచిపోయింది.

ప్రస్తుతం తనతో రాత్రులు పంచుకుంటోన్న రాధాకృష్ణకు ఫోన్ చేసింది.


'నేను మా వూరు వెడుతున్నాను—వారం రోజులవరకూ రాను—'

'హమ్మో! వారంరోజులే! అయినా ఇలా సడన్‌గా చెప్తే ఎలా? ఇప్పటికిప్పుడు నే నెవర్ని వెతుక్కోను?'

'ఎలాగో అవస్థపడుదూ! వారంలో వచ్చేస్తాగా!'

'నా సంగతి సరే! నీ కక్కడ చక్కిలిగిలి ఎవరు పెడ్తాడు?'

టక్కున ఫోన్ పెట్టేసింది వారిజ.



ఇంకా జుగుప్స, అసహ్యం, ఆవేదన తనలో మిగిలి ఉన్నందుకు తనను చూసుకుని తనే ఆశ్చర్యపోయింది.

*   *   *

వీధి గుమ్మంలో టాక్సీ ఆగినందుకే ఆశ్చర్యపోయిన లత ఒకరి వెనుక ఒకరు దిగుతున్న రనీ, వారిజలను చూసి మరింత ఆశ్చర్యపోయింది.

వారిజ పేలవమైన నవ్వుతో లతను సమీపించింది.

'గుర్తున్నానా? నువ్వు చాలా ఎదిగావ్?'

'ఎవరు వారిజక్కేనా? ఎంత మారిపోయావక్కా! ఈ రింగు లెంత బాగున్నాయో! మువ్వలు ఇంకా బాగున్నాయ్! ఈ గాజులు—అన్నీ బంగారువేనా? ఎవి



లింటాస్-LTS.220-140 TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

కాసులు? ఆ గొలుసు? ఎక్కడ చేయించావ్? ఈ చీర ఎంతకొన్నావ్? కంచి పట్టా? ధర్మవరమా?'

'లోపలకు రానియ్యి లతా! అన్నీచెప్తాను—అమ్మలేదా?'

'లే కేం? ఎక్కడికి కదుల్తుంది? మంచంమీద పడుకుని సేవలు చేయించుకోవటమేగా తన పని—అందరికి రోగాలే! తిండికిమాత్రం అందరూ తయారు—మధ్యన వండి వార్చలేక నా ప్రాణాలు పోతున్నాయి'.

'ఆపవే! కాసేపు నీగోల! వారిజకు కాస్త మంచి నీళ్ళుతే! అన్నట్లు పక్కింటికెళ్ళి వారిజ కూచోడానికి ఒక కుర్చీ అడిగి పట్టుకురా! మనింట్లోవన్నీ విరిగి పోయిన కుర్చీలు—' అన్నాడు రవి.

'ఇప్పుడే తెస్తా!' అంటూ బయలుదేరుతున్న లతను బలవంతాన ఆపు చేసింది వారిజ.

'నేను మర్యాదలకోసం రాలేదు—మిమ్మల్నందరినీ చూసిపోదామని వచ్చాను—అమ్మ దగ్గిర కెళ్తాను.'

అంతలో తూలుకుంటూ దగ్గుకుంటూ పార్వతే వచ్చింది అక్కడికి—వారిజను చూడగానే 'వారిజా!' అంటూ చేతులుజాపింది—ఆ చేతుల్లో వాలి పోయింది వారిజ.

ఇద్దరికీ కన్నీళ్ళు కట్టలు తెంచుకున్నాయి.

'ఛీ! ఛీ! ఎప్పుడూ ఏడుపులు' విసుక్కున్నాడు రవి.

'అక్కా! నీ చీర పాడవుతుంది—' కట కట లాడింది లత.

పార్వతి కళ్ళుతుడుచుకుని వారిజకు ఎడంగా నిలబడింది.

'నువ్వు వెంటనే ఇక్కణ్ణుంచి వెళ్ళిపో వారిజా!' అంది పార్వతి.

వారిజ ముఖం పాలిపోయింది—దీనంగా తల్లి వంక చూసింది.

ఆ చూపులకు గుండెలు బద్దలవుతున్నా కర్కశంగా అంది పార్వతి.

'నువ్వు చచ్చిపోయావని అందరికి చెప్పేశామమ్మా! ఇప్పుడు నువ్వు బ్రతికున్నట్లు తెలిస్తే లతకు పెళ్ళికాదు—— వెంటనే వెళ్ళు.' రవి కిదేం నచ్చలేదు.

'అదేవిటమ్మా! వారిజంటే అందరికి ఎంత గౌరవం—దీన్ని చూడటానికి ఎంత

మంది విరగ బడతారు? దానిమూలంగా లతకు పెళ్ళి కాదంటావేమిటి?'

'అవును—విరగబడతారు జనం—గౌరవంతో కాదు—లోకువతో తిరస్కారంతో కూడిన ఆకర్షణతో—ఆ విరగబడటంలోనే హేళన కూడా ఉంది—ఆ సినిమాతారల కన్న కోటిరెట్లు అందంగా ఉన్న కులస్త్రీని ఎవరైనా కన్నెత్తి చూడటానికి సాహసిస్తారా? అటు వారిజను చూడటానికి విరగబడతారు—ఇటు లతను చేసుకోవటానికి ఎవరూ రారు.'

'అవేం మాటలమ్మా! సినిమా తారలకి లక్షణంగా పెళ్ళిళ్ళవుతోంటే సినిమాతార చెల్లెలయినందుకు లతకు పెళ్ళికాదంటావేమిటి?'

'సంఘాన్ని డబ్బు పరిపాలిస్తోంది—వేలకి వేలు సంపాదించ గలిగే సినిమాతారలకి సులభంగానే పెళ్ళవుతుంది. కానీ దమ్మిడీ కట్నం ఇవ్వలేని వారిజ చెల్లెలు లతకు మాత్రం పెళ్ళికాదు.'

వారిజ చటుక్కున లేచింది.

'మీలో మీరు వాదించుకోకండమ్మా! నే వెళ్తాను—నాన్నకు నమస్కారాలనిచెప్పు—ఇంకా అలాగే ఉన్నారా?'

'ఆ! నువ్వు తప్ప ఎవరూ మారలేదు.'

వారిజ ముందుకు కదిలింది.

'అక్కయ్యా! నీరింగులు నాకిచ్చి వెళ్ళు' దీనంగా అడిగింది లత.

వారిజ తన చెవులనున్న రింగులూ, గాజులూ, మెళ్ళో గొలుసూ కూడా తీసి లత కిచ్చి బయటకు కదిలింది—అటు పోతున్న టాక్సీని పిలిచి అందులో కూర్చుంది — పరుగున వారిజను సమీపించాడు రవి.

'వారిజా! ఇంటి ఖర్చులకి బొత్తిగా డబ్బులేదు—కొద్దిగా.'

వారిజ ఒక వందరూపాయలు తీసి రవి చేతులలో పెట్టి టాక్సీతో పోనియ్యమని చెప్పి రెండు చేతులలో ముఖాన్ని కప్పుకుంది.

తరువాత మళ్ళీనాగం రోజులకే వచ్చాడు రవి వారిజ దగ్గిరకి.

'ఏం?' అంది వారిజ పొడిగా.

'ఏముందీ? మన ఇంట్లో— నీకు తెలిసిందేగా—నీకు ఇబ్బంది లేకపోతే.'

నవ్వాడు రవి జాలిగా.

వారిజ నిర్లక్ష్యంగా రెండు వందలు అతనిమీద గిరవాటువేసి 'అమ్మకి తెలీకుండా వచ్చావా?' అంది.

'భలే! అమ్మే పంపించింది నన్ను—' అన్నాడు రవి ఆ రెండువందలూ జేబులో పెట్టుకుంటూ.

మనసు భగ్గుమంది వారిజకి—కళ్ళ నుంచి నిప్పులు రాలాయి.

చెయ్యి జాపుతో 'ఆ రెండు వందలూ ఇలా తే! నేను ఏమీ కేమీ ఇయ్యను—ఎందు కియ్యాలి?' అంది.

రవి జేబూ రెండు చేతులతో గట్టిగా పట్టుకున్నాడు.

'వారిజా! నీకు తెలీదు వారిజా! నాన్న ఇంకా అలాగే తాగుతున్నాడు—లత ఏడుస్తోన్నా లతకి నువ్విచ్చిన గొలుసు అమ్మేసాడు — ఇల్లు గడవటంలేదు—ప్లీజ్...'

అసహ్యంతో ముఖం తిప్పుకుంది వారిజ.

'త్వరగా పో!'

గబగబ గుమ్మం దాటబోయాడు.

'మళ్ళీ మళ్ళీ రాకు—'

తలాడించాడు రవి.

గేటు దాటబోతుండగా వెనక్కు పిలిచింది పనిమనిషి. డబ్బున్న జేబు గట్టిగా పట్టుకుని బెదురుగా అడుగులేస్తూ వచ్చాడు రవి.

'రావద్దన్నానని మానేసేవు! మరీ అవసరమయినప్పుడు రా!'

ఎటో చూస్తూ అంది వారిజ.

వెలిగిపోయింది రవి ముఖం.

'వస్తానక్కయ్యా! తప్పకుండా వస్తాను - నువ్వింతగా చెప్పాలా! నాకు మాత్రం నిన్ను చూడాలని ఉండదూ! నాకు వీలయినప్పుడల్లా...'

'వెళ్ళు' కటువుగా అడ్డుపడింది.

తెల్లబోయి వారిజ వంక చూసి గబగబ వెళ్ళిపోయాడు రవి.

అప్పటినుండి తనకు వీలయినప్పుడల్లా రెండురోజుల కోసారి వస్తూనే ఉన్నాడు రవి.

రవిని చూస్తోన్న కొద్దీ తనమీద తనకు, రవిమీద, మనుష్యులమీద, లోకం మీద విరక్తి ప్రబలిపోతోంది వారిజలో—వీలయినంతవరకూ తనకు తోచినంత రవికి

ఇష్టోవే ఉంది—అది రవి నిజంగా ఇంట్లో ఇస్తున్నాడా, లేక మధ్యలో తను కులాసాగా ఖర్చు పెట్టుకుంటున్నాడా అని ఆలోచన రాకపోలేదు—కానీ ఆ విషయం గురించి చర్చించడానికెక్కడా చిరాకేసింది వారిజకి—

ఇటీవల వారిజలో ఉత్సాహం నశించిపోవటం—వెనుకటిలా కాకుండా నిర్లిప్తంగా ఏదో మొక్కు తీర్చుకుంటున్నట్లు తన దగ్గిరికి రావటం గమనించాడు రాధాకృష్ణ.

'దేవిగారికి గాలి మరోవైపుకి మళ్లినట్లుందే!' అన్నాడు హాస్యంగా,

పరధ్యాన్నంగా ఉన్న వారిజ— 'ఏమిటి?' అంది.

'ఇటీవల మీ ఇంటికెవరో తరుచు వస్తున్నారట కదూ! అప్పటినుంచే నువ్విలా మందకొడిగా ఉంటున్నావ్!'

వారిజ ఆలోచనలో పడింది.

నిజమే! ఎంత ప్రయత్నించినా తనకీ మధ్య ఎందుకోనూ ఉత్సాహం కలగటం లేదు—ఇదివరకూ నిజమైన ఉత్సాహంలేదు—కానీ తనను తను మోసం చేసుకుంటూ కృతకమైన ఉత్సాహాన్ని చూపించగలిగేది—ఇప్పుడదీ సాధ్యం కావటంలేదు.

'ఏం? అతనేనా కారణం?' రెట్టించాడు రాధాకృష్ణ.

'ఊ!' అంది విసుగ్గా నీరసంగా.

'ఓహో? అతనంతటి రసికుడన్నమాట!'

అదిరిపడి కూర్చుంది వారిజ.

లోకంలో ఉన్న హైన్యమంతా తన ముఖాన్నే ఉన్నట్లు అనిపించింది—కోపం రాలేదు—ఆవేదన కలగలేదు—చిత్రం! చిదర కూడా కలగలేదు—శాంతంగా చెప్పింది.

'అతను మా అన్నయ్య—'

'అన్నయ్యా? ఏ రకం అన్నయ్య?'

అప్పటికీ వెటకారమే రాధాకృష్ణ గొంతులో.

'ఒకే తల్లికి తండ్రికీ రక్తం పంచుకు పుట్టిన అన్నయ్య.'

'అయామ్ సారీ!' అన్నాడు రాధాకృష్ణ తను మనసులో నొచ్చుకుంటున్నందుకు నిదర్శనంగా వెకిలిగా నవ్వాడు.

ఈ చికాకులతో వారిజ పరుగు వేగం కాస్తం మందగించింది—వారిజ నిలబడి ఉన్న రంగం నిరంతరమూ అతివేగంగా పరిభ్రమిస్తూ ఉంటుంది—అక్కడ కాలుంచి నిలదొక్కుకున్న వాళ్ళు తాముకూడా అతివేగంగా పరుగులు పెట్టాల్సిందే! ఏ కొస్త వేగం మందగించినా వీళ్ళు తిరిగి అధః పాతాళంలోకి కూరుకు పోవలసిందే! ఈ ప్రమాదం గుర్తించిన వారిజ మళ్ళీ పరుగు అందుకొంది.

భర్త కోసం సమస్తమూ అర్పించే శీలవతి సహనాన్ని, తనమానం దుర్మార్గుల చేతిలో కోల్పోయిన కన్య ఆక్రోశాన్ని—ప్రాణాన్ని కోల్పోడానికయినా సిద్ధపడి మానాన్ని నిలుపుకొన్న పతివ్రత పావిత్ర్యాన్ని—

అతి సమర్థంగా నటించగలుగుతోంది—వేలాది ప్రేక్షకులు ముక్తకంఠంతో తనను ప్రశంసిస్తోంటే, ఏమాత్రమూ సంచలనం లేకుండా నవ్వుకోగలిగిన తనను తను అభినందించుకొంది.

ఒక అమాయక పల్లెపడుచుగా నటిస్తోంది వారిజ—ఔట్‌డోర్ షూటింగ్ కోసం పల్లెటూరికి వచ్చారు.

షూటింగ్ అయిపోయింది — ఆ పల్లెటూరు వచ్చిన వారిజ అక్కడ నాలుగు రోజులుండాలని నిర్ణయించుకొంది—మిగిలిన అందరూ వెళ్లిపోయినా.

తను నిలిచి పోయింది.

తను పూర్తిగా చచ్చిపోయాయనుకుంటోన్న హృదయ తంత్రులు ఇంకా సజీవంగానే ఉన్నాయని, తగిన ప్రేరణ లభిస్తే అవి తిరిగి స్పందిస్తాయనీ పాపం, వారిజకి తెలిసి ఉంటే అలా ఆగిపోయేది కాదు.

తనకు పరిచిత మయిన ప్రపంచాన్ని బట్టి రామచంద్ర లాంటి మనుష్యులుంటారన్నదే వారిజ ఊహించలేని విషయం — అటువంటిది రామచంద్రతో తనకు పరిచయం-అతని ప్రేమలో గాఢ శీలత్వం—భావనలో నైర్మల్యం—వర్తనలో సారళ్యం—ఇవన్నీ తనను పూర్తిగా వశపరచుకుంటాయనీ, మానవ జీవితంలోని మధుర తమ అనుభూతిని తనకు రుచిచూపి, ఇంతవరకూ తాను ఆనందమని నమ్మించుకోడానికి ప్రయత్నిస్తోన్న అన్ని విషయాల మీదా రోత కలిగిస్తుందనీ — వారిజ ఊహించుకో గలిగితే. అసలా పల్లెలో నిలిచేదికాదు—కానీ, ఇప్పుడింక చెయ్యగలిగిందేముంది?

(ఇంకా ఉంది)

మహీధరోక్తులు

మహీధర నళినీమోహనరావు



పేదవారి ఓట్లు,
విద్యార్థులకు సీట్లు
కొమ్మపెదవి, కోరుకొన్న పదవి
కొనుట సులభమన్న
ధనము నీ కడనున్న
హృదయుడవరి
ఇదా మహీధరోక్తి.

కీలక సంవత్సరంలో మీ అదృష్టఫలితాలు

మేషం–

(అశ్వి, భర, కృత్తి 1 పా)

ఈసంవత్సరం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. కొన్ని వ్యవహారాలు మలుపుగా నెరవేరినా, మరికొన్నింటిలో శ్రమ పొందవలసి వస్తుంది. వృత్తిలో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారంలో శ్రమమీద అభివృద్ధిని సాధించ గలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో మొత్తం మీద నష్టం వస్తుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. మీరు ఇదివరకు జరిపిన ఆర్థిక వ్యవహారాలవల్ల ఇప్పుడు ఇబ్బంది కలుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

స్త్రీలకు:— అప్పుడప్పుడు స్వల్ప అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది. నూతనవిధ చీరలను తెచ్చుకొంటారు.

వృషభం–

(కృత్తి 2, 3, 4 పా, రోహి, మృగ, 1, 2 పా)

ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో శ్రమ కలిగినా, దానికి తగిన ప్రతిఫలం లభించదు. మీరు కొన్ని మోమాటాలకు లొంగిపోవటం వలన చేజిక్కిన అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉంది. వృత్తిరీత్యా మీరు ప్రయాణాలు చేసి కార్యసాధన చేయగలరు. ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగ ఉంటాయి. ఉద్యోగంలో పై అధికారులు కూడా మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగ ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:—మీ ఆరోగ్యం బాగనే ఉంటుంది. కాని సంతానానికి అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగ ఉంటాయి. బంధువులకు సహాయం చేస్తారు.

మిథునం–

(మృగ 3, 4 పా, ఆర్ద్ర, పున 1, 2, 3 పా)

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు యేవో ఆటంకాలు వచ్చేటట్లు కన్పిస్తాయి. కాని మీరు చక చక్యంతో వ్యవహరించడం వలన వాటిని అధిగమించి సంవత్సరాంతానికి తగిన అభివృద్ధిని సాధించగలరు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగ ఉంటాయి. ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. మీకు ముందు ఉపయోగించగల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగ ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు కొంచెం శ్రమమీద నెరవేరుతాయి. బంధువులకు సహాయం చేస్తారు.

కర్కాటకం –

(పున 4 పా, పుష్య, ఆశ్లే)

ఈ సంవత్సరం మీరు చేసే ప్రయత్నాలు కొన్ని వ్యర్థమై పోయినట్లు కన్పిస్తాయి గని వాటి ఫలితాన్ని మీరు ముందు తప్పకుండా పొందగలరు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభిస్తాయి. వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు ప్రోత్సాహకరంగ ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరిగినా, మీ కృషిని అధికారులు గుర్తించగలరు. కోర్టువ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగ ఉంటాయి. మిత్రులకు సహాయంచేస్తారు.

స్త్రీలకు:—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు బాగ ఉంటాయి. అలంకార వస్తువులు కొంటారు.

సింహం –

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఈ సంవత్సరం వృత్తి, వ్యాపారాల్లో మీరు అనుకొనేది ఒకటు జరిగేది మరొకటి కావచ్చును. కాని మీకు వ్యతిరేకంగ యేమీ జరగదు. వృత్తిలో శ్రమమీద అభివృద్ధిని సాధించగలరు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం సామాన్యంగ ఉంటుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి అనుకూలంగ ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు సంవత్సరాంతంలో బాగ ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది.

స్త్రీలకు:—అప్పుడప్పుడు స్వల్ప అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగ ఉంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

కన్య –

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చి 1, 2 పా)

ప్రముఖ్యమైన పనులకు ఆటంకాలు రావటం అనుకోని వ్యవహారాలు నెరవేరడం వంటి సంఘటనలు జరుగుతాయి. మీరు స్వంతంగా చేసే వ్యాపారాల కంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభదాయకంగ ఉంటాయి. వృత్తిలో సాటివారితో పోటీ పెరుగుతుంది. వ్యాపారం భారీయెత్తున చేయడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. సంవత్సర ఆఖరులో అనుకూలమైన మార్పులు వస్తాయి. స్థిరాస్తి వ్యవహారాల్లో కొత్త సమస్యలు తల యెత్తవచ్చును. తీర్థయాత్రలు చేస్తారు.

స్త్రీలకు:– ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు వచ్చి సర్దుకొంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

తుల –

(చి 3, 4 పా, స్వాతి, విశా 1, 2, 3 పా)

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సంవత్సరం ప్రారంభంలో బాగనే ఉంటాయి కాని తరువాత క్రమంగ చికాకులకు గురికాగలరు. మీరు ఇదివరకు కొన్ని వ్యవహారాలను నిర్లక్ష్యం చేయడం వలన ఇప్పుడు ఇబ్బంది కలుగుతుంది. వృత్తిరీత్యా చేసే ప్రయాణాల్లో శ్రమ అధికంగ ఉంటుంది. సంవత్సరం ఆఖరులో మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. రావలసిన డబ్బు సమయానికి అందక పోవడంవల్ల మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. ఉద్యోగంలో యెవరినీ విశేషంగ నమ్మడం తగదు.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగ ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సాటివారితో మాటపట్టింపులు తగవు.

వృశ్చికం –

(విశా 4 పా, అనూ, జ్యేష్ఠ)

వృత్తి వ్యాపారాల్లో ఇదివరకు యేవో కారణాలవలన ఆగిపోయిన వ్యవహారాలను ఇప్పుడు లాభదాయకంగ పూర్తిచేయగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు తరుచుగ లాభిస్తాయి. ఆర్థికవ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీకు ముందు ఉపయోగించగల మార్పులు వస్తాయి. సాహిత్యకళారంగాల్లో సన్మాన గౌరవాన్ని పొందగలరు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాలు బలహీనపడే సంఘటనలు జరుగుతాయి. అనవసరమైన వ్యవహారాల్లో చిక్కుకొని కాలాన్ని వ్యర్థం చేసికొనే ప్రమాదం ఉంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగ ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగ నెరవేరుతాయి. విలువ వస్తువులు కొంటారు.

ధనస్సు –

(మూల, పూషా, ఉషా 1 పా)

ఈ సంవత్సరం ప్రారంభంలో సామాన్యంగ ఉన్నా, రానురాను అన్ని వ్యవహారాల్లోనూ అనుకూలతను సాధించగలరు. వ్యాపారంలో మీరు ఇదివరకుచేసిన ప్రయత్నాలు ఇప్పుడు కార్యరూపాన్ని ధరిస్తాయి. వృత్తిలో నూతన మార్గాల ద్వారా ఆదాయం పెరుగుతుంది. ఆర్థికంగ మీ స్వంతవ్యవహారాలు బాగనే ఉన్నా, ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగ ఉంటాయి. స్థిరాస్తి వ్యవహా

రంగాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి సత్ఫలితాలు వస్తాయి.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు బాగనే ఉంటాయి. పుణ్య కార్యాలు చేస్తారు.

మకరం –

(ఉషా 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా)

మీరు క్షణం కూడా విశ్రాంతిలేకుండా ఎంతో కృషిచేస్తేనేగాని యే వ్యవహారమూ సానుకూలపడని పరిస్థితి. కొంతమంది మిత్రులే మిమ్మల్ని వ్యతిరేకించే సూచనలు ఉన్నాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో మొత్తంమీద నష్టం వస్తుంది. వ్యాపార రీత్యా చేసే ప్రయాణాల్లో ప్రయాస అధికంగా ఉంటుంది. ఉద్యోగంలో యితరులు చేసిన పొరపాట్లకుకూడా మీరే బాధ్యత వహించవలసివస్తుంది. సంవత్సరం ఆఖరులో కొంత అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. రాజకీయ వ్యవహారాల్లో శత్రు సమస్యలు తలయెత్తగలవు.

స్త్రీలకు— ఆరోగ్యవిషయంలో జాగ్రత్త అవసరం. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం –

(ధని 3, 4 పా, శత, పూభా 1, 2, 3 పా)

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కన్పించిన అనుకూలత ఆఖరివరకు నిలవదు. వృత్తిలో అప్పుడప్పుడు ప్రయోజనంలేని శ్రమకు గురి కాగలరు. మీరు స్వంతంగా చేసే వ్యాపారాల కంటే భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడం వల్ల మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు. స్థిరాస్తి వ్యవహారాల్లో చికాకులు యేర్పడగల సూచనలు ఉన్నాయి. సాటివారితో మాటపట్టింపులు తగవు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగనే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సంవత్సరం ప్రారంభంలో బాగా ఉంటాయి.

మీనం –


(పూభా 4 పా, ఉభా, రేవ)

మీ స్వంత వ్యవహారాలు బాగనే ఉంటాయి. కాని కొంతమంది మిత్రులకు ఇబ్బంది కలగడంవలన మీకు కూడా శ్రమ కలుగుతుంది. వృత్తిలో అనుకూలమైన మార్పులు వస్తాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో యిదివరకు యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి యిదివరకటికంటే బాగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు బాగా ఉంటాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విహార యాత్రలు చేస్తారు.

—మహేష్

రంగుల రాట్నం



బెబ్బులి

అందం విషయం చెప్పుకోవలసి వస్తే పిల్లి కుటుంబంలో పులిదే అగ్రస్థానం. మంచి నారింజపండు రంగుమీద, నల్లని నిలువు గీతలు, పొట్టకిందుగా స్వచ్ఛమైన తెల్లనిరంగు దీనికి ఒక ప్రత్యేకత నిస్తాయి. సిలోన్‌లోలేదుకాని ఆశియాలో చాలాచోట్ల ఉంది. ఆఫ్రికాలో లేదు. ఉష్ణమండలం అడవుల్లోనేకాక, మంచు ప్రాంతాల్లో కూడా పులి సంచరిస్తుంది.

సింహంకన్న పులి భయంకరమైంది. మనుష్యుల్ని, గ్రామాల్లో పశువుల్ని చంపడానికి ఇది వెనుదీయకపోవడమే దీనికి కారణం. పులులు ఏడాదికి సుమారు 100 మనుష్యుల్ని చంపుతాయని అంచనా! పులికి చాతుర్యం, మోసం కూడా ఉన్నాయి. పులిని వేటాడడానికి సాధారణంగా ఒక మేకను చెట్టుక్రింద కట్టి చెట్టుపైని మాటు వేసి ఉంటారు. పులిమాత్రం మనిషి ప్రమేయం ఉందని గ్రహిస్తే రాదు. ఆ ప్రాంతం చుట్టు ఎన్నోసార్లు తిరుగుతుంది. ఆ చెట్టుమీద వారికి ఇది తెలియనే తెలియదు. తుపాకి గుండు దెబ్బ సూటిగా తగిలితే చావచ్చుకాని, తప్పిపోతే అది, ఆ తరవాత, ఎంతో తెలివి మీరడం, మనుషుల మీదనే ఆధారపడే ప్రమాదం ఏర్పడతాయి.


జీవిత మంతా పులులు, ఒక మగా, ఆడా కలసి దాంపత్య జీవితం గడుపుతాయి. కలుసుకోడానికి ఒక కాలం అంటూ లేదు. సుమారు 2,3 పిల్లలు పుడతాయి. 3 సంవత్సరాలలో వయసుకు వస్తాయి.

పులివాతపడ్డ మానవులు, దయ్యాలై ఆ పులి నెత్తికెక్కి కూర్చొని ఆ పులికి ఎంతో సాయంగా ఉంటారని మన ఇండియా అడవుల్లోని కొన్ని తెగల్లో నమ్ముతారు.

—ఉమ్మి కోనేటిరావు

నిరీక్షణం

జి. ఉషారాణి



సంధ్యాదేవి పశ్చిమ సిగలో బంగరు ముద్దబంతి ముడిచి మేలిమి బంగరు ముసుగును సవరించి, పచ్చని ప్రకృతి మాతను సెలవు కోరింది. 'ప్రేమ' నిద్రలేచి వొళ్ళు విరుచుకొని ఉల్లాసంతో ముందుకు నడిచింది. ఏదో వింతకోరిక! ఒక క్రొత్త కోరిక కలిగింది. ఈ లోకంలో పువ్వులేవీ ప్రేమకు నచ్చలేదు. ఒక నూతన పుష్పం కావాలి. అదే 'పూలరాణి'. ప్రేమ వెళ్ళి పూలదేవతయైన 'పారిజాతాన్ని' అడిగింది.

'పూలరాణి గులాబీ' అంది పారిజాతం.

'కాదు దానికి కోమలమైన శరీరం, తీయని పరిమళం, అందమైన రోజారంగు మృదువైన హృదయం, అన్నీ వున్నాయి. కాని హోదా, ఠీవి లేవు. రాజవంశపు స్వచ్ఛత, ధీరమైన హుందా లేదు, గులాబి కేవలం అందమైన కన్యలాగ జాలిగా, అమాయకంగా చూస్తుంది' అంది ప్రేమ.

'ఐతే కలువ పువ్వు'

'అది కాదు. దానికి స్వచ్ఛమైన నిర్మలమైన, తెల్లని వన్నెవుంది, ఠీవిగా తల పైకెత్తి నిలబడే రాచరికపు దర్పమూ వుంది. కానీ గులాబీలోని గుణా లేవీలేవు.'

'అలాగైతే రెంటినీకలిపి ఒక క్రొత్త పువ్వు సృష్టించాలి.

'ఏంటది'?

'పద్మం'

ప్రేమ సంతోషంతో అందుకుంది పద్మాన్ని. పద్మం పూలరాణిగ సృష్టించబడింది. ప్రేమ మక్కువతో పద్మాన్ని హృదయానికి హత్తుకొని ఈ లోకానికి వచ్చింది. నిర్మలమైన సరస్సులో ప్రతిష్ఠించి వెళ్ళిపోయింది.

సంధ్యాదేవి సూర్యునివెంట పశ్చిమ దిశకు నడిచింది. రేరాజు తన చల్లని హస్తాలతో తట్టిలేపగా నిద్రలేచి, వెండి జిలతారు తీగల మబ్బు తెరలు తొలగించుకొని నీలాకాశపు సౌధంతో తారకలు చిరునవ్వులు చిందించి నిరీక్షిస్తున్నాయి. వెండి వెన్నెల వర్షం కురిసి, కలువ కన్నెలు కలకలలాడి తమ రాజును పిలుస్తున్నాయి, చిరుగాలికి వికసించిన కలువల కదలికలో కొలను కలవర పడింది.

అప్పుడే తల్లి కౌగిలి వీడి లోకంలో అడుగు పెట్టింది, పూలరాణి పద్మం. విడి విడని రేకులు ఇంకా తన వహాణ రోజా వన్నె తళుకునీ, తియ్యని పరిమళాన్ని సంతరించుకో లేదు. మృదువైన లేత హృదయం ఎదిగీ ఎదగని స్థితిలోనే ఉంది' నీరజ, వనజ, సరోజ, పంకజ, వాళ్ళంతా తనలాగే ఇంకా యవ్వనాన్ని పుం… కుంటున్నాయి. తన ప్రక్కనున్న కలువలు జాబిల్లి ప్రేమ హస్తాలలో ఆడుకుంటున్నాయి. పద్మహృదయం ఎందుకో

పులకరించి ఊహాలోకాలకు పరుగులెత్తింది. అందమైన చందమామను చూస్తే అందుకోవాలని పించింది. అరమోడ్పు కన్నులతో చూస్తూ రేకులన్నీ విప్పుకొని పక్కున నవ్వింది. చుట్టూ ఈ తుమ్మెదల రొద, సీతాకోక చిలుకల అల్లరి మనస్సుకు చిరాకు కలిగించాయి. ఈ నీటిలో బురదలో పుట్టి, బురదలో పెరిగి, బురదలోనే పురుగులాగ నశించి, ఏమిటీ జన్మసాఫల్యం ? ఈ చలనంలేని శిలాసదృశ జీవితాన్ని, ఈ బందిఖానాలో బానిస బ్రతుకుని, ఈ నరకాన్ని భరించలేకపోయింది. అన్నిలోకాల అందాలు ఆనందాలూ—తనకు కావాలి—అందరి స్నేహం అందరి ప్రేమా తనకు కావాలి. మబ్బుతెరలమాటున దాగి తారలతో దోబూచులాడుతున్న ఆ చంద్రుడూ తనకు కావాలి—ఇంక నిలువలేక బయలుదేరింది, తల్లిని సెలవుకోరింది. తల్లి కోపంతో మందలించింది. బాధతో కృంగిపోయింది. 'భ్రాంతిలో పడి ఎండమావులకు పరుగెత్తవద్దని' హితవు చెప్పింది. 'అందని ఆశలకై అర్రులుచాచి మోసపోవద్దని' బతిమాలింది. 'కమలాప్తుని సుభాగమనానికై పవిత్రమూర్తివై నిరీక్షించి యుండుమని' అర్థించింది.

కాని పద్మ వినేస్థితిలోలేదిప్పుడు 'ఎప్పుడో వస్తాడని తాను చూచి యెరుగని ఆ సూర్యునికోసం అంతవరకు మొద్దులా నిరీక్షించుకొని కూర్చోవటం కేవలం మూర్ఖత్వం' అని అనుకున్నది. మాతృమూర్తి కన్నీటి బిందువులైనా తుడువకుండా, గాలిలో తేలిపోయింది. ఆడుతూ, పాడుతూ, ఆకాశాన పయనించి వెండికొండ చేరుకుంది. గగన సౌధాలలో మంచుమేడ మండపంలో నిండుజాబిల్లి సన్నిధిని వాలి అతని సౌందర్యంలో కరగిపోయింది. హృదయాలను కలిపి సమానంగా పంచుకుంది, ఆడింది, పాడింది, కాని ఎంతకాలం? కొద్దిక్షణాలే, మంచు మేడవీడి మబ్బుతెరల నన్నింటినీ తొలగించుకొని వెళ్లిపోయాడు చంద్రుడు. ఎక్కడికి? కలువకన్నెల కంటిచూపుల్లోనికి. తారల మనస్సుల్లోనికి. పద్మం కలవరపడింది. తనను విడిచిపెట్టి పోరాదంది. చంద్రుడు పద్మ స్వార్థానికి మండిపడి దూరంగా తొలగిపోయాడు: తన చెంతకు రావద్దనిహెచ్చరించాడు. వెలవెలబోయింది. పాపం! ప్రాధేయపడింది, ఏడ్చింది, కనికరించమని వేడుకుంది. కాని పద్మ కన్నీరు వృథా అయింది. ఇంక తనస్థానం ఎక్కడ? మళ్లీ తన కొలను—తనతల్లి. లేదు మళ్లా అక్కడికి తను వెళ్లలేదు. అది శ్మశానం, నరకం! ఆ జీవితం తనకు అక్కరలేదు


ఐతే ఇంకెక్కడికీపయనం? వికశిత నేత్రాలతో నలువైపులా పరికించి చూసింది దూరంగా మరో అందమైన లోకం! కళ్లను జిగేల్ మనిపించే ఆలోకపువెలుగు! ఆలోకంలో అందంగా వెలిగిపోతున్న ఆదివ్యమంగళ విగ్రహం ఎవరిది? ఆమన్మథ మూర్తి ఎవరు? 'కుజరాజు' మందహాసంతో ప్రేమమాలికలు ధరించి తనవైపే చూస్తున్నాడు. పద్మం హృదయం ఉప్పొంగి తేలిపోయింది. క్షణంలో విలాసంగా 'కుజుని' స్నేహబాహు వల్లరిలో వాలింది. వింతలోకాల వింతసౌందర్యాలు, స్నేహబంధాలు పద్మ హృదయాన్ని మురిపించాయి. తన అదృష్టానికి మురిసిపోయింది. విరిసిన రేకుల సౌరభాన్ని వెదజల్లి 'కుజుని' మైమరపించి ఉల్లాసంతో నృత్యం చేసింది. ఎంతసేపు? మరుక్షణంలో భయంకరమైన పిడుగుల గర్జన! సుడిగాలుల భీకర విలయ తాండవం. ప్రకృతి ప్రళయమై లోకాన్ని కదిలించింది. ధూళిరేగి పద్మ కళ్లలో దుమ్ము నిండింది. సుడిగాలి తనని విసరికొట్టింది. 'కుజరాజు' నుండి దూరంగా ఇంకాదూరంగా ఎక్కడికో తేలిపోతూవుంది తను ఆపేశక్తి తనలో లేదు. భయంతో కెవ్వున అరచి కళ్లుమూసుకుంది రెండు చేతులతోనూ. చీకటి! కటిక చీకటి! ఈచీకటిలో ఎక్కడికీ తన పయనం? ఎంత దూరం; ఎంతవరకూ? ఇంతలో మసక చీకట్లు తొలగి వెలుగువచ్చింది. కాదు, తనే ఏదో వెలుగులోనికి వచ్చింది. కళ్లు తెరచి చూసింది. ఏమిటీ వింతవెలుగు!? తన దేహచ్ఛాయలో కలసిపోయే గులాబీ వన్నె వెలుగు! ఆ గులాబీ వెలుగులో అదొక వింతలోకం! ఆ వెలుగునంతటినీ తనలో ఇముడ్చుకొని మేరువులా నిలచిన ఎవరా సౌందర్యమూర్తి!!? ఈ లోకానికి రాజు! 'బుధుడు' పద్మం తన అదృష్టం అనుకుంది.

లోకంలో ఎవ్వరికీ లభించని ఆ అందాలు ఆనందాలు తనకు నిజంగా ఇలా లభించటం తన అదృష్టం! క్షణంలో బుధుని సన్నిధిని వ్రాలింది. బుధుడు ప్రేమతో లేవనెత్తి ఆదరించాడు. స్నేహం లోని మాధుర్యాన్ని చవిచూపించి పద్మాన్ని మైమరపించాడు. బుధుని దివ్యసన్నిధిలో తన జీవితం సార్థకం కావాలనీ, ఎన్నో కోరికలతో ఆక్షణంలోనే ఎన్నోకలలుకంటూ అతని విశాలవక్షంలో ముఖందాచుకొని నిద్రపోయింది. బుధుడు ప్రేమతోలాలించి ఆలోచిస్తున్నాడు. ఇంతలో పద్మం నిద్రలో త్రుళ్లిపడింది. అదొక భయంకర దుస్వప్నం! భయంకర రూపాలు, వికృత శబ్దాలూ ఆమెను చుట్టుముట్టాయి. రక్కసి మూకలు, అస్థిపంజరాలు ఆమెను పట్టుకున్నాయి. ఎక్కడికో ఈడ్చుకుపోతున్నాయి. పెనుగులాడి వదిలించుకొంది. భయంతో అరచి కళ్లుతెరచింది. ఏమిటి? కలా! నిజమా!? తన బుధుడు ఎక్కడ? ఏమిటది? తనచుట్టూ ఎర్రని రక్తపుకాంతి!? బుధునికోసం గులాబీ మేడలన్నీ వెదికింది, ఎలుగెత్తి పిలిచింది. బుధుడు కన్పించలేదు. పలుకనూలేదు!? ఎందరో దివ్యాంగ నలుగట్టిగా నవ్వుకుంటూ వస్తున్నారు ఎవరు? అప్సరసలు! కిన్నెరలా? గంధర్వకన్నెలా? జవాబులేదు. తన్నుచూసి హేళనగా నవ్వుతున్నారు. తన బుధుని చూపమని వారిని అర్థించింది. క్షణంలో ఆకన్యలు కోపంతో గర్జించారు, 'తక్షణం ఈలోకం విడిచివెళ్లిపో, పో!! లేదా భస్మమైపోతావు పోపో!!' పద్మ హృదయం పగిలింది, తన బుధుని ఒక్కసారి చూపమని జాలిగా వేడుకుంది. కాని ఎవ్వరూ తన ప్రార్థన వినలేదు, ఎర్రని రంగులో కరిగి గాలిలో తేలిపోయారు.

పద్మం భారంగా నిట్టూర్చి చుట్టు చూసింది అంతా శూన్యం, మళ్లీ చీకటి! ఎవ్వరూ లేరు. ఇప్పుడు ఎక్కడికీ తన పయనం!? అంతులేని ఈ విశాల విశ్వంలో తనకు స్థానమేలేదా!?? తాను చేసిన పాపం ఏమిటి? ఆ భగవంతునికి ఎందుకీ పక్షపాతం? వెయ్యనివేరానికి తన కెందుకీశిక్ష? ఆలోచిస్తూ దారిలేని వింతలోకాలలో ఎగురుతూవుంది పద్మం. కనుచూపుమేరలో ఒకదివ్య భవనం—నీలం

వెలుగుల్లో నీలంగా మెరిసిపోతూ! నీలాలు తాకిన ఆ సౌధం దివ్యకాంతులీనుతూ వుంది! ఆకర్షించిన ఆ వింతలోకంలో పద్మం దిగింది. నీలివర్ణపు ఎంతకాంతులతో, మనోహరదృశ్యాలతో కన్నులపండువగావుంది. రాజభవనంలో ఉద్యానవనం, ఆవనంలో నీలిపుష్పాల నీలికొలను. ఆకొలనులో జలకాలాడుతున్న కన్యలెవరు? ఆనీలి కన్యలమధ్య బంగారువన్నెలో మెరిసిపోయే ఆ రాజకుమారుడెవరు? అది 'అంగారక లోకం' అతడు అంగారక రాజకుమారుడు! అతనితోకలిసి జలకాలాడుతున్న ఆ జలకన్యలను చూచి ఈర్ష్యపడింది. చివాలున రాకుమారుని సరసను వాలింది. రాకుమారుడు పద్మాన్ని చూసి లోకాన్ని మరచిపోయాడు. తన బంగారు ఎన్నెకు ఆ గులాబీవన్నె 'భగవంతుడు పంపిన తన ప్రేయసి' అనుకున్నాడు.

పద్మం రాకుమారునితో అంతఃపురం చేరిం




లింటాస్-L.32-140 TL
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

వేది. 'ఈలోకానికి ను రాణి—రాకుమారుని 'హృదయానికి రాణి' అని తన మనసుకు చెప్పుకుంది. తన అక్కలు, చెల్లెండ్రు—పంకజం, జలజ, కమల, సరోజలను తలచుకొని 'అమాయకులూ, మూర్ఖులూ' అనుకుంది. జాలిపడింది వారిమీద. సింహాసనంపై రాకుమారుని ప్రక్కన కూర్చుంది. అతని వక్షంపై వాలి ఏవో ప్రియవాక్యాలతో అమృతాన్ని నోటికి అందిస్తూవుంది. ఇంతలో అంతఃపురం చుట్టూ కోలాహలం! జనసందోహం! ఎందుకు? ఏమిటా కలకలం?? ప్రజల తిరుగుబాటు విప్లవం!! పద్మంచేతి అమృత పాత్ర ఎగిరి నేలపడింది. అమృతం నేల పాలైంది. ప్రజలు రాకుమారుని నిర్బంధించారు. 'పరలోకపు స్త్రీ; పరజాతి స్త్రీ; ఈలోకానికి మహారాణి కానేరదు! అది అసంభవం!! ఈలోకం అంగీకరించదు! రాకుమారులు ఆమెను వెడలగొట్టాలి!!' ఇదీ జనతావాణి. రాకుమారుని అభ్యర్థన ప్రజలు మన్నించలేదు. కనీసం పాదదాసిగానైన తన స్థానం నిల్పమని వేడుకుంది పద్మం! జనతావాణి సమ్మతించలేదు.

'తక్షణం ఈ లోకాన్నే వదలిపో! ఫో ఫో!' అంటూ ఘర్జించాయి వెయ్యి కంఠాలు. పద్మ హృదయం గజ గజలాడింది. గట్టిగా కళ్ళు మూసుకుంది. కన్నీటితో తడిసింది హృదయం. కన్నీళ్ళు వర్షించగా గమ్యం తెలియని గమనంలో ఎగిరిపోతూవుందిపద్మం. ఎక్కడికి ? ఏమో! తనకు తెలియదు. విధి తీసుకువెళ్ళిన చోటికి! గుండె రాయిచేసుకొని అనంతంలో సాగిపోతూవుంది. ఇంతలో ఒక వింతయిన వెలుగు. ఆకుపచ్చని వెలుగులు విరజిమ్ముతున్నాయి. పద్మ ఆగింది. ఆ లోకంలో దిగి కుతూహలంగా చూడసాగింది. పచ్చనిమేడలు, పచ్చనినీరు, అంతా వింతగా వుంది. ఇంకా ముందుకు సాగింది పద్మ. ఏవో రక్కసి రూపాలు భయంకరంగా ఎదురుగా వస్తున్నాయి. భయం వేసింది. వారి శరీరం కూడా పచ్చగా వుంది. కళ్ళు ఎర్రగా అగ్నికణాలులా వున్నాయి. పద్మ యింక నిలువలేక ఎగిరిపోయింది. ఇదే 'నరక'మేమో!' అనుకుంది. లేక 'యమలోక మేమో!' అది 'శుక్ర' లోకం. రాజా

(58వ పేజీ చూడండి)



తేలికగా, హుందాగా మరియు పొదుపుగా



మాడల్ MEI–16 బాండ్ 3
ఆల్ వరల్డ్, 7 ట్రాన్సిస్టర్స్ అండ్ డైడ్.
6 వి. 4 సెల్స్ 950 ఎవరెడీ లేక దానికి
సమానమైనవి. ఖరీదు & మన్నికైన
21×12×5cms. WT. 1 కేజి మెటల్
డెకొరేటెడ్ కాబినెట్. ధర: రు. 165.
లెదర్ కేస్ మరియు స్థానిక పన్నులు అదనం.

మావద్దగల అనేక యితర మాడల్స్‌కై మాతో సంప్రదించండి.
కావలసిన ఇతర వివరాలకు మీ స్థానిక డీలర్లను సంప్రదించండి లేక మాకు వ్రాయండి.
ప్రతినిధులు లేని ప్రాంతములందు డీలరు కావలెను.

ఆకాష్ ట్రాన్సిస్టర్లు

Akash transistors

మెస్సర్స్ మధు ఎలెక్ట్రానిక్స్ (ఇండియా) ప్రైవేట్ లి॥
67-D, (A.S.V.), కమలా నగర్, ఢిల్లీ-7.

లోకల్ డీలర్లు:— * ఆర్. ఎం. ఎస్. రేడియో హౌస్, 114, రైల్వే స్టేషన్ రోడ్, తిరుత్తురైపూండి. * రాధా కార్పొరేషన్, 5, కోవిల్ వీధి, దిండిగల్. * బెరి రేడియో హౌస్, 284, రామనాధ్ రోడ్, మధురై. *విజయరాజ్ రేడియో సర్వీసింగ్ సెంటర్, నెం. 70-ఎల్.ఎఫ్.వి.ఎం. రైల్వే ఫీడర్ రోడ్, రామనాధపురం. * వీనస్ ఏజెన్సీస్, 42-ఎ, తేరు వీధి, సేలం-1. * మురళి ఎలెక్ట్రానిక్స్, 102, కుమరన్ రోడ్, తిరుప్పూరు. * ముత్తుకుమార్ రేడియో హౌస్, 54, పండరినాద్ కోవిల్ వీధి, కరూరు. * రేడియో ప్యాలెస్, కన్నన్ బజార్, కారైకుడి. * రామన్ & కంపెనీ, రైల్వే ఫీడర్ రోడ్, తెన్‌కాశి. * ఫాతిమా ప్యాలెస్, పెనాడం. * రాయల్ రేడియో, 79 బిగ్ బజార్ కొత్తనల్లూరు. * కందన్ & కంపెనీ, 22, జవహర్‌లాల్ నెహ్రూవీధి, పాండిచ్చేరి. *ఉమా ఎలెక్ట్రికల్స్, వి.ఆర్ విజయపురం, తిరువారూరు.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వి. ఎం. హెచ్, కానాల

మావారిచేత సిగరెట్లు మానిపించాలని పెళ్లి అయినదగ్గరనుంచీ (ఎనిమిదినెల్లు) ప్రయత్నిస్తున్నాను. నా కంఠశోషే తప్ప ఫలితం కన్పించడంలేదు...

అయినా అంత సాధింపయితే అవతలివారి పంతం సడలుతుందా? సుభావంగా ఊరుకుని చూడండి.

ఎ. సి. కె, చైన్‌పూరు

చేతిలో చెయ్యి వేసి నమ్మకం చెప్పి ద్రోహంచేసిన వ్యక్తిని ఏమనాలి?

ఏమీ అనకూడదు. ఒట్టేసేస్తానే ''తూచ బొడ్డు' అనుకుని ఉంటాడా వ్యక్తి!

కె. వి. ఎస్, తిరుపతి

'తొలిచూపులోనే ప్రేమించా' నంటూ ఉత్తరం రాసిన అమ్మాయి అన్యాయంగా నన్ను యిరికిస్తే కష కట్టి అవమానించాలా? ఏదో ఫేషనుకి ప్రేమించింది కాబోలు అని ఊరుకోవాలా?

నీ సుదీర్ఘమైన లేఖ చదివాక ఆ అమ్మాయి పడవలసిన బాధ నువ్వు పడుతున్నావేమో అనిపించింది తమ్ముడూ. యువజీవితంలో ఇలాంటివి అనుభవాలు......వీటి కంత ప్రాముఖ్యం ఇవ్వడం నీలాంటి చదువుకుంటున్నకుర్రాడికి తగదు. హాయిగా చదువుకో.

బి. వి. ఎస్. ఆర్, హైదరాబాదు

కొన్ని అనివార్య కారణాల వల్ల పెళ్లి చేసుకున్నాను. నాకు చదువు కోవాలని పట్టుదలగా ఉంది. నా తల్లి తండ్రులు చదువు మానేయమని బలవంత పెడుతున్నారు.

అనివార్య కారణాల వల్ల ఏ పనైనా చేయవచ్చు కాని పెళ్ళి ఎలా చేసుకున్నావు నాయనా. తీరా పెళ్ళి చేసుకున్నాక ఆ భార్యని పోషించే ప్రయత్నం చేయకపోతే—నలుగురూ నవ్వరా?

ఎస్. ఎస్. జి, నిజమాబాద్

కుటుంబనియంత్రణపై మీ అభిప్రాయం ఏమిటి?

అవశ్య పాటించదగ్గ వ్రతం అని.

వి. ఎస్. ఎమ్, దార్లపూడి

మీ జనన తేదీ ఇనుమడించి...

డిసెంబరు పందొమ్మిదివందల ముప్ఫయి, ఏం జాతకం రాస్తారా?

ఆర్. కె, విశాఖపట్నం

నేను ప్రేమించాను...

మంచిది. ''ప్రేమ నిచ్చిన ప్రేమ వచ్చును ప్రేమ నిలుపక ప్రతుకు చీకటి'' అన్నారు మహాకవి గురజాడ.

ఆర్. వి. ఎస్, కర్నూలు

రాజకీయ రంగంలోను, సాంఘిక సేవలోను తిరిగే స్త్రీల పై పురుషులకు గౌరవం ఉండదు కారణమేమిటి?

బహుశా జలసీ అయివుంటుంది.

బి. ఎమ్. పి, విడపనకల్లు

మానవ జీవితానికి ప్రయత్నం గొప్పదా? అదృష్టం గొప్పదా?

ఎప్పుడూ ప్రయత్నానికి అదృష్టం కలిసిరావాలి.

వి. డి, తిరుపతి దగ్గర

మెట్రిక్యులేకి కట్టాలంటే పరీక్షకు ఫీజు ఎక్కడ కట్టాలి?

రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ వాల్తేరు, అని వ్రాస్తే—మెట్రిక్యులేషన్ వివరాల సిలబస్సు, డబ్బు కట్టవలసిన పద్ధతులు అన్నీ తెలుస్తాయి.

వి. వి. కె, గుంతకల్లు

మా అన్నయ్యకి అంత మంచిపేరు లేదు. మా జీవితాలన్నీ దుర్భరం అవుతున్నాయి.

అందుకే అధర్మవర్తి అయిన వ్యక్తి తన వారినీ చెరచి, పిదప తనూ చెడతాడు అంటారు.

కె. కాకినాడ

ప్రేమించడం చెడ్డపనా అక్కయ్యా?

'ప్రేమించుటకంటె సద్వ్రతమేముంది' అన్నారు పెద్దలు.

డి. వి. ఆర్, మద్రాసు

ఈ రేసుల్లో బాగా గెలిచాను. ఇంకా ఆడాలని ఉంది. గెలుస్తానంటారా?

జూదపు సిరి యాసపడంగరాదు!

ఎస్. కె. ఏల్, రాజమండ్రి

నాకు మా శ్రీమతి కేదైనా బహుమతి ఇవ్వాలని ఉంటుంది—ఆమె చేసే సేవలకి. ఏమిస్తే తగును?

నాతికి ప్రాణములిచ్చిన నప్పు దీరునే? అన్నారు విశ్వనాథ.

వి. కె, దార్లపూడి

అందమైన వాటిని పదేపదే చూస్తే తప్పా అక్కయ్యా?

చూడదగినదైన చూడంగలిగేదయినా తప్పేమి లేదు!

ఎస్. పి. ఆర్, మద్రాసు

పిల్లలకని రోజూ వెన్న వాడుతాను. అది పాడై పోకుండా ఉండే మార్గం లేదా?

గోకెనలో పెట్టి నీళ్ళుపోసి ఉంచితే పాడవదు. రోజూ నీళ్ళు మార్చి కొత్తవి పోస్తూ ఉండండి. ఇలా చేస్తే వారం పది రోజులు వాడుకోవచ్చు.

జె. వి. ఆర్, అనంతపురం

ఉత్సాహం లేక ఏ పనీ పూర్తి కావడం లేదు.

అలా అంటే ఎలా? సకల యత్నములకు, సకల కార్యములకు మనిషికి మూలం ఉత్సాహమేకదా?

బి. డి. డి, నెల్లూరు

ఎంత సుఖమున్నా మనస్సుకు కష్టంగానే ఉంటూంది. ఎలాగ?

ఇనుమలేని సుఖమెంచుక కానము అన్నాడు అన్నమయ్య. అది లోక రీతి.

ఎస్. పి, జగిత్యాల

అసభ్య శృంగార సన్నివేశాలలో పాల్గొంటున్న మన తారలు స్త్రీ జాతికే తలవంపులు తెచ్చి పెడుతున్నారంటారా కాదా?

వారు నటిస్తున్నారేగాని జీవించడంలేదు. అది గుర్తించండి.

జి. ఆర్. ఆర్, కాకినాడ

కావలసినంత ఆస్తి ఉంది. కాని నాన్నగారు డబ్బుకోసం పడే కక్కుర్తి, పెట్టే యిబ్బంది కళ్లతో చూడాలేగాని నమ్మలేం, వీరి నెలా మార్చడం?

అందుకే వైభవం కల్గి లోభికి సౌఖ్యం సున్న అన్నారు.

యం. కె, తిరుపతి

అవినీతి ఇంతగా పెరిగిపోవుటకు కారణం ఏమిటి?

కలికాలం అందామా?!

యం. యం. ఆర్. కె, కడప

నా జీవితంలో తొలిసారిగా ఓడిపోయాను. నా మనస్సుకు శాంతి కావాలంటే ఏం చేయాలి?

ఏమిటి ఓ పతితని ఉద్ధరించడంలోనా? పొరపడుతున్నారు. ఒకరిని ఉద్ధరించాలని ప్రేమించడం తప్పు.

ఎమ్. ఎల్. ఆర్, కర్నూలు

మేం బాగున్నప్పుడు అంతా పలకరించేవారు. ఇప్పుడు ముఖం చాటు చేస్తున్నారు. ఏం మనుషులో?

పొగడ్తలు, అభిమానాలు సంపదలకేగాని ఆపదలకు కావు తమ్ముడూ.


మీరెప్పుడూ ఆడాళ్లు మగాళ్లను తంతున్నట్టు కార్టూన్లు వెయ్యరెందుకు?
అలావేస్తే మావిడ తంతుంది!
మరి నేను మాత్రం ఏం వేసేది! ఆడాళ్లు మగాళ్ల మీద పెత్తనం చేస్తున్నట్టు కార్టూన్లు వేసే వాళ్లందరికి తన్నిరమ్మంది మావిడ!
ఆడాళ్లమీద అలాంటి కార్టూన్లు వెయ్యొద్దని హెచ్చరికగా ఓ వ్యాసం గూడా రాశారుగా- అప్పుడైనా మానాల్సింది!
'రాణో' అనే అమ్మాయి పేరుతో కార్టూన్లు పడుతుంటాయే - అవి వేసేది ఈయనేరా!
షోక్ కోసం అలా వేస్తామేగాని - నిజంగా ఆడాళ్లు మగాళ్లని తన్నడం జరగదోయ్!
నిన్న ఉమన్స్ కాలేజి రోడ్డు మీద పోతున్నప్పుడు మా ఫ్రెండొహాడు పెద్దగా పేరెట్టి పిల్చాడంతే! వాడికి నేనీమధ్య కార్టూన్లు వేస్తున్న సంగతి తెలీదు లాఘుంది!


దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
69 సంవత్సరములనుండి
ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు 17

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5-50.
(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS.
(WAT-7) Beat No. 13. Aligarh.

రు. 20 కి గడియారం పొందండి

మాచే క్రొత్తగా కనిపెట్టబడిన స్కీము ద్వారా రు. 147 విలువగల మా రోమర్ పాపులర్ వాచీని రు. 20 లకే పొందండి
నేడే మీ ఆర్డరు పంపండి.



Romer Agencies, (AP-15)
Box 1441, DELHI-6.

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్

నెలకు రు. 10/- వంతున సులభముగా చెల్లించి రు. 320 వెలగల 'బేబీ క్వీన్' పోర్టబుల్ 3 బ్యాండ్స్, ఆల్ వరల్డ్ 8 ట్రాన్సిస్టర్లు పొందండి. వివరములకు :



ATLAS CO., (AP-22)
Box No. 1329, Delhi-6.

వారఫలం

29-3-68 శుక్రవారం మొదలు 4-4-68 గురువారం వరకు

మేషం: వృత్తివ్యాపారాల్లో ఊహించని చికాకులు తొలగిపోతాయి. వ్యాపారంలో ప్రయోజనంగల సంభాషణలు జరుపగలరు. ఆర్థిక వ్యవహారాలు వారం ఆఖరులో బాగ ఉంటాయి. సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగ ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం: వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. మీ తాలూకు వస్తువులుపోయే ప్రమాదం ఉంది. వ్యాపారంలో ఆదాయం బాగ ఉంటుంది. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగ ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మిథునం: ఆదాయం మాట ఎలాగ ఉన్నా, అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగ ఉంటాయి. సాహసంతో కూడిన వ్యవహారాలు వారం మధ్యలో లాభిస్తాయి. ప్రయాణాలు ప్రోత్సాహకరంగ ఉంటాయి. వారం ఆఖరులో చికాకులు కలుగుతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. విలాస వస్తువులు కొంటారు.

కర్కాటకం: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. సమయానికి యేదో ఒకవిధంగ డబ్బు చేతికి వస్తుంది. ఉద్యోగంలో అధికారుల అభిమానాలను పొందగలరు. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగ ఉంటాయి. పజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగ ఉంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

సింహం: వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగ ఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగంలో మీ కృషి రాణిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. కోర్టు వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగ ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

కన్య: కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. సాహసంతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. వృత్తిలో నిగూఢమైన అవకాశాలు లభిస్తాయి. ప్రయాణాలలో సఫలం చేస్తారు.

స్త్రీలకు — స్వల్ప అనారోగ్యం చేస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

తుల: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగ ఉంటుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగ ఉంటాయి. అధికవ్యయం జరుగుతుంది.

వృశ్చికం: కొన్ని వ్యవహారాల్లో ముంగిసమాటలకు లొంగిపోవడం వలన కార్యభారం పెరుగుతుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. ఆర్థిక వ్యవహారాలు వారాంతంలో బాగ ఉంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగ ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు: వృత్తి, వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగ ఉంటాయి. సాహసంతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. సాటివారితో మాట పట్టింపులు తగవు.

స్త్రీలకు— బంధువులకు సహాయం చేస్తారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మకరం: మీరు సొంతగనే ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగ ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో ముంగిసమాటలు తగవు. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన వ్యవహారాలు శ్రమమీద ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగ ఉంటుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగనే ఉంటుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

కుంభం: వృత్తిలో అనుకూలవార్తలను వింటారు. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగ నెరవేరుతాయి. రాజకీయ వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. పజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— విలాస వస్తువులు కొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. ఆర్థిక వ్యవహారాలు వారం మధ్యలో బాగ ఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగంలో మీ కృషి రాణించగలదు. కోర్టు వ్యవహారాలు అనుకూలంగ ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగ ఉంటుంది. బంధు [illegible]

—మహేశ్వర [illegible]

గులాబీ పువ్వులు

ఉగాది పండుగ దగ్గరకొస్తోంది. ఏదైనా పండుగ వస్తోందీ అంటే, ఆవేళ ఏమిటి వంట చేయాలా అని ఆలోచిస్తుంది ప్రతి గృహిణి. ఆధునిక గృహిణి ఆలోచనలు, ఎంతసేపూ నవ్యత్వంవైపు మొగ్గు చూపుతూ ఉంటాయి. ఎప్పుడూ వండినవే వండడంగాక, ఏదైనా క్రొత్త రకం చేయాలనిపించడం సహజం. ఈ గులాబీ పూలు తీపి, కారం కూడ చేసుకోవచ్చు.

మన వైపుల, గులాబీ పువ్వులు చేసే ఇనప అచ్చులు కావిళ్లలో పెట్టుకుని, వీధుల్లోకి అమ్మడానికి తెస్తూంటారు. ఎంతోమంది వీటిని చూసే ఉంటారుగాని, మనలో చాలామందికి వీటిని తయారు చేసేవిధం చేతకాదు. వీటిని తయారు చేయడమంటే అదేదో బ్రహ్మాండం క్రింద, ఒక పట్టాన కుదరని పిండివంట క్రింద జమకట్టి వెను తీస్తూంటారు. కాని నిజానికి వీటిని తయారు చేయడం చాలా సులభం. చూడటానికి, ఎవరికైనా పెట్టడానికి కూడ కంటికింపుగా, ఎంతో రుచిగా ఉంటాయి.

ఈ పువ్వులు శనగపిండితోటే, మైదా పిండితోటి కూడ చేస్తారు.

ముందు శనగపిండితో చెప్తాను. ఈ పిండిని జల్లించి, అందులో సరిపడ ఉప్పూకారంవేసి బజ్జీల పిండిమాదిరి కలుపుకోవాలి. మరీ గట్టిముద్దలానూ ఉండకూడదు. పల్చగానూ ఉండకూడదు.

కళాయిలో నెయ్యివేసి, కాగాక గులాబీ పువ్వు అచ్చు తీసుకుని ఆ నేతిలోముంచాలి. 5 నిమిషాలయాక యివతలకుతీసి, పిండిలో పువ్వు సగం మునిగేలా ముంచి, వెంటనే తీసి పొయ్యిమీదనున్న కళాయిలో పెట్టాలి. అచ్చునేతిలో పెట్టిపెట్టగానే, అచ్చునుంచి పువ్వు దానంతటదే నేతిలోకి విడిపోతుంది. ఒకవేళ విడకుండా అచ్చుకు కొద్దిగా ఎక్కడో పట్టుకున్నాగాని, వెంటనే మనం చమ్చాతో, పువ్వు విరగకుండా, నెమ్మదిగా విడిపోయేలా క్రిందకు నొక్కాలి ఎర్రగా వేగాక తీసేయాలి.

పువ్వుకీ పువ్వుకీ మధ్య, ప్రతిసారి అచ్చుమాత్రం కాగుతున్న నేతిలో పెట్టి, 2, 3 నిమిషాలుంచి, మరి పిండిలో ముంచుతూండాలి.

మైదాపిండితో కూడ యిలాగేచేయాలి ఈ పిండితో చేస్తున్నప్పుడు ఒక్క ఉప్పు మాత్రమే వేయాలి కారం వెయ్యకూడదు.

ఈ రెండురకాల పువ్వులు కారానివి. ఇంక తీపి పూలు చేయడానికి మైదాపిండే బాగుంటుంది.

చక్కరలో కొంచెం నీరుపోసి పొయ్యిమీద పెట్టాలి. చక్కర కరగ్గానే ఆ నీరు మైదాపిండిలో వేసి గరిట జారుగా కలుపుకోవాలి. చక్కర మాత్రం పిండికి సరిపడ తీపి చూసుకు కలుపుకోవాలి. మిగతా అంతా యింతకుముందు పువ్వులు తయారు చేసినట్టుగానే.

ఈ తియ్యటి గులాబీలు మరోరకంగా కూడ చెయ్యొచ్చు.

ముందుగా చక్కర లేతపాకం పట్టుకుని అంటె వేళ్లతో పట్టుకుచూస్తే తీగరావాలి. దీనిని పొయ్యిపక్క పెట్టుకోవాలి. మైదాపిండిలో చిటికెడు ఉప్పు వేసి, కలిపి గులాబి పూలు చేసుకోవాలి. ఒకో పువ్వూ నేతిలోనుంచి తీయగానే, యీ పాకంలో ముంచి, పళ్లెంలో విడివిగా పెడుతూండాలి. పాకం ఆరాక, ఒకో పువ్వుపైని, తెల్లగా పాకం పేరుకుని, చూడడానికి తెల్లగా అందంగా ఉంటాయి.

ఈ పువ్వులు కుదరడం కుదరకపోవడం అంటూ మన చేతుల్లోనే వుంది. తక్కువ పిండితో చాలా పువ్వులవుతాయి. ముందుగా కొంచెం పిండి తీసుకుని చిన్ని స్పూన్లు గిన్నెలో కలిపి చూసుకుని, వండి చూడండి బాగా కుదిరాక ఎక్కువ చేసుకోవచ్చు.

మొదటిది పిండిని కలపడం. మరీ జారుగానూ కాక, ముద్దలానూ కాక సమంగా చూసుకు కలుపుకోవాలి.

రెండవది, పువ్వు అచ్చును పిండిలో పూర్తిగా ముంచకూడదు. సగంగాని, 3 వంతులవరకూగాని ముంచవచ్చు.

తర్వాత ప్రతిసారీ, అచ్చును పిండిలో ముంచేముందు, కాగుతున్న నేతిలో 2, 3 నిమిషాలు ఉంచడం.


పొరపాటున యిలా ఉంచడంగాని, ఎక్కువసేపు ఉంచారంటే, అచ్చును పిండిలో ముంచి ముంచగానే, పిండి అచ్చుకు పట్టుకోక, జారిపోతుంది. కనుక అచ్చును చాలాసేపు వేడిచేయకూడదు.

ఇవన్నీ జాగ్రత్తగా గమనిస్తూ చేస్తే ఎంతో చక్కగా కుదురుతాయి. గులాబీ పువ్వులు పేరుకు తగ్గట్టుగానే తినడానికి, అతిథులకి పెట్టడానికీ కూడ గమ్మత్తుగా ఉంటాయి.

ప్రతిసారీ ఒకేరకం పిండివంటలు, చేసినవే చేయడంగాక యీసారి యివి ప్రయత్నించి చూడండి.

—శ్రీమతి రాధా రఘువ

కొత్త శీర్షిక ప్రారంభం



వాణిశ్రీ

కుమారి కె. సుజాత, పాండురంగపేట

మీరు నటించిన సినిమా చూస్తుంటే మీకేమనిపిస్తుంది?

ఒకదాన్ని చూచి మరొక దానిలో యింకా బాగా చెయ్యాలనిపిస్తుంది.

చాపరాల సరస్వతి, శిరిపురం

నేటి కుటుంబ నియంత్రణపై మీ అభిప్రాయం?

అంటే!

కొత్త శివరామకృష్ణ ప్రసాద్, వేజెండ్ల.

'మరపురాని కథ'లో మరువలేని నటనను ప్రదర్శించిన మిమ్మల్ని ఎలా అభినందించాలండీ? అక్కయ్యగారు, అభ్యంతరం లేకపోతే మీ అడ్రస్ ప్లీజ్?

అభిమానానికి హద్దు ఎక్కడుంది తమ్ముడుగారు, నా అడ్రస్ తెల్పడానికి అభ్యంతరం దేనికి! నం. 8, సుబ్బాలింగపురం; మద్రాసు-24.

టి. ఎ. దివాకర్, కర్నూలు

వాణిశ్రీగారు, మన దేశంలో సడన్‌గా చలన చిత్ర పరిశ్రమ ఆపివేస్తే మీరు ఏమౌతారు?

ఆగినప్పుడు చెప్తా!

వి. ఝాన్సీరాణి, కరీంనగర్

'లేఖావాణి' అన్న శీర్షిక నిర్వహించడంలో మీ వుద్దేశం?

మీకు తెలియనిదేముంది!

పి. గీతారాణి, కరీంనగర్

అక్కయ్యా, మీ జీవితంలో మరపురాని సంఘటన ఏదేని జరిగిందా?

నేను సినిమా తారను కావడమే.

ఇమ్మిడిగల్ రెడ్డి మరియు ఉమ, వరంగల్

మీరు తమిళంలో ఎం. జి. ఆర్. తో ఎన్ని పిక్చర్స్‌లో నటిస్తున్నారు?

ప్రస్తుతానికి 5 చిత్రాల్లో.

భావశ్రీ, రామూరు

వాణి యనగా సరస్వతి. శ్రీ యనగా సంపద. ఈ రెంటిని సమాగమం చేయగా— 'విద్యా ధనము గలది' యను విగ్రహ వాక్యముచే 'వాణిశ్రీ' యను సమాసమయ్యెను. పేరుకు తగినట్లు వాణి కటాక్షము మీకు బాగుగానే యున్నదని భావించుచున్నాను. కనుక మీ 'శ్రీ' యెంతయో తెలియచేస్తారా?

మీ భాషా సంస్కారం అపూర్వం. కాని నేనంటిటి 'శ్రీ'ని కాదే!

జొన్నల నరసింహారావు, పాలకొల్లు

'సుఖదుఃఖాలు' చిత్రంలో మీ నటన చాలా బావున్నది. మీ తదుపరి చిత్రాలేవిటో తెలియ చేస్తారా?

థాంక్యూ సార్; నేను ప్రస్తుతం 'లక్ష్మీనివాసం', 'బంగారు పంజరం', ప్రసాద్ ఆర్ట్స్, విజయ భట్, శ్రీదేవి, శంభూ ఫిలింస్ చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నాను.

జి. నాగబ్రహ్మబాబు ప్రసాద్, చీరాల

వాణిశ్రీగారు, మీరు పిక్చర్‌లో యాక్టు చెయ్యకముందు కూడ మీ పేరు వాణిశ్రీ యేనా?

కాదు. రత్నకుమారి.

పి. హెచ్ గాంధి, వైజాగ్

మీ దర్శన భాగ్యము కొరకు వచ్చిన మీ అభిమాన ప్రేక్షకులకు మీ దర్శన మిస్తారా? లేక ద్వారపాలకునితో గెంటించుచుంటారా?

తప్పకుండా। మాకు అటువంటి పాలకు లెవరూ లేరు.

డి. సత్యనారాయణ, విజయనగరం

వాణిశ్రీ, మీ స్వగ్రామం ఏది? మీకు నచ్చిన వస్తువేది?

నెల్లూరు; ఏం ఏమయినా పంపదల్చుకున్నారా!

జి. రాజేంద్రప్రసాద్, విజయవాడ

'సినిమా' అనే పదానికి సిసలైన నిర్వచనం?

విజ్ఞాన, వినోదాల సమ్మేళనమని నా భావం.

నాదమునినాయుడు, తిరుపతి,

మీరు ప్రముఖ నటులు పద్మశ్రీ నాగేశ్వరరావుగారితో ఏ చిత్రములోనైనా నటించారా? మీరు యింతవరకు ఎన్ని చిత్రాల్లో నటించారు?

ఇప్పటి దాకా లేదు. ముందుముందు ఆ అదృష్టం, అవకాశం కలుగుతుందని ఎదురు చూస్తున్నాను. ఇప్పటికి దాదాపు 40 చిత్రాల్లో నటించి వుండొచ్చు. ●


ఉగాది కానుక!
విచిత్రమైన తెలుగు కుటుంబాన్ని
అందమైన బొమ్మలాగా అద్దంలో
చూపిన సొంపైన తెలుగు చిత్రం
DVS PRODUCTIONS
డి.వి.యస్. ప్రొడక్షన్స్
తిక్క శంకరయ్య
దర్శకత్వం: డి.యోగానంద్ నిర్మాత. డి.వి.యస్.రాజు
రచన డి వి నరసరాజు • పాటలు సి నారాయణరెడ్డి కొసరాజు • సంగీతం టివిరాజు
కెమెరా జి.కె రాము • ఆర్టు తోట • నృత్యం వెంపటి చిన్ని సంపత్
ఆంధ్ర సీడెడ్ విజయ • నైజాం ఉషా • మైసూరు: సదరన్ మూవీస్
VIJAYA

కుమారి కాంచన * ఉగాది కోరికలు *

ఉగాది పండుగంటే ఆ బాలగోపాలాన్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తే మంచి రోజు అని నా అభిప్రాయం' నా మటుకు నాకు ఉగాది అన్ని పండుగల్లా అనిపించదు ఇతర పండుగలు పూజలు, దైవసంబంధమైన చింతన కలిగిగా వుంటాయి కానీ, ఉగాదిపండుగను ఏ దేవునికిగానీ, పురాణ గాధకు సంబంధించినదిగాగానీ మనంజరుపుకోము ఆ రోజు వేడుకల్లో ఏదో కొత్తదనం కనిపిస్తుంది నూతన వుత్సాహం మనలో కలిగి కొత్త శక్తి కల్గుతుందా అనిపిస్తుంది. జీవితంలో కొత్త ఆశలు చిగురిస్తాయి. గతంలో కల్గిన నిరుత్సాహం, మనఃక్లేశము, చదువు పొల్లుగా బహుళ అమావాస్యలో తీరిపోయినట్లుగా కన్పడుతుంది నిజంగా పోతాయా? పోవు. ఆ పండుగనాడు మనకు తెలియకుండానే చిరస్మరణీయమయిన అనుభూతులు ఆకళింపుకొస్తాయి

ఉగాదిరోజున ఏవేవో తియ్యని కోరికలు మధుర స్మృతులు మన బుర్రలో గిర్రున తిరుగుతాయి దీనినే 'న్యూ ఇయర్ రిసల్యూషన్' అంటాను తలవని తలంపుగా నా జీవితం సినిమా పరిశ్రమలో, తద్వారా కళాసేవలో లీనం చేసింది తమాషాగ నేర్చుకున్న భరతనాట్యం నన్ను కళాకారిణిగా మార్చివేసింది ఒకనాటి ఉగాదినాడు ప్లాన్‌గా యేర్పడ్డ కోరిక నేడు నన్ను ప్రముఖ కథానాయికను చేసింది. నాకు యశస్సును, డబ్బును, హోదాను తెచ్చిపెట్టింది.

దాన్నే దైవనిర్ణయం అంటాను. నన్ను మీ ఉగాది కోరికలగురించి వ్రాయమంటే, దేవుడు వున్న పాళంగా ప్రత్యక్షమై వరం కోరుకోమంటే ఏమడుగగలను? అడగడానికి తికమకపడ్తాను అలాగే కోరికలు అని జనరల్‌గా చెప్తే కొత్తగా చెప్పేందుకు ఏవీ కనబడవు



కుమారి కాంచన.

అందుకని ఏవీ లేవని చెప్పడానికి వీలు లేదు- బోలెడన్ని వున్నాయి.

ఉగాది పండుగరోజు నాకు యిలా మంచి మంచి కోరికలు రావాలంటే, పాత్రికేయుల, ప్రేక్షకుల, దర్శక, నిర్మాతల ఆశీర్వాదాలు నాపై చల్లాలి నేను, నావాళ్ళు మీరు యీ ప్రపంచం అంతా ఉగాదినాటి సంతోషాన్ని, వైభవాన్ని ప్రతిరోజు కల్గివుండే బాగుంటుందనిపిస్తుంది ఈ ఉగాదికి యిక వుంటా—మరి రేపటి ఉగాదికి మళ్ళీ కలుస్తా! ●

నిరీక్షణ

(50 వ పేజీ తరువాయి)

'శుక్రుడు' ఆ ప్రజలు రక్షక రూపులు. దుర్మార్గులు శుక్రుడు మాత్రం దివ్య స్వరూపుడు సుందర రూపంలో దేవతలను మించినవాడు ఈ లోకంలో తను బ్రతుక లేను అనుకుంది, పద్మ వెంటనే పయనించసాగింది శూన్యంలోనికి రాజ ప్రసాదంపై తేలిపోతూ 'శుక్రుని' చూసి కరిగిపోయింది అతని కళ్ళలోని పవిత్రమైన వెలుగు, గంభీరమైన ముఖం; చూసి పద్మం ఆగిపోయింది అనుకోకుండా అతని దగ్గరకు వెళ్ళింది పద్మను చూసి ముఖం ప్రక్కకు తిప్పుకొని వెనుకకు తిరిగిపోయాడు శుక్రుడు కనీసం కన్నెత్తికూడా చూడలేదు పద్మ హతాశురాలై కృంగిపోయింది. తన సౌందర్యం తన యవ్వనం, అంతా భ్రమయేనా? అనుకుంది, తనంత తానే పిలిచి స్నేహాన్ని అర్థించింది ఇంత నిరాదరణకు తను చేసిన తప్పేమిటి? అని అడిగింది 'నాకు అర్హతలేదా?' అని అడిగింది జవాబు 'లేదు'. 'కారణం'

'కారణం'? తెలుసు నీ హృదయానికి, నీ ఆత్మకు తెలుసు! చంచల మనస్సుతో కళ్ళు మూసుకుపోయి హృదయాలతో ఆటలాడుకుంటూ, అజ్ఞానంతో నీ జీవితాన్ని పాప పంకిలం చేసుకున్నావు నీ చరిత్ర లోకం ఎరుగును! నేను పవిత్రుడను. నీలాంటి వాళ్ళకు ఇక్కడ స్థానం లేదు – వెళ్ళిపో!' అన్నాడు కోపంతో శుక్రుడు. ఇంతటి అవమానమూ సహించి ఇంకా ఎలా బ్రతికి ఉన్నానా అని ఆశ్చర్యపోయింది పద్మం! తాను 'నిర్దోషినని' చెప్పాలనుకుంది కాని అతడు అవకాశం ఇవ్వలేదు ఒక్కక్షణం ఇంకా అక్కడ నిలువలేక విశాల నిశ్శబ్దంలో ఎగిరి పోయింది పద్మం.

తన జీవితంలో ఇంతవరకూ తాను చేసిన పొరపాటు ఏమిటో తనకు అర్థం కాలేదు! సాలోచనగా ప్రక్కకు చూసింది. దూరంగా, మరొక లోకం కనిపించింది. చీకటిలో ఉండి ఉండి మెరుస్తుంది. కుతూహలంతో ఆ లోకం చేరింది అది 'శనిరాజ్యం' రాజు 'శని' అతని సన్నిధిని సవినయంగా నిలచి నమస్కరించింది.

(63 పేజీ చూడండి)

చిత్రసమీక్ష

పాపకోసం

స్టెప్పుబడిని సద్వినియోగం చేసే నిర్మాతలు మనకి చాల తక్కువ. ఉన్నదంతా పెద్దతారలమీద పెట్టి తారాబలంతో చిత్రం నెగ్గకు రాకపోతుందా అన్న ధీమాతో చిత్రీకరణని చిన్నచూపు చూడడం తరచు కనిపిస్తుంది ఈ పద్ధతిని అటుదిటు ఇటుదటుగా మార్చుకున్నప్పుడు చిత్రాలు ఎందుకు పేరు తెచ్చుకోవు? తెచ్చుకొని తీరాయి అని నిరూపించారు విజయ అండ్ సురేష్ కంబయన్స్‌వారు.

పచ్చిరక్తం తాగే ముగ్గురు తోడిదొంగల మనసుల్లో పాప భీతిని కలగజేసిన పాపకథ 'పాపకోసం'! కిష్టయ్యకి పాపంటే ప్రాణం, జోసఫ్‌కి పాప దేవుడు హుస్సేన్ పాపలేనిదే బ్రతకలేడు! అలా, పాప వారి పాషాణ హృదయాల్ని ప్రేమపూరితం చేసింది. కేవలం ఒక పాపకోసం ముగ్గురు గజదొంగలు పోలీసులకు చిక్కిపోవడం, దీనిని నిర్మాతలు చలన చిత్రీకరించడమూ చరిత్రలో గొప్ప అంశాలు!

ఇందులో ఫలానా సంఘటన మాత్రమే ప్రత్యేకత కలిగి వున్నదని చెప్పడం చాల కష్టం చిత్రాన్ని కొత్తదనంతో ముంచెత్తడానికి చేసిన కృషి చిత్రీకరణలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది!

త్యాగరాజు, సత్యనారాయణ, రామదాసు ముగ్గురు దొంగలుగా పోటాపోటీలు వేసుకుని ఎంతో ఉత్సాహంతో నటించారు. త్యాగరాజు దేవికని తేవడం, సత్యనారాయణ జగ్గయ్యని తేవడం, రామదాసు మందులు తేవడం— సాహసానికి మించిన నటన చూపించడం ప్రేక్షకుల్ని బాగా రంజింపజేస్తుంది పద్మనాభం హాస్యం బాగా నవ్విస్తుంది. రావి కొండలరావు, అల్లురామలింగయ్యలు అందించిన హాస్యం తలుచుకున్నప్పుడల్లా నవ్వింపజేదిగావుంది కథతో సంబంధం లేకపోయినా వారిపాత్రలు చిత్రానికి అవసరం! అతి



'పాపకోసం'లో దేవిక, బేబీరాణి.

క్లిష్టమైన పాత్రని దేవిక సహజంగా పోషించి రక్తికట్టించింది. జగ్గయ్య భావ గాంభీర్యమైన నటన చిత్రం ముగింపుకు జీవం. తదితర పాత్రలని ప్రభాకర రెడ్డి, ధూళిపాళ, డి రామానాయుడు, విజయనిర్మల చక్కగా పోషించారు.

దొంగలకి పాప ఎంతప్రాణమో చిత్రానికి బేబీ రాణికూడా అంతే! నటీనటులందరికీ బేబీ రాణి ఉత్సాహాన్నిచ్చిందా? అని అనిపించకపోదు

బొంబాయితార మధుమతి, మద్రాసుతార నిర్మలల శృంగార నృత్యాలు చిత్రాన్ని అన్నిరకాల 'ప్రేక్షకులకోసం!' నిర్మించినట్టుగా తోపింప జేస్తుంది!

టెక్నికల్‌గా ఏ హాలీవుడ్ చిత్రానికీ తీసిపోనంతగా చిత్రీకరించడం జరిగింది. అందుకు నిర్మాతలు ఎక్కువ ప్రశంసలనందుకుంటారు.

కె. మూర్తి కథకి మాటలు పాటలు ఆచార్య ఆత్రేయ రాశారు. యస్ వెంకటరత్నం ఛాయాగ్రహణం చేశారు పెండ్యాల సంగీత దర్శకత్వం వహించారు జి.వి.ఆర్. శేషగిరిరావు దర్శకత్వంలో కథ పటుత్వంగాను రసవత్తరంగాను నడిచింది.

చలనచిత్ర చరిత్రలో కొత్త చరిత్రని సృష్టించగల 'పాపకోసం' చిత్రనిర్మాత డి. రామానాయుడు అభినందనీయులు.

—సితరాజు



'భార్య'లో రాజబాబు. రమాప్రభ.



సినిమా

మార్చి 3 వ తేదీన హైదరాబాదులోని సారథి స్టుడియోలో శ్రీ అక్కినేనిని వలభైమంది నిర్మాతలు + పంపిణీదారులు అభినందించడానికి యేర్పాటు చేసిన సభ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆధ్యక్షతన బ్రహ్మాండంగా జరిగింది ప్రముఖ హిందీ నటుడు శ్రీ రాజేంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని నాగేశ్వరరావు యొక్క నటనా వైదుష్యాన్ని, గుణగణాల్ని ప్రస్తుతించారు. శ్రీ గుమ్మడి, శ్రీమతి జమున, శ్రీ పుల్లయ్య, ప్రభాకరరెడ్డి అక్కినేనిని అభినందిస్తూ మాట్లాడారు శ్రీ నాగేశ్వరరావు 'రిసెప్షన్'కు కృతజ్ఞతలను చెప్పుకుంటూ, యీ 'బిరుదం' తన కొక్కడికి వచ్చినట్లు భావించడం లేదని, పరిశ్రమలోని అందరికీ వచ్చినట్లు తాను పరిగణిస్తున్నట్లు వ్యక్తపర్చారు.

*　*　*

శంభూ ఫిలింస్ నిర్మాత శ్రీ దగ్గుబాటి లక్ష్మీనారాయణ చౌదరి తృతీయ కుమార్తె సౌభాగ్యవతి వెంకమాంబకు, శ్రీ పెండేల వరసయ్య కుమారుడు చిరంజీవి కృష్ణమూర్తికి మార్చి 6 వ తేదీన మద్రాసులోని 'సుగుణ విహార్' వివాహ మండపంలో ప్రముఖ సినీ నటీ, నటులు, బంధువులు, అభిమానులు, స్నేహితుల సమక్షంలో వివాహం జరిగింది.

*　*

పాటలో చిదంబర రహస్యం!

'బంగారుపంకెళ్ళు' చిత్రంలోని పాటలన్నింటిలోకి శ్రీ ఆత్రేయ వ్రాసిన 'అందం ఉరికింది వయసులోను, పందెం వేసింది మనసులో, బందీ అయింది ఇదేమి. బంధం అంటూంది,' అన్నది వినడానికి ఎంతో హాయిగా ఉంటుంది ఈ పాటను శ్రీ ఘంటసాల, శ్రీమతి సుశీల మృదుమధురంగా పాడారు ఆపాటకు శ్రీ హరనాధ్ శ్రీమతి జమున యిచ్చిన హావ, భావాలు పాటకు మించిన స్థాయిలో వున్నాయి ఈ చిత్రం యొక్క చిదంబర రహస్యం యీ పాటలోనే వుంది. మనస్సు, మమత, సత్యమేజయం, ప్రాయశ్చిత్తమే పాపానికి పరిహారం అని చాటిచెప్పే 'వృత్తము కథ వస్తువును తెలుగు తెరకు యెక్కిస్తున్న నిర్మాతలు శ్రీ వి. సత్యన్నారాయణ, విక్రం సింహాలను, సబ్జెక్టు వేల్యూను గుర్తించి తగిన దర్శకుడ్ని యెన్ను కున్నందుకు అభినందించాలి. శ్రీ బి. రామినీడు యీ చిత్రాన్ని సర్వాంగ సుందరంగా తయారు చేస్తున్నారు పాత్రకు తగ్గనటీ, నటులను యెన్నుకోవడంలో సిద్ధహస్తులయిన రామినీడు గారికి యీ చిత్రం తప్పక పేరు తెచ్చి పెట్టగలదని నమ్ముతున్నాం ముఖ్య పాత్రలను శ్రీమతి జమున, గుమ్మడి, హరనాథ్, జి వరలక్ష్మి, ప్రభాకరరెడ్డి, చలయ్య, రాజబాబు, రమాప్రభ కాకరాళ్ళ పోషిస్తున్నారు

'అసాధ్యుడు' చిత్రంలో అసమాన ప్రతిభను కనపర్చిన శ్రీ స్వామి యీ చిత్రానికి ఛాయా గ్రాహకులు ఇతర పాత్రలను అల్లు రామలింగయ్య, టి. జి. కమలాదేవి ధరిస్తున్నారు

*　*　*

ఫిబ్రవరి 21న వివాహం చేసుకున్న నేపథ్యగాయిని శ్రీమతి వసంత మొన్న విజయార్ట్స్‌వారి 'దేవకన్య' చిత్రానికి శ్రీ టి వి రాజు సంగీత దర్శకత్వంలో ఏడుకొండల స్వామిపై పాడిన పాట అత్యద్భుతంగా వుంది. 'శ్రీరమణా — వెంకటరమణా' అని ప్రారంభమయ్యే పాట హెచ్చు స్థాయిలో పాడబడింది ఇది సుశీల కంఠమా అనిపించింది ఈ పాటను కథానాయిక కాంచనపై చిత్రీకరించారు. 'దేవకన్య'ను శ్రీ హేమాంబధరరావు డైరెక్టు చేసారు శ్రీ కాంతారావు, కాంచన, రాజనాల, ప్రభాకరరెడ్డి, ముఖ్య పాత్రలను పోషించారు. విగ్రహానంద స్వామిగా త్యాగరాజు నటించాడు.



'భార్య'లో విజయలలిత

మీకు తెలుసా?

శ్రీ రామానాయుడు తాను నిర్మించే చిత్రాల్లో యేదేని ఒక వేషం వెయ్యడం సరదా.

నేపథ్య గాయకి శ్రీమతి జానకి సంగీత దర్శకుడు చలపతిరావును 'తాతయ్యా' అని పిలవడం అలవాటు

ప్రముఖనటి వైజయంతిమాలకు పెళ్ళికి ముందురోజు వెత్తిమీద ఇనుప కడ్డీ తగిలి పెద్ద గాయం ఏర్పడింది.

శ్రీ టి. ఎల్, కాంతారావు రాత్రి పూట షూటింగుల్లో పాల్గొనరట!

పద్మశ్రీ నాగేశ్వరరావుకు కాస్మెటిక్స్ ఫ్యాక్టరీ వుంది.

పద్మశ్రీ రామారావుకు కడపలో ఒక సినిమాథియేటరు వుంది.

నటుడు శోభన్‌బాబు స్వంత యిల్లు కట్టుకుంటున్నారు

శ్రీమతి విజయనిర్మలకు విశ్వనాథపురంలో యిల్లు వుంది



శ్రీ॥ శే॥ సముద్రాల వేంకటరాఘవాచార్యులు

సీనియర్ సముద్రాల అస్తమయం!

పౌరాణికచిత్రాల్లో అనన్య ప్రతిభావంత రచయితగా విరాజిల్లిన శ్రీమాన్ సముద్రాల రాఘవాచార్య తన 66 వ యేట అనగా 17–3–68 శనివారం వేకువజామున 2,3 గంటలమధ్య పరలోక గతులయ్యారు

'కనకతార'నుండి యిప్పటిదాకా 200 చిత్రాల రచయితగా చలనచిత్రరంగంలో తనకొక ప్రత్యేకస్థానాన్ని సముపార్జించుకున్న యీ వృద్ధకవిచంద్రుడు 17 వేకువన శాశ్వత నిద్రలో ప్రశాంతత నొందడం వీరి మంచిహృదయానికి నిదర్శనం

మరణించేదానికి ముందురోజుకూడ శ్రీ ఆచార్య చిన్నిబ్రదర్స్‌వారి 'కుంకుమ బరిణె' స్క్రిప్టును పర్యవేక్షించి రాత్రి 12గం. యింటికి యిల్లుచేరుకున్నాడు

వీరి వయస్సు 66 సంవత్సరాలు. వీరికి ఇద్దరు మగపిల్లలు; యిద్దరు కుమార్తెలు వున్నారు. వీరికి 25 మంది మనుమళ్ళు+మనుమరాళ్ళు వున్నారు.

శ్రీ సముద్రాల మరణవార్త చెవిని పడగానే శ్రీమతి అంజలిదేవి, పద్మనాభం, ఆదినారాయణరావు, మాధవి పిక్చర్స్ ఆంజనేయులు, కె ఎస్ ప్రకాశరావు, బి. ఎన్ రెడ్డి, నవజ్యోతి నిర్మాతలు, తాతినేని రామారావు, చలపతిరావు, టి ఎల్ కాంతారావులుగాక చిత్రరంగానికి చెందిన ప్రముఖులు వచ్చి దుఃఖాశ్రువులను రాల్చారు.

శ్రీ సముద్రాల రాఘవాచార్య కడసారిగా వ్రాసిన రామకథ పాటను పద్మనాభం నిర్మిస్తున్న 'శ్రీరామకథ'లో వెండితెరపై 16 నిమిషాలు వినేంత ఓపికను తన రచనా మాధుర్యంలో కల్గించడమేగాక, అంతటి కష్టతరమయిన పాటను 5 రోజుల్లో ముగించి చిత్రసీమలో చరిత్రను సృష్టించారు.

—శ్రీనివాస్ ●



'పాపకోసం' వర్కింగ్‌స్టిల్.

సినిమా డైరీ

● బాలాప్రొడక్షన్స్ నిర్మిస్తున్న "బంగారు సంకెళ్ళు" చిత్రం ఔట్‌డోర్ షూటింగు మార్చి రెండవవారంలో ఏలూరులో జరిగింది. ఇందులో ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు

● మాధవి ప్రొడక్షన్స్ నిర్మించే చిత్రం షూటింగు హైదరాబాదు సారథి స్టుడియోలో ఏప్రిల్ మొదటివారంలో ప్రారంభమౌతుంది. శ్రీ పి ఎస్ ఆర్ ఆంజనేయులు నిర్మిస్తున్న యీ చిత్రంలో పద్మశ్రీ నాగేశ్వరరావు నాయకుడు

● విజయ అండ్ సురేష్ కంబైన్స్ నిర్మించిన 'పాపకోసం'' చిత్రం మార్చి 15 న ఆంధ్రప్రదేశ్‌లోనూ, మద్రాసులోని సెలెక్టు టాకీసులోనూ విడుదలయింది

● పూమగళ్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న "ఢిల్లీ మాప్పిళ్ళై" చిత్రంలో రాజశ్రీ, రవిచందర్ నాయకీ, నాయకులుగా నటిస్తున్నారు

● ఉగాది రోజున శ్రీ డి వి ఎస్. రాజు నిర్మించిన ''తిక్కశంకరయ్య' విడుదలవుతుంది

● శ్రీ బి. విఠలాచార్య తన కుమార్తె వివాహాన్ని ఏప్రిల్‌లో భారీఎత్తున జరిపే యేర్పాట్లలో నిమగ్నులై వున్నారు



శిరోజాల రక్షణకు
శిరోజాల పోషణకు
శిరోజాభివృద్ధికి

కేశవర్ధిని



* సిద్ధముగా వాడుటకు కేశవర్ధిని రెడీ మిక్స్‌డ్ హెయిరాయిల్
* కేశవర్ధిని షాంపుతో కేశములను శుభ్రంగా సువాసనగా వుంచుకోండి

తయారు చేయువారు:

కేశవర్ధిని ప్రాడక్ట్సు

మద్రాసు — 14.

స్టాలిన్ కొడుకు...

(15-వ పేజీ తరువాయి)

అంటున్నాడనుకునే వాడిని. గార్డులు కాంపుని కాస్తున్నారుకదా! అనుకునేవాడిని. 'మానాన్న నేను ఇలా బందీగా ఉంటే కోప్పడ్తాడు' అన్నాడు, ఒక పర్యాయం తను జర్మనీలో పట్టుబడలేదు, తనకి తానుగా లొంగిపోయాడు; అదీ అతని దిగులు నేనేమో, రష్యాకి తిరిగివెడితే నాబంధువు మాలటోవ్ నన్ను కాల్చి చంపేస్తాడేమో, అని నవ్వేవాడిని...'

శాంతస్వభావం కలవాడు

యాకోవ్ డ్యుగాష్విలీ తన తండ్రి నిజంపేరునే ఉంచుకున్నాడు. అతను జోసఫ్ స్టాలిన్ కుమారుడని ఎందరికో తెలియదు. ఇటీవలే స్వెట్లానా రాసింది. 'యాకోవ్ సైనికుడు కావటం ఉచితం కాదు. అతను శాంత స్వభావం కలవాడు. నెమ్మదివాడు, కాని పట్టుదల మాత్రం ఉండేది.'

యాకోవ్ స్టాలిన్ మొదటి భార్య యెకాటరీనాకి పుట్టిన కొడుకు. అతనికి తల్లి పోలికలే వచ్చాయి. స్టాలిన్ ఎప్పుడూ పెద్ద కొడుకుమీద కోప్పడుతూ ఉండేవాడుట.

'ఒకసారి యాకోవ్ తన చిన్నగది పక్కనే ఉన్న వంటగదిలోకివెళ్లి తననితనే కాల్చేసుకున్నాడు' అని స్వెట్లానా తన 'లెట్టర్స్‌టు ఎ ఫ్రెండ్' పుస్తకంలో వెల్లడించింది.

ఇది ఆత్మహత్యాప్రయత్నమా? అది మాత్రం ఖాయంగా చెప్పలేని విషయం.

గజిబిజి

యాకోవ్ తన యుద్ధానుభవాలని కొన్నిటిని గురించి రాసుకున్నాడు. అవి జర్మనుల వశం అయ్యాయి. తిరిగి మిత్రమండలి వారి చేతుల్లో పడ్డాయి. ఒకచోట యాకోవ్ ఇలా రాశాడు.

'మా సంగతి చాలా గజిబిజిగా ఉంది. మా పాదయాత్రలు, వాటి క్రమం ఏదీ బాగాలేవు. నేను చేరిన దళం మంచిదని పేరుకాని నిజంగా యుద్ధంచేసే అనుభవం శిక్షణ లేవు... మా ఆయుధాలు మంచివే కాని వాటిని ఉపయోగించటం మా వారికి అంతగా తెలియదు...

ఒకచోట రష్యన్ దళం చెల్లాచెదరయి పోయిందిట. అప్పుడు కొందరు అతన్ని తమ నాయకుడు కమ్మని కోరారుట. ఇంతలో మళ్లీ పారిపోయారుట. కొందరు యూనిఫార్మ్‌లు తీసివెయ్యటమే కాక యాకోవ్ యూనిఫారమ్ తమకి ప్రమాదకరం కాబట్టి దానిని మార్చమన్నారుట. అతను వారు కోరినట్లే చేశాడుట బట్టలు ఒక రయితు ఇంట్లో మార్చుకుంటూ ఉండగా జర్మన్ సైనికులు చుట్టుముట్టి బందీచేశారు...

స్టాలిన్‌కి తన కుమారుడు నిర్బంధంలో ఉన్నట్టు తెలిసింది. జర్మన్ ప్రచారం ఇంత పెద్దవాడు పట్టుబడితే ఊరుకోనరు కదా! అయితే, స్టాలిన్ యాకోవ్ భార్య యూలియా (ఆమె యూదుల జాతికి చెందినది)ని ఎరెస్టు చెయించాడని స్వెట్లానా అంటుంది. తన భర్తని దుర్మార్గపాయంవల్ల బందీ చెయించినదని ఆరోపణ. యూలియా రెండేళ్లు కారాగృహంలో గడిపింది. ఇప్పుడు రష్యాలో స్వేచ్ఛగానే జీవిస్తోందిట.

జర్మనులు ప్రచారం కోసం యాకోవ్ ఫొటోలు వేసిన కరపత్రాలు ఎన్నో మాస్కోలో విమానాలద్వారా పడేసే వారు. నాజీలు యాకోవ్‌ని తమ పక్షం మార్చుకుందామని చూశారు కాని నెగ్గలేదు.

తోటిబందీ కుషింగ్ మరికొన్ని విషయాలు చెప్పాడు కాని అవన్నీ నమ్మతగ్గవి కావు. అతను చెప్పిన వాటిలో కొంచెం గమనించదగ్గది స్టాలిన్ కుమారుడు ఎప్పుడూ రాజకీయాలని గురించి మాట్లాడే వాడన్నది.

'యుద్ధం ముగిసిన తర్వాత వళ్ళు వంచగలిగిన ప్రతి జర్మనూ రష్యా వెళ్లి తమ దేశం వారు నాశనం చేసిన ప్రతి దానినీ మళ్లీ నిర్మించాలి. ట్రాట్‌స్కీ ఒక జర్మన్ గూఢచారి. కాథరీన్ 2 కూడా అంతే!...అమెరికా ఇంగ్లాండులు రష్యాకి సహాయం చెయ్యటం లేదు. ఈ యుద్ధం అయిన తర్వాత రష్యా ఆ రెండు దేశాలనీ నాశనం చెయ్యవలసి రావచ్చు......' అనే వాడుట యాకోవ్.

జూన్ 1945 కే యాకోవ్ మరణం సంగతి బ్రిటిషు, అమెరికన్ అధికారులకి తెలిసింది. ఈ విషయం స్టాలిన్‌కి తెలియకపోవటమే మంచిదని నిశ్చయించుకుని గుట్టుగానే ఉంచేశారుట.

10 లక్షల బహుమానం

స్టాలిన్ తన కుమారుడు తుపాకిదెబ్బకి చనిపోయాడని విన్నాడుట కాని గట్టిగా

తెలియక పోవటంతో ఒక తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పత్రికలో సమాచారం తెలిపిన వారికి 10 లక్షల రూబుల్స్ ఇప్పిస్తానని ప్రకటించాడుట.

తన సోదరుడి మరణంలో ఏదో మర్మం ఉందని స్వెట్లానా అభిప్రాయం.

ఇదంతా ఈ సంవత్సరం జనవరిన బయటపడింది వాషింగ్టన్ స్టార్ పత్రిక, స్టేట్ డిపార్ట్మెంట్‌వారు జాగ్రత్తగా పరిశీలించి ఎన్నో వివరాలు వెల్లడించారు.

మాలటోవ్ బంధువు సంగతిగాని, కుషింగ్ ఇతర బ్రిటిషు బందీల సంగతిగాని ఇప్పుడేవీ తెలియటంలేదు మొత్తం మీద జర్మన్ అధికారుల నివేదికలో అబద్ధాలు ఉండవని నిపుణుల అభిప్రాయం.

(కాపీ రయిటు. ఎఫ్. ఎఫ్ ఎస్.)

—జెర్హార్డ్ గ్వార్ట్స్మాన్. ●

నిరీక్షణ

(58వ పేజీ తరువాయి)

'వింత వింత లోకాల అందాలు చూసి చూసి విసిగిపోయానని, చివరికి ఈ లోకంలో నయినా ఒక సేవకురాలిగా తన జీవితం ధన్యం చేసుకుంటానని' అర్థించింది. గట్టిగా విరగబడి నవ్వాడు 'శని' 'పద్మా'! నీకు ఈ లోకంలో కూడా జీవించే అర్హత నశించింది! ధృవుని వద్దకు వెళ్ళి అర్థించు—కరుణా హృదయుడు. అతడు నిన్ను ఆదరించవచ్చు' అని చెప్పి సాగనంపాడు. పద్మం హృదయం తునాతునకలైంది. తన విలువ తనకు తెలియకుండా ఎంత హీనంగా దిగజారిపోయిందో అర్థమైంది. తనకు అనంత విశ్వంలో ఎక్కడా చోటులేదు!! 'ధృవ'లోకాన్ని రయుంగా చేరుకుంది. అత్యున్నతమై దేదీప్యమానంగా వెలిగిపోతూవుంది! ఆ ధృవలోకం!! పద్మం కళ్ళు తెరవలేక మూసుకుంది. అమె కళ్ళు ఆ వెలుగులో ఆమె తనువెల్లా ప్రక్షాళనమై నిష్కళంకమైంది. ధృవుని దివ్య తేజస్సులో పద్మం పవిత్రమై క్రొత్త రూపాన్ని కూర్చుకుంది. ఆమె హృదయంగతమెరిగిన ధృవుడు ఆశీర్వదించాడు. 'పద్మా' నిన్ను నీవు మోసం చేసుకున్నావు! నెలవు తప్పి నిజస్థానం వదిలి, తీరని దాహంతో ఎండమావుల వెంటబడి మోసపోయావు. నీరాజా, కమలాప్తుడు, సూర్యభగవానుని రాకకై నీవారంతా నీరాజనాలెత్తి నిరీక్షి

శ్రీమతి సావిత్రి గణేష్
మద్రాసు, త్యాగరాయ నగరు నందు గల
వీనస్ ట్యుటోరియల్ కాలేజి
ప్రిన్సిపాలుగారైన శ్రీ వై. రామోజీరావు గారిని



చాల కాలముగ ఎరుగుదును. వారు తమ కాలేజి విద్యార్థులకు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించుచూ ఏ విధంగా శ్రమపడుచున్నది నాకు తెలుసు. వారు మద్రాసులోని తెలుగు విద్యార్థులకు ఎంతో సహాయపడుచున్నారనుటకు సందేహము లేదు వెనుకపడిన పిల్లల ప్రతి ఒక్కరియందు తగు జాగ్రత్త, శ్రద్ధ చూపించుట ప్రశంసనీయం.

వారికి యిందుమూలముగా
నా ఉగాది ప్రత్యేక శుభాకాంక్షలు
తెలుపుకొనుచున్నాను.

(సం) సావిత్రి గణేష్.



శారదా గోల్డు కవరింగ్ వర్క్సు (REGD)
చిలకలపూడి P.O. మచిలీపట్నం-2 ఇండియా.

స్తున్నారు. వారిని నిరసించి తొందరపడి పరుగులెత్తావు — ఫలితం అనుభవించి, ప్రాయశ్చిత్తంతో పునఃపవిత్రతపొందావు— నీ నిజస్థానాన్ని చేరుకొని ఆ సూర్య భగవానునికై నిరీక్షించి, జన్మసార్థకం చేసుకో—వెళ్లు' అని పలికి అంతర్ధాన మయ్యాడు.

పద్మ కళ్ళు పూర్తిగా తెరచికొని పశ్చాత్తాపంతో కృంగిపోయింది. వెంటనే తన నిలయానికి బయలుదేరింది. 'కమలాప్తుడు' తనను మన్నిస్తాడా? హీన చరితయైన తన్ను స్వీకరిస్తాడా? అంటూ వడివడిగా వస్తూవుంది. ఇంతలో లోకాలన్నీ స్వచ్ఛమైన వెలుగులో నిండి పోయాయి. భరింప శక్యంగాని వెలుగు! చీకటిలోకాలు రంగురంగులలోకాలు తిరిగి 'పద్మంకళ్ళు' సూర్యుని కిరణాలను భరించలేకపోయాయి. పద్మం కలవర పాటుతో పరుగెత్తింది. సత్వరం తన స్థానం చేరుకోవాలి. కాని ఎట్లా? ఏమిటా అగ్నిజ్వాలలు! సూర్యుని హృదయంలో ఎట్లా ఐక్యం కావడం? ఎప్పటికీ భూలోకం చేరలేక ఆవేదనతో వస్తోంది. మధ్యాహ్నం గడిచింది. సంధ్యా సమయం వచ్చింది. 'పద్మం' 'అమ్మా'! అని అరచి కొలనులో పడింది. కాని అప్పటికే పశ్చిమాద్రిని దాటిపోయాడు సౌందర్యాన్వేషణలో, అలౌకిక క్షణంలో తన జీవితాన్నే బలి మోసపోయింది. కడసారి కో ప్రాణాలు నిల్పుకొని, తన వేయికనులతో నిరీక్షిస్తూ ఒడిలోవాలిపోయి కన్నుమూ

స్త్రీలకు గౌరవప్రదమైన ఉద్యోగాలు

ఒక ప్రసిద్ధ పత్రికా సంస్థ అన్ని పట్టణములలోను మంచి జీతముపై ప్రతినిధులను నియమించగోరుచున్నది.

సామాన్య విద్యార్హతలున్న చాలును. చురుకుదనము చొరవ అతి ముఖ్యము.

గౌరవప్రదమైన ఉద్యోగావకాశములను కోరు సోదరీమణులు పూర్తి వివరములతో వ్రాయండి.

బాక్సు నెం. 408 A,
C/o. ఆంధ్ర సచిత్ర వారపత్రిక,
7, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

పొలములను స్వయముగా సర్వే చేయుటకై రైతులు, పట్వారీ / కరణం, సర్పంచ్/ సభ్యులు, ట్రైనింగ్ పొందుచున్నవారు చదువతగినవి: **'రైతుల భూములు— సర్వేచేయుపద్ధతులు'** (రు 4.80) **'సర్వే పరీక్షలు'** (రు 6.80)

శ్రీ దుర్గా విద్యా మండలి,
విజయవాడ—2.

ఆటలు!

భారత్ దక్షిణాఫ్రికాలు 'డేవిస్ కప్' ఆడిన సంగతి డా. సేన్ కి తెలిదా



మెక్సికోలో వయిఆక్టోబర్‌లో జరగపోయే ఒలింపిక్స్‌లో భారత దేశం పాల్గొనక పోవచ్చు. మన ప్రభుత్వం మన జట్టుని వెళ్ల నివ్వదేమో.

అదే గనక జరిగితే ప్రపంచ హాకీ బిరుదు ఉంచుకునే అవకాశం ఇండియాకి లేకుండా పోవచ్చు.

ప్రపంచ ఒలింపిక్స్ కమిటీ దక్షిణ ఆఫ్రికాని పాల్గొన నివ్వటానికి నిశ్చయించింది. దక్షిణ ఆఫ్రికా అనుసరించే జాతి విచక్షణ విధానాలని పట్టి ఈ నిర్ణయం ఎన్నోదేశాలకి ఆశ్చర్యం కలిగింది.

రష్యా ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలన్నది.

క్రీడారంగంలో రాజకీయాలకి తావు ఉండరాదు కాని దక్షిణ ఆఫ్రికాని రానివ్వకూడదని నా అభిమతం.

1962 లో జకార్తాలో ఆసియా ఆటలు జరిగాయి. వాటికి ఇస్రాయిల్, ఫార్మోసాలని పిలవలేదు. దాని పరిణామంగా కొన్ని అసహ్యకరమయిన సంఘటనలు జరిగాయి. భారత ఈ రెండు దేశాలనీ పిలవా కాబట్టి జకార్తాలో మన ప్రతి మీద దండెత్తారు ఇండోనేసియ

దక్షిణ ఆఫ్రికా విధానాలుఘోర నవే కాని వారిని డేవిస్‌కప్, అం తీయక్రికెట్ కాన్‌ఫరెన్స్‌వారుత లలో పాల్గొన నిచ్చారు; అప్పుడు అభ్యంతరాలు ఏమయ్యాయి? అప్ప వప్పుకున్న ప్రభుత్వం ఇప్పుడు పెడ్తోంది దేనికి? లోక్‌సభలో సేన్ (విద్యాశాఖ మంత్రి) భారత దక్షిణ ఆఫ్రికాతో డేవిస్ కప్ మా ఆడిన సంగతి తెలియదన్నారు!

ఎన్నో దేశాలు రాకపోతే ఒలింపి కమిటీ వారే భయపడి ద. ఆఫ్రికా మానిపిస్తారేమో!

* * *

ఆక్లాండ్‌లో (మార్చి 12 నాడు) భారత క్రికెట్టు జట్టు న్యూజిలాండుని టెస్టు మాచ్‌లో ఓడ గొట్టింది. పాటవుడీ నవాబుకి జేజేలు! సూర్తి, బోర్డే, ప్రసన్నలు చాలా బాగా ఆడారు.

—కె. ఎస్. నరసింహన్.

Edited Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press: 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.